C-900360

Vol. II

Book 1

16th March, 1983
Wednesday,
25 Phalgun, 1904 S.E

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS.

| | | Pages. |
|---|---|---|
| 1. | Oral Answers to Questions ... | 1—18 |
| 2. | Short Notice Questions and Answers ... | 19—22 |
| 3. | Announcement: | |
| | re: Privilege Motion against D.S.P., Jammalamadugu by P. Siva Reddy (referred to Privileges Committee) ... | 23—24 |
| | re: Time for receipt of amendments to the Bills | 25 |
| 4. | Statement by the Chief Minister: | |
| | re: Police Firing at Tangutur, Prakasam District on 14th March 1983 ... | 26—32 |
| 5. | Matter under Rule 329: | |
| | re: Payment of fixed price to the Sugar-cane Growers by the Management of Sugar Factories and Khandasari Factories ... | 33—36 |
| | re: Non-payment of Sugar Cane Price to the Growers of Madhunagar Unit of Nizam Sugar Factory ... | 37—40 |
| | re: Scarcity of Drinking Water in Twin cities | 41—45 |
| 6. | Statement by the Chief Minister: | |
| | re: Food grains Policy in the State | |
| 7. | Business of the House | |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

## PRINCIPAL OFFICERS

**Speaker:**

Sri T. Satyanarayana.

**Deputy Speaker:**

**Panel of Chairmen:**

1. Sri N. Venkataratnam.
2. Sri M. Padmanabham.
3. Sri Ch. V. Ramajogaiah.
4. Smt. Grandhi Madhavi.
5. Sri M. Narayana Rao.
6. Smt. M. Swarajyam.

**Secretary:**

Sri E. Sadasiva Reddy.

**Deputy Secretary:**

Sri M. Viswanadham.

**Assistant Secretaries:**

1. Sri A. V. G. Krishna Murthy.
2. Sri N. Pattabhirama Rao.
3. Sri C. Venkatesam.
4. Sri M. V. Subrahmanya Sastry
5. Sri P. Satyanarayana Sastry.
6. Sri P.V K.L.N.V. Raghava Sar
7. Sri K V. N. Appa Rao.
8. Sri V. V. Subrahmanyam.

**Chief Reporter:**

Smt. M. V. S. Jayalakshmi

CONTENTS—*Contd.*


| | | |
|---|---|---|
| | | PAGES. |
| 8. | Calling Attention Matter: | |
| | re: Rape of a Minor girl by Miscreants at Musapet, Kukatpally Gram Panchayat, Sangareddy District ... | 52—54 |
| 9. | Papers laid on the Table ... | 55 |
| 10. | Papers placed on the Table ... | 56 |
| 11. | Government Bills: | |
| | (1) Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1983 (Introduced) ... | 57 |
| | (2) Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1983 (Passed) ... | 57—80 |
| | (3) Andhra Pradesh Appropriation Bill, 1983 (Passed) ... | 81—82 |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT.

Fifth Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Wednesday, the 16th March, 1983.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Removal of System of Allowing Standing Passengers in R.T.C. Buses in Twin Cities.

41—

*217-Q.—Sri Vasantha Nageswara Rao (Nandigama):—Will the Minister for Transport be pleased to state:

(a) whether there is any proposal to dispense with the system of allowing standing passengers more than the prescribed capacity in the R.T.C. buses run in the twin cities of Hyderabad and Secunderabad; and

(b) if not, the reasons therefor?

రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎన్. సత్యనారాయణ):—

(ఎ) అవునండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— మంత్రిగారు ఎ. కు సమాధానం చెబుతూ అవును అన్నారు. అంటే ఎక్కువమంది ప్యాసింజర్లు ఆర్. టి. సి. బస్సులలో హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలో ప్రయాణం చేస్తూ పుట్‌బోర్డులవద్ద కూడా వ్రేలాడుతున్నారు. అది వాస్తవమేనని ఒప్పుకున్నారు. తరువాత కారణాలు

*An asterisk before the name indicates confirmation by the Member.



101/5—1

విషయం పట్టేసరికి ఉత్పన్నం కాదు అని సమాధానం యిచ్చారు. అంటే యిటువంటి రద్దీ పరిస్థితి తొలగించడానికి ప్రతిపాదన ఏమి లేదా? అసలు జంటనగరాలలో ఎన్ని బస్సులు నడుపుతున్నారు?

శ్రీ ఎస్. సత్యనారాయణ: బస్సులలోని రద్దీని నివారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇపుడు జంటనగరాలలో మొత్తం 736 బస్సులు నడుపుతున్నాము

శ్రీ బసవ నాగేశ్వరరావు: ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. బస్సు సిటీలో కి. మీటరుకు ఎర్నింగ్ కెపాసిటి ఎంత? రూరల్ ఏరియాస్‌లో ఎర్నింగ్ కెపాసిటి ఎంతో మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ: ఆ వివరాలు నావద్ద సిద్ధంగా లేవు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి): ఈ సిటీలో ప్రయాణికుల రద్దీ ఎక్కువని అని మంత్రిగారు అంగీకరిస్తున్నారు. దీనిని నివారించడానికి ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా అంటే ఉన్నాయన్నారు. ఆ ప్రతిపాదన ఎపుడు కార్యరూపం దాలుస్తుంది? ఆ ప్రతిపాదనలు ఏమిటి? ఏమైనా జంటనగరాలలో బస్సులు ఎక్కువ చేసే ప్రతిపాదన ఉందా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— ముఖ్యంగా మనకు క్యూ సిస్టమ్ బస్సు స్టాపులలో లేకపోవడం అనేది రద్దీకి ఒక కారణం. దానికోరకు పోయిన నెలలో ముఖ్యమంత్రిగారు పోలీసువారితోనూ, రవాణా అధికారులతోనూ సమావేశము చేసి ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి ఆలోచన చేసారు. దీనికి పోలీసుల సహకారం కావాలి. ఒకేసారి బస్సు స్టాపులలో క్యూ లేకుండా బస్సులు ఎక్కడంవల్ల అట్లాగు జరుగులోంది. రెండవది పీక్ అవర్సులో స్పెషల్ బస్సులు వేస్తున్నాము. ఉదయం 9 గంటలనుంచి 11 గంటలవరకూ, సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటలవరకూ బాగా ప్రయాణికుల రద్దీ ఉంటుంది. తరువాత బస్సు పేసేస్‌లు కూడా ఎక్కువ ఏర్పాటు చేయాలని కోరాము. ఈ ఫుట్ బోర్డులమీద నిలబడేవారిని అరికట్టడానికి మొబైల్ వాన్‌ను ప్రొవైడ్ చేయడం జరిగింది. ఫుట్ బోర్డువద్ద నిలబడేవారు ప్రయాణికులకు అడ్డంగా ఉండి బస్సు ఎక్కడానికి, దిగడానికి ఆటంకం కలిగిస్తున్నందువల్ల కూడా రద్దీ ఏర్పడుతున్నది. అందువల్లనే ఈ మొబైల్ వాన్‌ను ప్రొపోజ్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట).— ఈ ఏర్పాట్లు ఏమైనా చేయండి గాని నిలబడిపోయే ప్రయాణికులను మాత్రం మానిపించే ప్రయత్నం చేయండి. ఎందుకంటే ఆటోలు, టాక్సీలు దొరకక ఎట్లాగో బస్సులలో ప్రయాణం చేస్తున్న వారిని కూడా అట్లా మానిపించే ప్రయత్నములు చేయక సిటీలో బస్సుల సంఖ్య ఎక్కువ చేస్తే మంచిది.

శ్రీ ఎస్. సత్యనారాయణ:— సరేనండి. ఇపుడు బస్సులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. సిటీలో రోడ్లు వెడల్పు లేకపోవడంవల్ల బస్సులు ఆలస్యంగా నడిచి, అవి వేసే ట్రిప్పులు తక్కువ అయి ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్):— సిటీలో బస్సుల రద్దీ ఉన్నట్లు మంత్రిగారు అంగీకరించారు. ముఖ్యంగా ఈ చిన్న పిల్లలు బడులకు వెడుతున్నపుడు బస్సులు అన్నీ పాస్ హోల్డర్స్‌తో చాలా రద్దీగా ఉండి పిల్లలు చాలా బాధ పడుతున్నారు. అందువల్ల ప్రతి కాలనీ టెరిమినస్ నుంచి స్కూలు పిల్లలకొరకు ప్రత్యేక బస్సులు నడవడానికి అవకాశం ఉందా? చిన్న పిల్లలు బస్సులు రాడ్స్‌ను పట్టుకొని కూడా వ్రేలాడుతూ ప్రయాణం చేస్తున్నారు.

శ్రీ ఎస్. సత్యనారాయణ:— సిటీలో యింకా ఎక్కువ బస్సులు వేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):— సిటీలో 736 బస్సులు నడుపుతున్నట్లు మంత్రిగారు అన్నారు. ఆ బస్సులలో ఎక్కువ భాగం బస్సులు బి. హెచ్. ఇ. ఎల్ మొదలైన పెద్ద కంపెనీలవారికి హయర్ సిస్టమ్ మీద యివ్వడం వల్ల నగరంలో బస్సుల సంఖ్య తగ్గుతున్నది. పెద్ద కంపెనీలవారు వారికున్న రిసోర్సెస్‌తో బస్సులను స్వంతంగా నడుపుకోగలరు కాబట్టి ప్రయివేటు వారికి హైయర్ కొరకు యివ్వకుండా కేవలం ప్రజల కొరకే బస్సులు నడుపుతారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— ప్రయివేటు కంపెనీలవారి కొరకు 138 బస్సులు నడుపుతున్నాము. ఉదయం సాయంత్రం కంపెనీలవారికి ప్రొవైడ్ చేస్తున్నాము. సిటీలో యింకా కావాలంటే ఆర్. టి. సి. బస్సులు నడపడానికి ప్రయత్నం చేస్తుంది

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— నేను అడిగేది ఏమిటంటే కేవలం సిటీలోని రద్దీని తగ్గించడానికి ఆర్. టి. సి. బస్సులను కంపెనీలకు యివ్వకుండా ఎందుకు చేయలేరు?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— అవకాశం ఉంటే యిక్కడ కూడా బస్సులు ఎక్కువ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాని యిక్కడ సిటీలో రోడ్లు వెడల్పు లేకపోవడమే సమస్యగా ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— బస్సులు సిటీలో ప్రజలకొరకు నడపమని అంటె యిందులో రోడ్లు వెడల్పు లేనందువల్ల వచ్చిన యిబ్బంది ఏమిటి?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— రోడ్లు వెడల్పు లేనందువల్ల ట్రాఫిక్ ఎక్కువ అవుతుందంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (సర్కకర్):– ఎక్స్ప్రెస్ ... గారు ఎక్స్ప్రెస్ పెడతామంటున్నారు. కడుపునొప్పి ఉయితే ... పెంచుదేసినట్లున్నది. మొబైల్ కోర్టులు పెట్టడంవల్ల, ఎక్స్ప్రెస్ ... రద్దీ ఎట్లాగు తగ్గుతుంది? తరువాత ఎం. ఎల్. ఏ. క్వార్టర్సు ... ఎం. ఎల్. ఏ. స్పెషల్ బస్సు తప్ప రూటు బస్సులు లేవు కాబట్టి ఎం. ఎల్. ఏ. క్వార్టర్సుకు ఎసెంబ్లీల మధ్య ఆర్. టి. సి. బస్సులు నడుపుతారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— గౌరవసభ్యులు చెప్పిన సలహాను పరిశీలన చేస్తాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:– ఇప్పుడు 730 బస్సులు నడుపుతున్నారు. కాని అందులో చెడిపోయి రోడ్ ఆఫ్ ఉయ్యే బస్సులు ఎన్ని? బస్సుల సంఖ్యను సిటీలో ఎక్కువ చేస్తారా?

శ్రీ సంగం సత్యనారాయణ:—ఆగిపోలే ... లేదు. ఇంకా బస్సులను పెంచడానికి ప్రయత్నిస్తాము. 1979-80లో 20 బస్సులు, 80 81 లో 41 బస్సులు, 81–82లో 58 బస్సులు, 82-83లో 107 బస్సులను పెంచాము. ఇప్పుడు ఇంకా పెంచాలనే ప్రతిపాదన ఉంది.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల):— మంత్రిగారు సమాధానమిస్తూ ఎక్కువ బస్సులు ఎక్కువ చేయకపోవడానికి కారణం లోన్లు వెయిట్లు లేకపోవడమే నని అంటున్నారు. అందుకే ఎక్కువ బస్సులు వేయడం లేదా? వేరే కారణం ఉందా?

శ్రీ సంగం సత్యనారాయణ:— పీక్ అవర్స్లో బస్సులను పెంచాలంటే ఒక ఇబ్బంది ఉంది. వాస్తవమేమిటంటే స్పెషల్ ఎక్స్ప్రెస్సుల కాలనీలకు మధ్య ఎక్కువ దూరం ఉండడం వల్ల, బస్సులు వెళ్ళేటప్పుడు ఖాళీగానూ, తిరిగి సాయంత్రం వచ్చేటప్పుడు కూడా కొంత ఖాళీగాను వస్తున్నాయి. దీని వల్ల అయిదు వేల రూపాయల నష్టం వస్తోంది అయినప్పటికి ఇప్పుడా అప్పిన వనరులను పెంచు కొని బస్సులను అధికం చేయాలని చూస్తున్నాము.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి):— బస్సులలో స్త్రీలకు రిజర్వ్ చేసే పద్ధతిని ఇంకా పెంచాలని కోరుతున్నాను. ఇదివరకు రెండు వైపులా మూడు సీట్లను ఉంచారు. కానీ ఇంప్లిమెంట్ చేయడంలో కండక్టర్లు బాధ్యత తీసు కోవడం లేదు. బస్సులో కనీసం 15 సీట్లయినా రిజర్వ్ చేస్తారా?

శ్రీ సంగం సత్యనారాయణ:— ఆ విషయంలో తగిన ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎమ్. కిషన్ రావు (సికింద్రాబాద్):— జంట నగరాలలో అనేక క్రొత్త కాలనీలు ఏర్పడ్డాయి. వాటికోసం స్కూలు, ఆఫీసు వేళలలో ఎక్స్ప్రెస్ బస్సులను నడిపే అవకాశం ఉందా?

శ్రీ సంగం సత్యనారాయణ:— తప్పకుండా ఉంది.

శ్రీ ఎమ్. ఎమ్. జె. థామస్ చౌదరి (డిచ్‌పల్లి):— ఏదైనా డిస్ట్రిక్ నుంచి సిటీకి వచ్చే బస్సులో స్టాండింగ్ అలవ్ చేస్తున్నారు. అది ప్రభుత్వం వారు పర్మిషన్ ఇచ్చినారా? లేక కండక్టర్లు చేస్తున్నారా?

శ్రీ సంగం సత్యనారాయణ:— మేము అటువంటిది చేయలేదండి. కండక్టర్లకు ఆ రకంగా చేయరాదని ఆదేశిస్తాము.

శ్రీ ఎ. జి. కృష్ణా (ఇబ్రహీమ్‌పట్నం) :— ఇప్పుడు జిల్లాకు హైదరాబాదు నుంచి సబర్బన్ బస్సులు నడుపుతున్నారు. ఇవి ఎన్ని కిలోమీటర్ల వరకు హైదరాబాదు నుంచి నడుపుతారు.

శ్రీ సంగం సత్యనారాయణ:— సిటీ లిమిట్స్ నుంచి 24 కిలోమీటర్ల వరకు.

శ్రీ జి. ప్రకాశ రావు (పెద్దపల్లి):— సిటీ లిమిట్స్ అంటే హైదరాబాదు సెంటర్ నుంచా? లేక మునిసిపల్ లిమిట్స్ నుంచా?

శ్రీ సంగం సత్యనారాయణ:— మునిసిపల్ లిమిట్స్ నుంచి.

శ్రీ జి. ప్రకాశ రావు (పెద్దపల్లి):— స్పెషల్ బస్సులు వేస్తే అయిదువేల రూపాయలు నష్టం వస్తోంది అని మంత్రిగారు అంటున్నారు. వాటి వల్ల వచ్చే మొత్తం నష్టమెంత? మొబైల్ కోర్టులను పెట్టే ఆలోచన ఉందని వారంటున్నారు. అవి చాలా సంవత్సరాల నుంచి ఉన్నాయి. మళ్లీ పెట్టడమేమిటి?

శ్రీ సంగం సత్యనారాయణ:— మొబైల్ కోర్టులు మధ్యలో ఆగిపోయాయి. కొద్ది రోజులలో మళ్లీ ప్రారంభిస్తాము. మొత్తం నష్టము అయిదు కోట్లు రూపాయలు.

శ్రీమతి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :— మంత్రిగారు పీక్ అవర్స్‌లో లేడీస్ స్పెషల్ బస్సులు వేస్తారా? లేడీస్ ముందు నుంచి ఎక్కడానికి, దిగడానికి వీలుకల్పిస్తారా? కొంతమంది మగవాళ్లు రద్దీ సమయంలో స్త్రీలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. మగవారిని వెనుక నుండి ఎక్కడానికి, వెనుక నుండే దిగడానికి చర్యలు తీసుకొంటారా? డ్రైవర్లు కొంత మంది వారి స్నేహితులను ప్రక్కన కూర్చొబెట్టుకుని, వారితో మాట్లాడుతూ ఉంటారు. ఆ విధంగా డ్రైవర్లు చేయడాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ సంగం సత్యనారాయణ:— అటువంటి వారిపై చర్య తీసుకుంటాము. స్త్రీల కొరకు ప్రత్యేక బస్సులను వేయడానికి ప్రయత్నిస్తాము. స్త్రీలు ముందు నుంచే ఎక్కి, ముందు నుంచే దిగడానికి, మగవారు వెనుక నుండే ఎక్కి, వెనుక నుండే దిగడానికి కావలసిన చర్య తీసుకుంటాము.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయక్ (సంగారెడ్డి) :— ప్రభుత్వం పృశ్నలో బస్సులను పదనంగా పెంచడానికి ఆలోచన ఉందా? సబర్బన్ బస్సులను సిటీ నుండి 8 కి. మీ. కాక 10 కి. మీ. నుండి నడిపే ఆలోచన ఉందా?

శ్రీ సంగం సత్యనారాయణ:— సిటీనుండి 24 కిలో మీటర్ల వరకూ ఈ సబర్బన్ బస్సులను నడుపుతూనే ఉన్నాము పెడట.

## Protected Water Supply to Kanchikacherla, etc., Villages in Krishna District.

42—

*8-Q.—Sri Vasanta Nageswara Rao:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is any proposal before the Government to sanction protected water supply to Kanchikacherla, Perakalapadu, Pennavaram, Pandyala villages in Kanchikacherla taluk, Krishna district;

(b) if so, when the schemes are sanctioned; and

(c) if not, the reasons therefor?

పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరావు):—

(ఎ) లేదండీ.

(బి) ఈ పథకాలు ఇదివరకే మంజూరు అయ్యాయి. కనుక ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వసంత నాగేశ్వర రావు:— కృష్ణా జిల్లాలో కంచికచెర్ల మొదలైన గ్రామాలకు రక్షిత నీటి సరఫరా పథకం ఏర్పాటు గురించి ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు లేదండీ అన్నారు. రెండో ప్రశ్నకు సమాధానంగా పథకాలు ఇది వరకే మంజూరు అయినాయి అన్నారు. మరి అవి ఏ స్థితిలో ఉన్నాయి? వేసవి కాలంలో ఈ గ్రామాలకు మంచినీరు ఇచ్చే ఆలోచన ఉందా? ట్యాంకులు కట్టారా? కట్టినవి కూడా నిరుపయోగంగా ఉన్నాయా?

శ్రీ కె. రామచంద్ర రావు: - ప్రభుత్వ పరిశీలనలో లేదు అన్నాను కాబట్టి....

శ్రీ వసంత నాగేశ్వర రావు: ట్యాంకులు నిరుపయోగంగా ఉన్న మాట వాస్తవమేనా?

శ్రీ కె. రామచంద్ర రావు:— బోర్‌వెల్స్ వేయడం జరుగుతుంది. మే ఖలాఖారు వరకు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ వి. నాగేశ్వరరావు:— కంచకచెర్ల పట్టణానికి ప్రక్కన ఉండే పెరకలపాడు, పెన్నవరం, పెండ్యాల గ్రామాలకు కీసర నుంచి నీరు ఇవ్వడానికి టాంకులు కూడా కట్టించారు. టాంకు ఒక్క దానికి మూడు లక్షల చొప్పున ఖర్చుచేసి నిర్మాణం చేసి కూడా పైప్‌లైన్సు ఇవ్వకుండా వదిలిపెట్టారు. ఇటువంటి సమాచారం మంత్రి గారు ఇవ్వకుండా ఎందుకు వదిలిపెట్టారో తెలియదు.

శ్రీ కె. రామచంద్రరావు:— నాకున్న సమాచారం ప్రకారం కంచికచెర్లకు నీటి సప్లయికై మానేరులో బోర్‌వెల్స్ వేసి ఏర్పాటు చేయడం జరుగుతోంది. వారు చెప్పిన దాని విషయంలో బ్రిడ్జి పై నుంచి పైప్ లైన్సు వేయడంలో అవకతవకలు జరగడం వల్ల ఆలస్యం అవుతుంది. కంచికచెర్లకు నీళ్ళు ఇస్తారు.

శ్రీ వి. నాగేశ్వరరావు:— డిపార్టుమెంటు కట్టిన టాంకులు నిరుపయోగంగా ఉన్నాయని నేను చెప్పాను. టాంకులు కట్టలేదని రుజువు చేస్తే నా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తాను. టాంకులు కట్టి కూడా నీళ్ళు ఇవ్వలేదు. దీనికి సంబంధించి సరైన సమాచారం ఇవ్వకపోతే ఎట్లా? కంచికచెర్లకు నీళ్ళు ఇస్తాం అన్నారు. ప్రక్కన ఉండే పెరకలపాడు, పెన్నవరం, పెండ్యాల గ్రామాలకు పైప్‌లైన్సు లేవంటే టాంకులు లేవంటే హాస్యాస్పదం. నా నియోజకవర్గం లోనివి, నాకు స్వయంగా తెలుసును. కట్టిన టాంకులను ఎందుకు ఉపయోగించుకోలేక పోతున్నారు.

మిస్టర్ స్పీకర్:— రీఇంక్వైర్ చేయించండి.

శ్రీ కె. రామచంద్రరావు:— నాకున్న సమాచారం ప్రకారం బోర్ వెల్సు వేయిస్తున్నాం అన్నారు. టాంకులు లేవని నేను అనలేదు. దానికి సంబంధించిన సమాచారం చెప్తాను.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు):— మంచి నీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉంది. గత ప్రభుత్వం ప్రతి శాసన సభ్యునికి ఒక గ్రామానికి ఆర్‌డబ్ల్యు స్కీము ఇచ్చే ప్రతిపాదన ఉండేది. దయచేసి ఆ ప్రతిపాదన ఈ ప్రభుత్వం పునరాలోచిస్తుందా?

మిస్టర్ స్పీకర్:— పర్టిక్యులర్ గ్రామాలకు సంబంధించిన ప్రశ్న ఇది. పాలసీ గురించి అడుగుతున్నారు. రెండు గంటల చర్చ వస్తుంది. అప్పుడు చెప్పండి.

## Supply of Fresh Drinking Water to Villages in Nalgonda District.

43—

*63-Q.—Sri N. Raghava Reddy and Smt. M. Swarajyam:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether steps are being taken to supply fresh drinking water to the villages in Nalgonda district, including Nalgonda town which are at present having Flourine content water, and

(b) if so, by what time the said water will be supplied to all the villages?

శ్రీ కె. రామచంద్ర రావు:—

(ఎ) ఎన్ఎపి క్రింద రూ.42.50 లక్షల అంచనా ఖర్చుతో ఫ్లోరైడ్ శాతం అధికంగా వున్న 14 గ్రామాలకు 11 రక్షిత నీటిసరఫరా పథకాలు చేపట్టారు.నల్గొండ పట్టణానికి సంబంధించిన నీటి సరఫరా పథకం పురపాలక సంఘానికి చెందినది కనుక అది ప్రజారోగ్య శాఖ క్రింద వుంది.

(బి) 11 పథకాలలో 10 గ్రామాలకు చెందిన 7 పథకాలు పూర్తయ్యాయి. ఆ గ్రామాలకు నీరు సరఫరా అవుతున్నది. నాలుగు గ్రామాలకు చెందిన మిగిలిన నాలుగు పథకాలు 1983, మార్చి చివరి నాటికి పూర్తవులాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— నల్గొండకు సంబంధించి కూడా అడిగాను. ప్రజారోగ్య శాఖకు సంబంధించినది అయితే వారుచెప్పకూడదా? ఎవరు చెప్పాలో వారే చెప్పండి. నల్గొండ పట్టణంలో కూడా నీటిలో ఫ్లోరైడ్ కంటెంటు ఉంది. అందువల్లనే అధికారులు హైదరాబాదు నుంచి మంచి నీళ్ళు తెప్పించుకోడమో, రోజు ఇక్కడ నుంచి అక్కడ వెళ్ళి వస్తూండడమో చేస్తున్నారు. కాళ్ళు చేతులు వంకరలు పోతున్నాయి. అందుకు నేనే ప్రత్యక్ష సాక్ష్యం. 14 గ్రామాలు కాక ఇంకా అదనంగా గ్రామాలున్నాయి. మాదా ఎడవల్లి గ్రామం ఉంది. వెళ్ళిచూస్తే తెలుస్తుంది. కాళ్ళు, చేతులు, నడుము వంకరలు పోతున్నాయి. ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ గ్రామాలకు వేసిన పథకాలు అన్ని గ్రామాలకు ఎక్స్‌టెండ్ చేయడానికి ఇంకా ఎంత కాలం తీసుకుంటారు? ఇద్దరు ముఖ్య మంత్రులు పునాది రాళ్ళు వేసారు కాని అవి అట్లాగే ఉండిపోయాయి.

శ్రీ కె. రామచంద్రరావు:— ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలు మొత్తం నల్గొండ జిల్లాలో 180 వరకు ఉన్నాయి. కొన్ని పథకాలు పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే మంజూరు అవుతాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ప్రశ్నలో నల్గొండ గురించి ఉంది. వారికి సంబంధం లేదని వదిలిపెట్టారు. అది జిల్లా హెడ్ క్వార్టర్సు. వారికి సంబంధించినది కాదు. ప్రజారోగ్య శాఖ అంటే ఎట్లా?

శ్రీ కె. రామచంద్రరావు:— సంబంధం లేదని కాదు. నల్గొండ చుట్టు ప్రక్కల 14 గ్రామాలు చేర్చి ఒక పథకం ఉంది. ఇప్పటికే 7 లక్షలు వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చారు. పని అవుతున్నది.

శ్రీ జి. మోహనరెడ్డి (నల్గొండ):—మునిసిపల్ టౌన్‌కు దీనికి లింక్ అప్ లేదు. 14 గ్రామాలకు సంబంధించి ఉంది. 14 గ్రామాలలో కొన్ని ఉన్నాయి కాని కొన్ని వదిలిపెట్టారు. గతంలో పంచాయితీరాజ్ మంత్రి బాగారెడ్డి గారు హామి

ఇచ్చారు. కూడా ఎడపల్లి వంటి నాలుగు గ్రామాలు వదిలిపెట్టారనే దృష్టితో హామి ఇచ్చారు. ఐదు సంవత్సరాలుగా సమస్య ఆ విధంగానే ఉంది. మా నియోజక వర్గానికి సంబంధం ఉంది. హామీ ఇస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:— 14 గ్రామాలలో 10 గ్రామాలకు ఇప్పటికే నీళ్లు ఇస్తున్నారు. మిగిలా వాటికి మార్చి ఆఖరుకు నీళ్లు ఇస్తారు. వారు చెప్పిన వేరే గ్రామాల గురించి తెలుసుకుంటాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (నెల్లూరు):— రక్షిత నీటి పథకాలలో చాలా వరకు మధ్యలో నిలబడిపోవడం జరుగుతోంది. కంట్రాక్టర్లు రేట్లు గిట్టుబాటు కావడం లేదు అంటున్నారు. ఎప్పుడో 1966 వ సంవత్సరంలో ఇచ్చిన రేట్లకు ఇప్పటి రేట్లకు సంబంధం లేకుండా ఉంది. అందువల్ల సిల్లర్లు కట్టి టాంకులు కట్టకుండా ఉండిపోయాయి. రివైజ్డ్ ఎస్టిమేటు వేస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:— పరిశీలనలో ఉంది.

శ్రీ ఓ.కె. నరసింహారెడ్డి:— దాదాపు 178 గ్రామాలు నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ ఎఫెక్టెడ్‌వల్ల చాలా తీవ్రమైన నీటిఎద్దడివల్లగాని బాధపడుతూవుండుటవలన 9-10 a.m.
పోయిన సంవత్సరం నాగార్జునసాగర్‌నుంచి నీటిని తీసుకురావడానికి 25 కోట్ల రూపాయిలు నెదర్‌లాండ్ గవర్నమెంటు సహకారాన్ని ఉపయోగించుకొంటూ స్కీములను తయారుచేశారు. అవి ఇండియా గవర్నమెంటు దగ్గర వున్నాయి. ఆ స్కీములను త్వరగా సంక్షించాలనీ నెదర్‌లాండ్ గవర్నమెంటు అడుగుతున్నట్లు వుంది. ఈ విషయంలో వాటిని సంక్షంపటానికి ఏమి చర్యలు తీసుకొనబోతున్నారు?

శ్రీ కె. రామచంద్రరావు:— నెదర్‌లాండ్ ప్రాజక్టు క్రింద 250 కాకుండా ఇంకా అదనంగా 8 వున్నాయి. ఈ స్కీముల ఎస్టిమేట్స్ ఫైనలైజ్ అయినాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపడం జరుగుతోంది.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:— నెదర్‌లాండ్ సహాయముతో తీసుకునే స్కీముతోపాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే స్కీములు ఎన్ని వున్నాయి? తుంగతుర్తి స్కీము ఏ కారణమువల్లనో ఆపుచేయబడింది.

శ్రీ కె. రామచంద్రరావు:— స్టేటు గవర్నమెంటు స్కీములు 3 వున్నవి. నాంపల్లి, శివన్నగ్రామం, బంగారుగడ్డ, ఒకటి 10 లక్షలు, ఇంకొకటి 8 లక్షలు, మరొకటి 7 లక్షలు. ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

**Construction of Fly Over Bridge at R.T.C. Cross Roads, Musheerabad, Hyderabad.**

44—

*123-Q.—Sri M. Omkar (Narsampet):—Will the Minister for Law and Municipalities be pleased to state:

(a) whether the Government would prevail on the Municipal Corporation of Hyderabad to construct a Fly Over Bridge at R.T.C. Cross Roads, Musheerabad, Hyderabad to ease the flow of traffic; and

(b) if not, the reasons therefor?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు ):—

(ఎ) లేదండీ.

(బి) ఆర్.టి.సి. కూడలిలో రాకపోకల రద్దీని తగ్గించే నిమిత్తం, నాలుగు మూలలస్థలాన్ని సేకరించటం ద్వారా ఆ ప్రదేశాన్ని అభివృద్ధి పరచడం జరుగుతున్నది. ఆ కూడలికి ఆనుకొని వున్న కొన్ని రోడ్లను కూడా కార్పొరేషను వెడల్పు చేస్తున్నది. ఆర్థిక ఇబ్బందులమూలంగా, ఆర్.టి.సి. క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లై—ఓవర్ బ్రిడ్జి నిర్మించడం సాధ్యపడదు.

శ్రీ ఎం. ఓంకార్:— ఇది వరకు యిలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు సర్వే జరిపి అక్కడున్న ప్రజలకు హామీ యిచ్చిన మాట వాస్తవమా?

శ్రీ వై.రామకృష్ణుడు:— అటువంటిదేమీ జరగలేదు.

## Establishment of Special Mobile Courts for Srikakulam and Medak Districts.

45—

*199-Q.—Sri Koneru Nageswara Rao (Kothagudem):—Will the Minister for Law and Municipalities be pleased to state:

(a) whether it is a fact that the State Government have established two Special Mobile Courts for Srikakulam and Medak districts to try exclusively offences in which members of the Scheduled Castes and Scheduled Tribes are Victims:

(b) if so, whether the Government propose to establish such Special Courts in all the districts of the State; and

(c) if not, the reasons therefor?

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):—

(ఎ) అవునండి.

(బి) ప్రభుత్వము హైకోర్టుతో సంప్రదించి మిగిలిన జిల్లాలలో కూడా కోర్టులను దశలవారీగా స్థాపించుటకు తగినచర్య తీసికొనును.

(సి) ఉత్పన్నముకాదు.

Formation of Roads at Sarada Nagar Colony, Bagh Amberpet, Hyderabad.

46—

*156-Q.—Sri M. Omkar:— Will the Minister for Law and Municipalities be pleased to state:

(a) whether it is a fact that the Municipal Corporation of Hyderabad has not formed roads at Saradanagar Colony, Bagh Amberpet, Hyderabad even after payment of betterment charges ten years back; and

(b) if so, whether the Government instruct the Corporation for laying the damber roads in that colony at the earliest?

శ్రీ వై. రామకృష్ణుడు :—

(ఎ) అవునండి.

(బి) ఇంతవరకు చెల్లించిన బెటర్‌మెంటు చార్జీలలో నుండి డ్రైనేజి లైన్లు మాత్రమే వేయడం సాధ్యమైంది. ప్లాట్లు కలిగి వున్నవారు మొత్తం బెటర్‌మెంటు చార్జీలు చెల్లించే వరకు బి. టి. రోడ్లు వేయడం వీలుపడదు.

శ్రీ ఎం. ఓంకార్ :— అంబర్‌పేట శారదానగర్ కాలనీలో రోడ్ పథకము అట్లాగే వుండిపోయింది పునరాలోచన చేసి వెంటనే అమలుజరిగేదానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ వై. రామకృష్ణుడు :—ఈ కాలనీలో 23 ప్లాట్స్ వున్నాయి. దానిలో 20 ప్లాట్స్ బెటర్‌మెంట్ కట్టడం జరిగింది. 20 ప్లాట్స్‌కి సంబంధించినంతవరకు తొందరలో రోడ్‌వేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. జి. కృష్ణ :—అంబర్‌పేట నుంచి ఉప్పల్‌కు పోయే మెయిన్ రోడ్‌ని వెడల్పుచేయడానికి ఆదేశాలిచ్చారా? యిస్తే ఎంతవరకు దానిని అమలు చేయగలుగుతారు?

శ్రీ వై. రామకృష్ణుడు :—ప్రత్యేక ప్రశ్న వేయాలి.

Establishment of Tyres Factory at Mangalagiri.

47—

* 7-Q.——Sarvasri Vasanta Nageswara Rao, Y. S. Rajasekhara Reddy, V. Abbaiah (Burgampahad), B. Bhupathi Rao (Palair), G. Venkateswara Rao (Vinukonda), G. Mallesh (Asifabad), D. Sambasiva Rao Chowdary (Bodhan), N. Raghava Reddy, M. Omkar, M. Ramakishan Rao (Khammam), M. Yerraiah Reddy (Bhadrachalam) and Smt. M. Swarajyam:—Will tht Chief Minister be pleased to state:

(a) whether there is any proposal before the Government to establish tyres factory at Mangalagiri; and

(b) if so, the present stage of the said factory

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—

(ఎ) అవునండి.

(బి) ఫ్యాక్టరీ స్థాపనకుగాను అమెరికాకు చెందిన మెస్సర్సు ఆక్రాన్ టైర్ కంపెనీ, ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ మధ్యన 4–2–1983 తేదీన ఒక ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారంగా ఆక్రాన్ టైర్ కంపెనీ, తొలుత 2.5 లక్షల టైర్లు తయారుచేసే శక్తితో ఒక యూనిటును ఏడ్డార్ధంలోపల ఏర్పాటుచేస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—4 సంస్థల మధ్యవాటాల నిష్పత్తి. మేనేజిమెంటు వాటా ఎంత?

శ్రీ ఎన్. టి. రామారావు :—వాటాల నిష్పత్తి—నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్ ఇన్ యు. ఎస్. ఎ. టరవ్సు లోన్ 544 లక్షలు ఎపిఐడిసి. 26 పెర్సంట్ 328 లక్షలు. శ్యాంవర్మ, మెస్సర్స్ ఆక్రాన్స్టైర్ కంపెనీ భాగస్వాములు 743 లక్షలు. పబ్లిక్ ఇష్యూస్ 15 పెర్సంటు, 190 లక్షలు. మొత్తము 1805 లక్షలతో ప్రారంభమవుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఉత్పత్తి ఎప్పటికి ప్రారంభమవుతుంది? ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ ఎంత?

శ్రీ ఎన్. టి. రామారావు:—ఒకటిన్నర సంవత్సరంలో పూర్తికావాలని నిర్ణయము. సుమారు 500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

### Selling of State Helicopter "Yadagiri".

48—

*89-Q.—Dr. Y. S. Rajasekhara Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) whether the Government propose to sell away the State Helicopter "Yadagiri" as an economy measure; and

(b) if so, the steps taken in this regard?

శ్రీ ఎన్. టి. రామారావు:—

(ఎ) అవునండి.

(బి) హెలికాప్టరు అమ్మకం గురించి టెండర్లు పిలుస్తూ ప్రకటన ఇవ్వదలచారు. భారత విమానదళం నుండి డెప్యుటేషనుపై తీసుకున్న ఇద్దరు పైలెట్లను ఇండియన్ ఏయిర్ లైన్సు నుండి డెప్యుటేషనుపై తీసుకున్న స్పెషలు డైరెక్టరును తిరిగి పంపించి వేస్తూ ఉత్తరువులు జారీ అయ్యాయి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—ఎ. పి. ఎలక్ట్రిసిటీ బోర్డువారు హెలికాప్టర్ కొందామనుకొంటున్నారని విన్నాను. అది ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? వారికి అటువంటి అవసరం వుంటే మన రాష్ట్రప్రభుత్వ హెలికాప్టర్‌ను కన్సెషన్ రేటుకు వారికి యివ్వడం మంచిదేమో. మనము తక్కువ రేటుకు అమ్మడం. వారు వేరేది ఎక్కువ రేటుకు కొనడం మంచిదికాదేమో పరిశీలిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :—అది వేరే ప్రశ్న. వారు చెప్పినది ఇంతవరకు ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇప్పుడు ఎంతవరకు ఆదా చేయడానికి సాధ్యమవుతుందో అంతా ఆదా చేయగలగడమే ప్రభుత్వ ధర్మము. మన హెలికాప్టర్‌ని అమ్మడానికి నిర్ణయం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వానికి హెలికాప్టర్ అవసరంలేదని భావిస్తున్నారా? భవిష్యత్తులో హెలికాప్టర్ అద్దెకు తీసుకోము అని హామీ ఇస్తారా? ఎలక్ట్రిసిటి బోర్డు కొనుగోలు చేయాలనే ప్రతిపాదన వున్నట్లు మా దృష్టికి కూడా వచ్చింది. అది ముఖ్యమంత్రిగారు పరిశీలించారా? ఇప్పుడున్న హెలికాప్టర్ ఎంతకు కొన్నారు? ఇప్పుడు దాని వాల్యూ ఎంత?

శ్రీ ఎన్. టి. రామారావు :—ప్రస్తుతం అవసరంలేదని మాత్రమే ప్రభుత్వం బావిస్తున్నది. తరువాత అవసరమయితే అద్దెకు తీసుకోవడం జరుగుతుందో, ఏమి జరుగుతుందో అది తరువాత ఆలోచించవచ్చు కాని ప్రస్తుతానికి ఏ ఆలోచనాలేదు. హెలికాప్టర్ అప్పుడు కొన్న ధర 75,67,058 రూపాయల 92 పైసలు, దాని మైన్టెనెన్స్‌కు 1983 జనవరి నెల వరకూ అయిన ఖర్చు 16,69,048 రూపాయల 48 పైసలు

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—గతంలో హెలికాప్టర్‌ను రాష్ట్రప్రభుత్వం ఏ ఏ కారణాల వల్ల, ఏ ఏ సందర్భాలలో ఏ ఏ అవసరాలకు వాడిందో ముఖ్యమంత్రిగారు తెలియచేస్తారా? ఆ వివరాలు ఇప్పుడు లేకపోతే రేపు అయినా తెప్పించి ఇస్తారా? ఇదివరలో ఎవరికైనా అద్దెకు ఇచ్చారా, ఇస్తే వారు డబ్బు చెల్లించారా?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఆ వివరాలు తరువాత అందచేస్తాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— టెండర్స్ కాల్‌ఫర్ చేశామన్నారు. ఏమైనా వచ్చాయా, వస్తే ఆఫర్స్ వివరాలు తెలియచేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఇంతవరకూ టెండర్స్‌రాలేదు.

## Police Lathi Charge on Women and Children in Kamavarapukota, Chintalapudi Taluk, West Godavari District.

**49—**

***165-Q.—Sri K. Vidyadhara Rao (Chintalapudi):—Will the Chief Minister be pleased to state:**

(a) whether it is a fact that Police opened fire in the air and lathi charged on 29th/30th January 1983 early hours on innocent crowd consisting of women, children and aged, entered the temple beat the people making offerings to the deity, and Pujari and family even the stage actors performing the drama 'Kodanda Rama' in Kamavarupukota village, Chintalapudi taluk, West Godavari district;

(b) whether it is also a fact that many people have been taken into custody from the temple premises on 29th/30th January 1983 at 1-00 a.m. and produced in the Court on 31st January 1983;

(c) whether any representations were received by the Collector, D.I.G., Eluru Range in the matter; and

(d) if so, the action taken against edrings Police Officials?

శ్రీ ఎన్. టి. రామారావు :—

(ఎ) చింతలపూడి తాలూకా, కామవరపుకోట గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి వారి దేవాలయంవద్ద జూదం ఆడుతున్న వారిపైదాడి జరిపినపుడు సుమారు 50 మంది దుండగులు పోలీసులపై బడగా ఆత్మ రక్షణార్థం పోలీసులు 29/30-1-1983 తేదీన మధ్య రాత్రి తెల్లవారు జామున 1 గంటప్పుడు లాటి చార్జి జరిపి గాలిలో ఒక దఫా కాల్పులు జరిపారు.

(బి) 30–1–1983 వ తేదీ సాయంత్రం 4 గంటలప్పుడు నలుగురు నిందితులను అరెస్టు చేసి వారిని చింతలపూడి జుడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు ముందు 31–1–1983 వ తేదీన హాజరు పరచారు.

(సి) అవునండీ.

(డి) పశ్చిమ గోదావరి కలెక్టరు జిల్లా మేజిస్ట్రేటు ఈ సంఘటనపై మేజిస్ట్రేరియలు విచారణకు ఉత్తరువు చేశారు. ఏ పరిస్థితులలో పోలీసులు కాల్పులు జరుపవలసి వచ్చిందని, విచారణ జరుపవలసిందని ఏలూరు రెవెన్యూ డివిజనలు అధికారి సబ్ డివిజనలు మేజిస్ట్రేటును ఆదేశించారు. ఆయన నుండి నివేదిక అందవలసి వుంది.

**Sri K. Vidyadhara Rao:**—The Hon'ble Chief Minister in his reply that 50 persons attacked the Police party and that the Police in self-protection opened fire and beat those 50 people. The fact is that there was some scuffle and there was the festival of Veerabhadraswamy going on. The Police party during their dacoity-patrol entered the festival premises and wanted to collect the mamool. When it was not paid they used force and in the scuffle which occurred 3 Constables were injured. After that they opened fire in air and they beat the people mercilessly; one of the ladies had abortion on account of the beating; people were injured, hands were fractured and the karanam was beaten mercilessly; the tube-lights were broken. Will the Government

clarity whether the lathi-charge was done to exhibit the Police zoolum and whether on the account a lady had abortion and the hands of an old man, by name Narasayya, were broken and other people injured

Sri N. T. Rama Rao:—The matter is under magisterial enquiry and it shall be examined later.

Sri M. Venkaiah Naidu:—Is the magisterial enquiry regarding firing or also on the lathi-charge mentioned by the hon. Member.

Mr. Speaker:—There are all incidential things.

Sri M. Venkaiah Naidu:—Will the enquiry cover all those things?

Sri N. T. Rama Rao:—Even then there is no such information.

Sri P. Govardhan Reddy (Mungode):—We want the entire thing to be probed.

Sri K. Vidyadhara Rao:—Even with regard to the Tanguturu incident, the hon. Members were expressing their view the Police Officers connected with the firing should be transferred. They are trying to bring in concocted evidence and witnesses including the doctors. Is any action taken against the Police Officials there?

శ్రీ ఎన్. టి. రామారావు :— పోలీసుల పై చర్య తీసుకోలేదు. మెజిస్ట్రియల్ ఎంక్వయిరిలో వున్నప్పుడు ఏమీ చర్య తీసుకోకూడదని మనవిచేస్తున్నాను.

Sri M. Venkaiah Naidu:—Chief Minister may not be having information. When the hon. Member has furnished information it is the duty of the Government to take it and act upon it. The magisterial enquiry is about firing. అక్కడ ఎంక్వయిరి జరుగుతున్నప్పుడు సాక్ష్యం చెప్పటానికి వచ్చిన వారిని పోలీసులు బెదిరిస్తున్నారు, డాక్టర్లను సాక్షం చెప్పకుండా నిరోధిస్తున్నారు అని పత్రికంలోవార్తలు కూడా వచ్చాయి. అది దృష్టిలో పెట్టుకుని అయినా నిష్పక్షపాతంగా విచారణ జరగటానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారు?

Sri N. T. Rama Rao:—Based on the further enquiry action will be taken.

Sri K. Ramachandra Reddy (Nallamada):—What was reason for provoking firing. Does the enquiry include all narration which the hon. Member has given about the incident or it is only regarding firing?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని కూడా వారికి పంపిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఫయిరింగ్ అయినప్పుడల్లా మేజిస్ట్రీరియల్ ఎంక్వయిరి లాంచనంగా వేస్తారు. అక్కడ ఫయిరింగ్ మాత్రమే కాకుండా మిగిలిన ఇన్సిడెంట్స్ కూడా జరిగాయి. Will the magisterial enquiry cover those aspects also. ముఖ్యమంత్రి గారు ఐ విల్ రిఫర్ దెమ్ అన్నారు.

To whom? Will the Magistrate be directed to enquire into those incidents also?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఏ కారణాలవల్ల ఫైరింగు జరుగబడింది కూడ ముందే చెప్పాను. 50 మంది జూదం ఆడుతూ వుంటే పోలీసులు వెళ్లారు ప్రత్యేకంగా దేవస్థానములో గొడవ చేయడానికి కాదు అని రిపోర్టు వల్ల తెలుస్తున్నది. వారి రక్షణార్థం గాలిలో ఫైరింగు చేశారని రిపోర్టు వల్ల తెలియుచున్నది. దాని గురించి ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎంక్వయిరీ రిపోర్టు రాగానే గౌరవసభ్యుల ముందు పెడుతానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది అక్టోబరు నెలలో జరిగింది. యీ మార్చి నెల ముగుస్తున్నది. ఇప్పటి దాకా మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరి పూర్తి గాకపోతే సంవత్సరం పడుతుందా? దానిని త్వరగా పూర్తి చెయించడానికి ఏర్పాటు చేస్తారా? సభ ముగిసేలోపల ఎంక్వయిరీ రిపోర్టు తెప్పిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఏదైనా యిటువంటివి జరిగితే మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ వేయడం ధర్మం. కాబట్టి మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరి జరుగుతున్నదని చెప్పాను. దాని విషయములో వార్త అందగానే సభవారి ముందు పెడతానని మనవి చేస్తున్నాను.

## Second Phase of Pochampad Project.

50—

*67-Q.—Sri N. Raghava Reddy, Smt. M. Swarajyam, Sarvasri M. Ramakishan Rao, M. Yerraiah Reddy and M. Omkar:—Will the Minister for Works and Roads and Buildings be pleased to state:

(a) whether clearance has been obtained from the Central Government for the Second Phase of Pochampad Project; and

(b) if so, whether steps will be taken for its immediate commencement in order to relieve the drought situation in Nalgonda and Khammam districts?

నిర్మాణాల శాఖ మంత్రి ( శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ):—

(ఎ) లేదండి.

(బి) కేంద్ర జల–సంఘం ఆమోదం లభించినవెంటనే నిధుల లభ్యతను బట్టి ప్రాజెక్టు రెండవదశ పనిని ప్రారంభించగలము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మొన్న ఒక సందర్భములో ప్రశ్న వచ్చినప్పుడు కాలవలకొరకు టెండర్సు పిలిచారు, తరువాత క్యాన్సల్ చేశారని చెప్పబడింది. ఇప్పుడేమో అనుమతి వచ్చిన తరువాత అంటున్నారు. 80 నుండి యిప్పటిదాకా ఎదురు

చూస్తున్నాము. మంచినీటి కటువు ప్రాంతానికి సంబంధించిన సమస్య గనుక వెంటనే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి క్లియరెన్సు తెచ్చి పని మొదలుపెట్టడానికి ప్రయత్నం చేస్తారా? ఈ సంవత్సరము కొంత అయినా బడ్జెటులో కేటాయింపు చేస్తారా?

*శ్రీ పల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వానికి యీ శ్రీరాం ను రెండవ దశ పని ప్రారంభించాలనే ఆసక్తి తప్పకుండా వుంది. కాని 1980లో సెంట్రల్ వాటరు కమీషను యీ ప్రతిపాదన పంపించడం జరిగింది. 82 లో వారి పెద్ద ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. సాంకేతికపరమైనటువంటి విషయాలు అనేకం కామెంట్సు పంపించడం జరిగింది. వాటికి దఫావారీగా క్లయిన్ కూడ పంపించడం జరిగింది. ఆఖరులో వారు 150 టి యం సి మాత్రమే నీరు వుంటుందంటున్నారు.

శ్రీ ఎస్. రాఘురెడ్డి : 200 టి యం సి కి ఒప్పందం జరిగింది వెంగళ రావు గారి కాలంలో.

*శ్రీ పల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వం 200 వుంటుంది అంటున్నది. హైడ్రోలాజికల్ క్లారిఫికేషన్స్ సాంకేతికపరమైనటువంటి విషయాలలో ఒకటి రెండు కామెంట్సు క్లియరెన్స్ మరల మరల అడిగితే పంపించవలసి వుంది. 10, 15 రోజుల్లో క్లయిన్ పంపించడం జరుగుతుంది. తరువాత అవసరమైతే ఎక్స్‌పెర్ట్సును ఢిల్లీకి పంపించి 200 టి యం సి నీరు వుంటుందనే మన ఆర్గ్యుమెంటును సి డబ్ల్యు సి కి నచ్చ చెప్పడానికి క్లియరెన్సు తెచ్చేదానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఏ పరిస్థితులలోను ప్రభుత్వానికి ఆసక్తి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— కొన్ని మన చేతులారా, తెలివితక్కువతనం వల్ల తెచ్చుకుంటాము. ఒకసారి నీటి పంపకం గురించి ట్రిబ్యునల్ పాసు చేసింది. పైనుండి నీరు వస్తుంది. వచ్చినటువంటి నీరును మనకు కేటాయించిన ప్రకారం వాడుకుంటున్నాము. రెండవ దశ అని పేరు పెట్టడం మొదటి తప్పు. సెంట్రల్ వాటరు కమీషను అనుమతి ఇచ్చేదాకా వేచి వుండవలసిన పని లేదు. లీగల్‌గా అవకాశం వుంది. సెకండు ఫేజ్ అనకుండా దాని కంటిన్యూయేషను అని పోవచ్చని యింజనీర్లు అభిప్రాయపడ్డారు. లీగల్‌గా అవకాశం వుంది, టెక్నికల్‌గా ఫీజిబుల్ వుంది. సమస్యల్లా డబ్బు ఒక్కటే వచ్చింది. పని మొదలు అయింది. ఈ మధ్యన ఆ పనిని ఆపు చేసిన మాట వాస్తవం. హెవీ మిషనరీని తొలగించితే, కాంట్రాక్టర్సు పోతే లాభం లేదని వర్కు సాగిస్తుంటే దానిని ఆకస్మికంగా ఆపు చేశారు. సి డబ్ల్యు సి అనుమతి అంటున్నారు. చేసినపనిని బహిరంగ పరచుకొని కొత్త చిక్కులు తెచ్చుకోవడం అవుతుంది. అలా గాకుండా మన యింజనీర్లతో రహస్యంగా మాట్లాడండి. లీగల్‌గా మనకున్న పరిధిలో పనిని సాగించడానికి పూనుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— కాకతీయ కెనాల్ 235 వ కిలో మీటరు నుండి 50 వ కిలో మీటరు వరకు టెండరు పిలవడం జరిగింది. 33 కోట్ల 77 లక్షలు. ఆ పనిని మాత్రం టెండరు పిలిచి క్యాన్సిల్ చేయడం జరిగింది. ఎందుకంటే కాకతీయ కెనాల్ ఎక్స్‌టెన్షన్—వారు 150 టి యం సి నీరు వుంటుం దంటున్నారు. మనం 200 టి యం సి అంటున్నాము. విస్తృతంగా ఆ పరిధిలో పెంచాలంటున్నాము. సెకండు ఫేజ్ 203 కోట్లకు ఎస్టిమేటు తయారు అయింది. సెంట్రల్ వాటరు కమీషను 150 టి యం సి అని డిసైడ్ చేసి ఆ పరిధిని తగ్గించు కోవలసిన పరిస్థితి వస్తుంది. వారి అనుమతి లేకుండా సరస్వతీ, లక్ష్మి కెనాల్స్ పని ప్రారంభం అయింది. 203 నుండి 235 వరకు కాకతీయ కెనాల్ ద్వారా వరంగల్ సిటీకి వాటరు ఇవ్వడానికి అని వుంది. ఇంకా వారి అనుమతి లేకుండా—వారు 150 టి. యం. సి. అని నిర్ణయం చేస్తే, 200 అని ఒప్పుకోకుంటే ఎటువంటి ఇబ్బందుల్లో పడవలసివస్తుంది. ఎంతో ఆదుర్దా వుంది ఈ ప్రభుత్వానికి, శ్రీరాంసాగర్ రెండవ దశను చేపట్టాలనే ఆకాంక్ష వుంది. ఫస్ట్ ఫేజ్‌లో 435.18 కోట్ల ఎస్టిమేటులో 311 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. సెకండ్ ఫేజ్ అయితే 6 జిల్లాలకు నీరువచ్చే అవకాశం వుంది. ఇంత మంచి ప్రాజెక్టు ఆలస్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశము కాదు. సెంట్రల్ వాటరు కమీషను క్లియరెన్సు ఇచ్చిన తరువాత ఎంతటైనా వరల్డ్ బ్యాంకు ఏడ్ తీసుకొని ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్రప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—పాయింట్ ఆఫ్ యిన్ఫర్మేషను. దీని మీద ముఖ్యమంత్రి స్థాయిలో చీఫ్ యింజనీర్ల స్థాయిలో జరిగిన సంభాషణలలో నేను కూడా పాల్గొ న్నాను. సి. పి. యం. గ్రూపు ఉపనాయకుడి హోదాలో పి. ఎ. పి. చైర్మన్ హోదాలో పాల్గొన్నప్పుడు చాలా చర్చలు జరిపాము. అందులో కొన్ని విషయాలకు ఒప్పందం కుది రింది. ఏకగ్రీవంగా అంగీకరించబడింది. దానివల్ల సెకండుస్టేజి అని పేరుపెట్టడం గాని దాని కొరకు క్లియరెన్సు వచ్చే వరకు వేచి చూడడంగాని మంచిది కాదు. మనం ముందుకు పోవచ్చు, మన ప్రణాళిక ప్రకారం పోతాము. ఫార్మల్‌గా చేసుకోవలసిన పనిని చేసుకోవచ్చు. దానికి దీనికి లంకె పెట్టకూడదు, సమస్యలను ప్రిసిపిటేట్ చేయకూడదు. అనవసరంగా 150, 200 టి యం సి వాటరు అని వాదోపవాదాలు చేయవలసిన పనిలేదు. దానికొరకు వర్కు ఆపకూడదని నిర్ణయం జరిగింది. దాని ప్రకారం ప్రోసీడ్ కావడం జరి గింది. అటువంటప్పుడు కొత్త ఇష్యూస్ లేవదీయడం గాని కొత్త చిక్కులు కల్పించడంగాని మంచిది కాదు. మంత్రిగారిని కోరేదేమంటే పదే పదే ఆ స్టేటుమెంటును రిపీటు చేయవద్దని, అందులో ఒక భాగంగానే రిజర్వాయరు నుండి కెనాల్స్‌ద్వారా పంపింగ్ స్కీము ద్వారా అదనంగా సిద్ధిపేట, చేర్యాల, జనగామ తాలూకాలు కవరు అయ్యే విధంగా ఆ స్కీము కొనసాగింపు అని రెండవ దశ అనే పేరు పెట్టకుండా చేస్తామని అగ్రిమెంటు
9-30 a. m. కుదిరింది. అవన్ని దృష్టిలో ఉంచుకొని వాటిని అమలు చేసేట్లు చూస్తారా? కొత్త చిక్కులు సృష్టించేట్లు మీ స్టేట్‌మెంటు ఉండవద్దని మనవిచేస్తున్నాను

*శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఏపరిస్థితులలో కూడారాష్ట్ర ప్రభుత్వానికి కొత్త చిక్కులు కల్పించాలనే ఉద్దేశం లేదు. ఇది కాంప్రహెన్సివ్ ప్రాజక్టుగా ఫస్టు ఫేజ్. సెకండు ఫేజ్ కలిపి చేయాలని అన్నా సాంకేతిక పరమైన క్లియరెన్సు సెంట్రల్ వాటరు కమీషనునుంచి రావాలి. వాళ్లు 150 టియంసి అంటూన్నారు. మనం 200 టియంసి అంటున్నాము. ఆ ప్రాజక్టు యొక్క పరిధిని ఇంకా పెంచాలని శక్తి కొలది మనం ప్రయత్నం చేయడం జరుగుతున్నది. సాంకేతిక పరమైన చిక్కు తొలగిన తరువాత సెంట్రల్ వాటర్ కమీషనునుంచి క్లియరెన్సు తెప్పించుకొని తరువాత ఈప్రాజక్టు పని చురుకుగా చేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట): ఈపోచంపాడుప్రాజక్టు తెలంగాణాకు వరప్రసాదం లాంటిది. దీనిని మీరు కావాలని చేస్తున్నారు. ప్రజలలో అసంతృప్తి కలుగు తున్నదని మనవిచేస్తున్నాను. దీనిని ఎవరూ పట్టించుకొనడం లేదు. దీనిని ఫైనాన్సు మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు పట్టించుకొనడంలేదు. టెండర్లు కాల్ ఫర్ చేసారు. పైసలు లేవని ఆపారు. లక్ష్మి కెనాల్ ప్రారంభించామని మంత్రిగారు చెప్పారు. కాకతీయ కెనాల్‌లో వరంగల్‌కు మంచినీటి సరఫరాకు 40 కిలో మీటర్లు పర్మిషను లేకుండా చేసామని అన్నారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలకు—డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాలకు సంబంధించిన ఇష్యూ దానికి సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు కావాలని అంటున్నారు. వారు 150 టియంసి అంటున్నారు. మనం 200 టియంసి అంటున్నామని మంత్రిగారు అన్నారు. లోయరు మానేరు ప్రాజక్టులో లభిస్తున్న 22 టియంసి దేనికి వాడుతున్నారు? ఈప్రశ్న అసెంబ్లీలో రెండు సార్లు వచ్చింది. దీని వెనుక ఉన్న తత్వాన్ని అర్థం చేసుకోవడం లేదు. మీదగ్గర డబ్బు లేని కారణంగా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణా ప్రజలకు అన్యాయం చేసే ఉద్దేశంతో పని బంద్ చేస్తున్నారని నేను ఆరోపణ చేస్తున్నాను.

నేను ఈ ప్రభుత్వంమీద కాటగారికల్‌గా ఇది ఆపాదిస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి.రామారావు:—గౌరవసభ్యులు ఇటువంటి ఆరోపణలు చేయకూడదని సవినయంగా మనవిచేస్తున్నాను. మన దేశాభివృద్ధి కోసం, మన తెలుగు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొట్ట వద్దని సవినయంగా మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతం అంటె ఏప్రాంతం? అది మన ప్రాంతం. మీరుఎవరు? మా సోదరులు. ప్రభుత్వ కోశాధికారంలో డబ్బు లేకపోయినా ప్రపంచ బ్యాంకు లో ప్రత్యేకంగా పోచంపాడుకు అడుగుతున్నాము. అది వెంటనే నిర్మాణం చేబట్టబడుతుందని మనవిచేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఇటువంటి ప్రాంతీయ ద్వేషాలను ఏమాత్రం అంగీకరించదు. ప్రాంతీయ విద్వేషంతో పరిపాలన సాగించదని గౌరవసభ్యు లందరికి సవినయంగా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS.

### Repayment of Advances Taken by the Former Chairmen of the Abolished Corporations.

S.N.Q. No. 411-K.—Sarvasri M. Omkar, N. Raghava Reddy, Smt. M. Swarajyam, Sarvasri M. Ram Kishan Rao and M. Yerraiah Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that several former Chairmen of the recently abolished Corporations and also the Chairmen removed from their posts such as the Chairmen of the Essential Commodities Corporation are not repaying the advances taken by them;

(b) number of former Chairmen of that category and the amount involved therein; and

(c) action taken thereon?

శ్రీ ఎన్.టి.రామారావు:—ఎ.బి.సి. సమాచారం సేకరిస్తున్నారు. దానిని సభా సమక్షంలో ఉంచడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్:-దీనిని సభా సమక్షంలో ఉంచారా, ఉంచబోతున్నారా?

శ్రీ ఎన్.టి.రామారావు:—పరిపూర్ణమైన సమాధానం రాలేదు. వచ్చిన వెంటనే ఉంచుతాము.

శ్రీ ఎమ్.ఓంకార్:—ఇప్పుడు ఎసెన్షియల్ కమొడిటీస్ కార్పొరేషను చైర్మన్ లాంటి వారు ఇంకా ఎంతమంది ఉన్నారు? ఎసెన్షియల్ కమొడిటీస్ కార్పొరేషన్ చైర్మన్‌గారు ఎంత తీసుకున్నారు? ఆవిధంగా అడ్వాన్సులు తీసుకున్న చైర్మన్లు ఎంతమంది ఉన్నారు? వారందరు తీసుకున్న మొత్తం ఇవ్వకుండా నిరాకరిస్తున్నది ఎంత ఉంటుంది?

శ్రీ ఎన్.టి.రామారావు:— ఎ. పి. స్టేట్ ఎసెన్షియల్ కమొడిటీస్ చైర్మన్ శ్రీ శీతల్‌సింగ్ అస్కారీ 9,400 రు.లు తీసుకున్నారు.

శ్రీ ఎమ్. ఓంకార్:—ఇంకా ఎంతమంది ఉన్నారు? ఆమొత్తం ఎంత ఉంటుంది?

శ్రీ ఎన్.టి.రామారావు:—ఇప్పుడు చేరిన వివరాలు గౌరవసభ్యులకు తెలియజేస్తాను. ఎ.పి.బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోఆపరేటివ్ ఫైనాన్సు కార్పొరేషను చైర్మన్ శ్రీ సల్లాది స్వామి 2,500 రు. లు. ఎ. పి. స్టేట్ ట్రేడింగు కార్పొరేషను చైర్మన్ శ్రీ ఎన్. ఆర్. వెంకటేశం 9,236—03 పైసలు. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషను చైర్మన్ శ్రీ జి. ప్రకాశరావు 1966- 05 పైసలు. ఎ.పి.షెడ్యూల్డ్ కాస్ట్స్ సర్వీసు కోఆపరేటివ్ ఫైనాన్సు కార్పొరేషను చైర్మన్ శ్రీమతి ఎన్. లక్ష్మీదేవి 3,689—30 పైసలు. ఎ.పి. షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్సు కార్పొరేషను చైర్మన్ శ్రీ టి. అమృతరావు 9,878—50 పైసలు, ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి. చైర్మన్ శ్రీ టి. మాధవ రెడ్డి టి.ఎ.అండ్ డి.ఎ 1760 రు.లు. 611—77 పైసలు, శ్రీ కె.ఎన్. సుబ్బారావు 372—85 పైసలు.

శ్రీ ఎమ్. ఓంకార్:—వీటిని రాబట్టడానికి మనకు లీగల్‌గా ఏమైనా అధికారం ఉందా? లేక వారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసి ఉంటుందా?

శ్రీ ఎన్.టి. రామారావు:—ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడానికి మా ప్రభుత్వం ఏమాత్రం అంగీకరించదు. ఆ విధంగా తిరిగి రాబట్టడానికి క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి:—వాటిని రాబట్టడానికి తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నలో ఉంది. ఇంతవరకు తీసుకున్న చర్యలు ఏమిటి? నోటీసులు ఇచ్చారా?

శ్రీ ఎన్. టి. రామారావు:—వారు బిల్లులు తిరిగి ప్రభుత్వానికి అందజేయలేదు. అందజేసిన వెంటనే ఆవిషయం నిర్ధారణ చేయబడుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఫిగర్సు ఏవైతే చదివారో అవి వారు పర్యటనకు పోయేప్పుడు టిఎ డిఎకు అడ్వాన్సు డ్రా చేసి ఉంటారు. ఆ టిఏ, డిఏ బిల్లు అడ్జెస్టు అయిన తరువాత బకాయీ లేక అది కలుపుకొనా?

శ్రీ ఎన్.టి. రామారావు:— అందుకే ఇంక బిల్సు అందచేయబడలేదు అని కూడ గౌరవనీయులైన సభ్యులకు తెలియచేశాను. ఆ బిల్సు అందిన వెంటనే నికరంగా రావలసిన మొత్తం ఎంత, అది తిరిగి రాబట్టడానికి ఏవిధమైన చర్యలుతీసుకోవలసి ఉంటుంది అని తరువాత నిర్ణయం చేస్తానుని గౌరవనీయులైన సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— ఏడాది దాకా వారు బిల్లులు ఇవ్వరు. వారికి నోటీసు కూడా ఇవ్వాలి కదా.

శ్రీ ఎన్.టి.రామారావు:—అధ్యక్షా, నోటీసులు పంపించడం కూడా జరిగిందని గౌరవనీయులైన సభ్యులకు తెలియజేస్తున్నాను.

50-B—

## Clearance by the Centre for the Manjira Scheme meant for Medak District.

**S.N.Q. No. 410-U.—Sri Indrasena Reddy:—Will the Minister for Panchayat Raj be pleased to state:**

(a) whether it is a fact that the Manjira Scheme meant for supplying drinking water for 140 villages in Medak district was sent for the clearance of the Central Government in November-December, 1981; and

(b) if so, whether the State Government rectived the Centre's acceptance in this regard and whether the work has been started?

శ్రీ కె. రామచంద్రరావు :—

(ఎ) 1981, ఏప్రెల్ నెలలో ఒక ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను పంపారు. మరల 137 గ్రామాలకు వర్తించే సవరించిన ప్రాజెక్టు నివేదిక ప్రతిని 1982 జూన్ నెలలో పంపారు.

(బి) 22–2–1983 తేదీ గల తమ ఇచ్చిన లేఖలో భారత ప్రభుత్వం కొన్ని స్పష్టీకరణలను కోరింది. ఈ విషయం పరిశీలనలో ఉన్నది

శ్రీ ఇంద్రసేనారెడ్డి:— అధ్యక్షా, మెదక్ జిల్లాలో ఈ 40 గ్రామాలలో ఎన్ని సార్లు బోర్లు వేసినా అవి ఫెయిల్ అవడం వల్ల అక్కడ ఉన్నటువంటి ప్రజలు రెండు కిలోమీటర్లు మూడు కిలో మీటర్లు పోయి నీరు తెచ్చుకుంటున్నారు. అవి ఇందిరా గాంధి నియోజకవర్గం కాబట్టి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించి భీష్మ నారాయణ సింగుని అక్కడకు పంపించి దానికొరకు ఒత్తిడి చేయించి ఆ రిపోర్టు పూర్తిచేయించి సెంటర్‌కి పంపించిన తరువాత ఇప్పుడు మెదక్ జిల్లాలోని 7 నియోజక వర్గాలలో 5 నియోజక వర్గాలలో తెలుగు దేశం గెలవడం వల్ల వారిపై కక్ష తీర్చుకోడానికి సెంట్రల్ గవర్నమెంటు ఈ పథకాన్ని స్పాన్సరు చేయలేదని అక్కడ అనుకుంటున్నారు. అది యదార్థమేనా? రెండవది ఈ మంజీరా చివరికి మా యొక్క హాయత్‌నగర్ ఆటోనగర్ వచ్చే దారి మధ్యలో ఉన్న గ్రామాలకు నీరు ఇస్తున్నారా?

శ్రీ కె. రామచంద్రరావు :— సభ్యుల అభిప్రాయము సరి అయినది కాదు. కారణం ఏమిటంటే 22–2–1983 నాడు భారత ప్రభుత్వం నుండి ఒక ఉత్తరం అందింది. దాని ప్రకారంగా కావలసిన వివరాలు అన్ని సేకరించి వీలైనంత త్వరలో పంపాలనే కృత నిశ్చయంతోనే ప్రభుత్వం ఉన్నది. కాబట్టి వేరే అపోహాలు అక్కర లేదు. ఆ సమాచారం పరిపూర్తికాగానే, ఆ సర్వే ద్వారా కాగానే అంతా పంపించడం జరుగుతుంది.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— మధ్యలో ఉండే గ్రామాలకు నీరు ఇస్తున్నారా?

శ్రీ కె. రామచంద్రరావు:— అది ప్రస్తుతం ఆలోచనలో లేదు. ఎందుకంటే 137 గ్రామాలకు సంబంధించిన స్కీమే సర్వే చేయడం జరిగింది.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— కాదండి. మంజీరా ప్రాజెక్టునుండి ఆటో నగరు లాస్టు పాయింటు. ఈ మధ్యలో ఉండే గ్రామాలకు అన్నిటికి ఉదాహరణకు మధ్యలో ఉండే ఎల్. బి. నగర్, రామాంతపూరు నుంచి హయత్‌నగర్ వచ్చే గ్రామాలు అన్నిటికి, ఏ గ్రామం నుంచి పైపు లైను పోతుందో ఆ గ్రామాలకు నీరు ఇస్తున్నారా?

శ్రీ కె. రామచంద్రరావు:— ఈ ప్రశ్నకు సంబంధం లేని ప్రశ్న వేరే ప్రశ్న వేస్తే చెబుతాము.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— ఎందుకండి. మంజీరా వాటర్ గురించి స్పష్టంగా అడిగిన తరువాత సంబంధం లేదు అంటారు ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు :— ఇది 137 గ్రామాలకు సంబంధించిన క్రొత్త పథకం దీనికి సర్వే జరుగుతున్నది. ఇది వరకే రెండు సార్లు రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. మళ్లీ వాళ్లు కొన్ని క్లారిఫికేషన్సు 22–2–1983 నాడు అడిగినారు. వాటి గురించి పరిశీలన జరుగుతున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— ఈ 137 గ్రామాలకు మంచి నీటి సప్లయి పథకం 1981 లోనే ప్రిపేరు చేయడం జరిగింది. ఈ పైపు లైను హైదరాబాదు వచ్చే మార్గం లేదు. మెదక్ జిల్లాలో 4 తాలూకాలలో 5 తాలూకాల్లో సింగూరు ప్రాజెక్టు వల్ల సబ్‌మెర్జి అవుతున్నాయి. ఈ చుట్టు ముట్టు గ్రామాలు మంజీరా నది ఒడ్డున ఉన్నా కూడా 400 అడుగుల బోరు వేసినా కూడా త్రాగే నీళ్లకు నోచుకోనటువంటి గ్రామాలు అవి. ఈ పథకం మీద సెక్రటేరియట్‌లో కూర్చున్నటువంటి అధికారులు ఇది రిటర్న్ వస్తుందా? రిమ్యునరేటివ్‌గా ఉంటుందా? ఫీజిబిలిటీ ఉన్నదా, వయబిలిటీ ఉందా అనేది ఏలాంటిది చెప్పకుండా ఇది కేవలం అక్కడ ఉన్నటువంటి ప్రజలకు మంచినీటి సప్లయిని గురించిన విషయం అని గమనించాలి. ఇంతవరకు అది రికమెండు చేయలేదు. నాకు తెలిసినంత వరకు స్టేటు గవర్నమెంటు లెవెలు లోనే ఉంది. డిసెంబరులో నెదర్లాందునుంచి ఒక టీము వచ్చి విజిట్ చేసి ఈ గ్రామాలు అన్నీ చూసి వెళ్లారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక టీము కూడా వచ్చింది. రెండు సార్లు మీటింగులు ఢిల్లీ లెవెలులో జరిగినాయి. మన ప్రభుత్వం ఎంత తొందరగా ఇది చిక్కులు పెట్టకుండా, అడ్డంకులు పెట్టకుండా తొందరగా రికమెండు చేస్తే అంతమంచిది. అది తొందరగా శాంక్షన్ అవుతుంది. ఇది తెలుగుదేశం పార్టీగాని కాంగ్రెస్ పార్టీగాని వీరు గెలిచినారా వారు గెలిచినారా అనే సమస్యకాదు. అక్కడ ఉన్నటువంటి గ్రామాలకు మంచి నీటి సమస్యగా ప్రభుత్వం తొందరగా దీనిని రికమెండు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు:— గౌరవనీయులైన సభ్యుల అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మొన్న 22–2–1983 నాడు వచ్చిన లెటరులో వారు కాస్త తగ్గించడానికి కొన్ని సూచనలు చేసినారు. ఆ ప్రకారంగా వారు లేవ దీసిన అభ్యంతరాలను తొందరగా పరిశీలించి పంపడానికే కృతనిశ్చయంతో ఉంది.

## ANNOUNCEMENT.

**re: Privilege Motion against the Deputy Superintendent of Police, Jammalamadugu by Sri P. Siva Reddy. (Referred to Privilege Committee).**

Mr. Speaker:—I am to announce to the House that I have received a Privilege Motion given by Sri P. Siva Reddy against the Deputy Superintent of Police, Jammalamadugu alleging that the Deputy Superintendent of Police had indulged in abusive and derogatory language against Legislators and Assembly when Sri Siva Reddy enquired about the reasons for registering the case against him. I have admitted the same and referred the matter to the Committee of Privileges for examination and report.

Sri S. Jaipal Reddy:—Sir, it may not be very proper for us to go into the merits of admissibility of the Privilege Motion. You have not read out the notice tabled by the Member because it is necessary for us to know as to what exactly were his contentions and allegations. You should read out the motion.

re: Privilege Motion against the Deputy Superintendent of Police, Jammalamadugu by Sri P. Siva Reddy (Referred to Privilege Committee).

Mr. Speaker:—I will read out.

"From P. Siva Reddy, M.L.A., Jammalamadugu to the Hon. Speaker, Andhra Pradesh Legislative Assembly, Hyderabad.

Sir,

I herewith give Notice of Motion of Privilege against Sri Rajaratnam Naidu, Deputy Superintendent of Police, Jammalamadugu for attempting to defame and intimidate me as a Legislator by registering a case as Crime No. 26/83, sections 395, 353, 225, I.P.C. of Jammalamadugu Police Station and arresting me and for indulging in derogatory language agaisst Assembly and Legislators.

On 1st March 1983, Sri R. Rajagopala Reddy, Sri B. Veera Reddy and myself met the Superintendent of Police, Cuddapah as Legislators and discussed in general, the crime situation in the district and the deterioration particularly in Jammalamadugu areas and the indifference of the Police towards growing menace of Maka and gambling and requested the Superintendent of Police to activise the Police Department and launch a drive against these evils.

Probably keeping in view the general complaint, we made particularly with regard to the situation at Jammalamadugu, the Deputy Superintendent of Police, Jammalamadugu developed animus against me and wanted to harass my friends and associates instead of attempting to control the evils we mentioned.

On 6th March 1983, the D.S.P., Jammalamadugu at about 1-30 p.m., actually raided a house belonging to one L. Venkataramana Rao in Nagalakatta street where generally some people used to congregate for general discussion. He took away 14 people and handed over them to the police station along with the money they had with them at that stage.

I happened to pass through Jammalamadugu from Nelaturu to Nossam where I was to attend a function. On seeing my passing through, some people brought to my notice about the incident and the high-handedness of the Police Officer in harassing the innocent people while keeping quite about Matka and big gambling houses in the town. As a Legislator, I responded to the general public opinion of the people; went to the police station and having convinced myself about the innocence of the people, brought to the police station and asked the Head Constable who was present at that time in the police station to let them off and went away in my own way to attend the function. I feel that this is quite a simple common affair in day to day life.

Next day, i.e., on 7th March 1983 morning, I came to know to my great surprise that a case was registered against me and Crime No. 26/83 under sections 395, 353, 225, I.P.C. of Jammalamadugu Police Station. As a discipline citizen, I went to Jammalamadugu Police Station from my village and offered myself to be arrested and enquired about the reasons for registering the case against me. In

reply the D.S.P. indulged in abusive and derogatory language against Legislators and Assembly by saying that "I do not care for the Legislators and I don't care for the Assembly, do whatever you can, hang yourself and your Legislature, I won't bother and I need not reply and give the reasons."

I was arrested and presented to the Court. The Hon. Magistrate release me on bail on medical grounds.

All these circumstances clearly indicate the hostility deveoploped against me and high-handedness and unseemly haste with which he acted and utter contempt pured on the Legislators and the Legislative Assembly—the August Body in the State.

Thus he not only indulged in clear abuse of power but also tried to prevent me from discharging my duties as Legislator in attending the Assembly Sessions starting on 9th March 1983. It is a clear case of breach or privilege of a member and contempt of the Legislature of which I am a Member.

I request appropriate action in the matter may be taken."

Sri S. Jaipal Reddy:—I am unable to see to any cause for the contempt of the House sought for in the letter except in the remarks alleged to have been made on Legislators in general and the Assembly in general. But if such notices are entertained by the Hon. Speaker, this will prevent the Police Department from registering any case against any Legislator even if he is guilty of crime. This will really weaken the morality of the Police Department, in pursuing justice.

Sri M. Venkaiah Naidu:—When this notice was given to the Speaker?

Mr. Speaker:—That is on 11th March 1983.

Sri M. Venkaiah Naidu:—You have referred it to the Privileges Committee. After all you are here to keep us. Tomorrow if any Legislator when a charge is framed against him comes with a Privilege motion, what is the remedy then?

Mr. Speaker:—The Committee will submit a report. It will be placed before the Committee.

Sri M. Venkaiah Naidu:—Has the Privilege Committee been constituted?

Mr. Speaker:—It will be constituted. The Speaker knew the urgency of the mater.

Sri M. Venkaiah Naidu:—That is why I am asking. When the Speaker has seen the urgency of the matter what is the fun of not having the Committee at all.

re: Time for Receipt of Amendments to the Bills.

Mr. Speaker:—I am to announce to the House that amendments to the following five Bills wil be received up to 5-00 p.m. to-day, the 16th March, 1983:—

1. The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1983.
2. The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Bill, 1983.
3. The Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1983.
4. The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1983.
5. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1983.

*శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈరోజు సాయంత్రం 5 గంటలకే అమెండ్‌మెంట్స్ యివ్వాలంటే టైము చాలదు. కనీసం 24 గంటలైనా టైం యివ్వకపోతే యెట్లా సరిపోతుంది, కనుక రేపు కన్సిడరేషన్ తీసుకొని బిల్లుకు మాత్రం రేపు ఉదయం 9 గంటలకు వచ్చేటట్లు, మిగిలిన వాటికి రేపు సాయంత్రం వరకు అయినా వచ్చేటట్లు టైము యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :—సరే.

## STATEMENT BY THE CHIEF MINISTER.

### re: Police Firing at Tangutur, Prakasam District on 14th March 1983.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, నిన్న తమరు యిచ్చిన హామీ పట్ల సంతృప్తి చెంది మేము గమ్మున ఉండడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేప్పుడు టంగుటూరు పోలీసు కాల్పుల విషయంలో, ఈ కాల్పులలో యెంతమంది చనిపోయినారో వారి పేర్లు చెప్పలేదు. సభ జరుగుతున్నప్పుడు యింత తీవ్రమైన ఆందోళన కలిగించే విషయం అయినప్పుడు ప్రభుత్వం సమాచారం తెప్పించుకొని ఉండవలసింది. ఒకవేళ తెప్పించుకొని ఉంటే సభకు ఆ సమాచారం అందచేయవలసింది. నిన్న నేను సభకు పేర్లు చెప్పాలని అడగడం జరిగింది. రెండవది యెవరయితే ఈ కాల్పులలో చనిపోయినారో వారి శవాలను నిన్న మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు వారి బంధువులకు హేండోవర్ చేయలేదని, మాపార్టీ ప్రధాన కార్యదర్శి అక్కడకువెళ్లి వారితో మాట్లాడిన తర్వాత నాకు తిరిగి టెలిఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఆ శవాలను వారికి హేండోవర్ చేసినారా? ఇప్పుడైనా కనీసం చేస్తారా? ఈ శవాలను దాచిపెట్టి పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లో పెట్టుకొని ఉన్నారో ముఖ్యమంత్రిగారు సభకు తెలియ జేయవలసి ఉంది, అరెస్టు అయిన వారిని విడుదల చేస్తారా అని అడిగినదానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పలేదు ఇప్పుడక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని వార్తలు వస్తున్నాయి. వాస్తవంయేమిటో ముఖ్యమంత్రిగారు సభకుచెప్పవలసిన అవసరం ఉంది. వీటి అన్నిటికన్నా ముఖ్యంగా వారి డిమాండు యేమిటంటె యెవరయితే పోలీసు అధికారులు ఈ కాల్పులకు బాధ్యులు అయినారో వారిని అక్కడ నుంచి తరలించండి **Transfer is not a punishment. They have not agreed to suspension. Therefore transfer** అని అడిగినాము. దానికి వారు అంగీకరించ లేదు. వారి పట్ల

మీరెందుకు సానుభూతి చూపించినారో అర్థంకావడంలేదు. రైతాంగం యొక్క ప్రాణాలు పోయిన తర్వాత, వారిని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయడానికి అంగీకరిస్తారా అని అడిగితే ముఖ్యమంత్రిగారికి యిది పాస్ ఆన్ చేసి ఈ నాడు సమాధానం చెప్పిస్తామని ఆర్థిక మంత్రిగారు చెప్పినారు. నేను అడిగేదేమిటంటే దీనివి గురించి నిన్న చాలా తీవ్రంగా చర్చించినాము. ముఖ్యమంత్రిగారు జవాబు యిచ్చినారు. వారు బాధపడ్డారు. న్యాయ విచారణకు అంగీకరించినారు. యిష్యూ స్టార్ట్ అయింది టొబాకో ప్రైసెస్ మీద, ఎండ్ అయింది. న్యాయవిచారణతో ఈ సమస్య పూర్తి అవుతుందని ప్రభుత్వం అనుకుంటున్నదా? ఈ న్యాయ విచారణ అయిన సక్రమంగా జరగాలంటే అధికారులను మార్పించవలసిన అవసరం లేదని ప్రభుత్వం అనుకుంటున్నదా? ఈ సమస్య పరిష్కారానికి యేమి చేశారు? ఈ నాడు జానారెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. మేము నిన్న నోటీసు యిచ్చినది ఈ రోజున రావలసి ఉంది. వారు టంగుటూరు వెళ్లినారని అంటే వాయిదా వేయడానికి అంగీకరించినాము. అది ఈ రోజున వచ్చి ఉంటే వారి చేత సమాధానం చెప్పిస్తారా? లేక ముఖ్యమంత్రిగారి చేత సమాధానం చెప్పిస్తారా? ఆ యిష్యూ యేమయిందనేది ముఖ్యమంత్రిగారు సభకు తెలియజేయాలి. కనీస కోరిక యేమిటంటే అధికారులను అక్కడ నుంచి తక్షణం మార్చడం అన్నది కూడా చూడాలి. ఈనాడు ఒక పత్రములో రూ 5,000 మాత్రమే ఎక్స్‌గ్రేషియా చెల్లించమని ముఖ్యమంత్రిగారినుంచి ఆదేశం వచ్చిందన్నది వాస్తవమా? అది కూడా క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:—నేను మూడు సమస్యల వరకు పరిమితం కాదలచుకున్నాను. మొట్టమొదటి విషయం యేమిటంటే నిన్న జరిగింది వారిదృష్టికి తీసుకువచ్చి భవిష్యత్తులో ఇలాగా జరగకుండా ఉండాలి. మేము ఉప ప్రశ్నలు వేస్తున్నప్పుడు దానికి వారు అంగీకరించినా, అంగీకరించకపోయినా చివరివరకు ఉండాలి. మధ్యలో లేచిపోవడం ...

మిస్టర్ స్పీకర్ :— ఆ యిష్యూ అయిపోయి యింకొక యిష్యూ వచ్చినప్పుడు వారు వెళ్లిపోయినారు.

శ్రీ ఎం. ఓంకార్:— ముఖ్యమంత్రి గానీ, ఏ మంత్రి అయినాసరే, ఈపారి మేము అడుగుతూ వున్న సమయంలో మా సమస్య పూర్తి కాకముందే, మధ్యలో వెళ్లకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. వెంకయ్య నాయుడు గారు వివరించిన వివరాలు అన్ని వున్నాయి. నేను ప్రధానంగా అడిగేది చనిపోయిన వారి పేర్లను తెలియాలని కోరుతున్నాను. నేరం చేసిన పోలీసు ఆఫీసర్లను, అక్కడ లేకుండా చేసి న్యాయవిచారణకు భంగము జరగకుండా చూడాలి. మూడవది ఆ ప్రాంతములో కర్ఫ్యూ వగైరా ఎన్నో దౌర్జన్యాలతోపాటు మహాభీభత్సంగా వుందని పత్రికలలో వచ్చింది. ఐదుగురు చచ్చారని, 70 మంది గాయపడ్డారని పుచ్చలపల్లి సుందరయ్య గారు ఈవాళ పత్రికలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది ఈవాళ కొత్తగా వచ్చిన విషయం. దీనిమీద ముఖ్యమంత్రి గారిని సమగ్రమైన స్టేట్‌మెంట్ యివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 10-00 A.M.

శ్రీ ఎన్. టి. రామారావు:-- అధ్యక్షా, సభా గౌరవాన్ని పరిపూర్ణంగా గౌరవించడం నాకు తెలుసు. టెక్నికల్ విషయాల్లోకి నేను వెళ్లదలచుకోలేదు. మీరు నెక్స్టు క్వశ్చన్ అని అన్నతరువాతనే నేను సభనుండి వెళ్లాను. అదికూడ అక్కడ కౌన్సిలులో నా కొరకు ఎదురుచూస్తున్నారని వర్తమానం వచ్చిన తరువాత ఏగువ సభను కూడ గౌరవించవలసి వుండి. కనుక అక్కడకు వెళ్లడం జరిగింది. అంతేగాని, నేను మరొక చోటకు వెళ్లలేదు. నా స్వంతపని మీద వెళ్లలేదు. ఈ సభను తిరస్కరించే వుద్దేశంతో వెళ్లలేదు. చనిపోయిన వారి పేర్లను అడిగారు. వారి పేర్లు చదువులాను:—

1. శ్రీ పి. కోటేశ్వరరావు — 35 సం. లు పలుసులూరిపాలెం రైతు.
2. శ్రీ పులినేని సుబ్బాయ్యరావు — 35 సం. దేవగూడూరు రైతు.
3. మూడవ వ్యక్తి గుర్తు యింకా తెలియలేదు.

పై ఇద్దరి శవాలను వారి కుటుంబాలకు అప్పజెప్పడం జరిగింది. తుపాకి గుండ్లు దెబ్బలు తగిలినవారు:—

1. శ్రీ ఎస్. శ్రీనివాస రావు, అంకూరపాడు
2. శ్రీ బి. బ్రహ్మయ్య — సుంగపూడి
3. శ్రీ ఎ. బి. శేషయ్య — టంగుటూరిపాలెం
4. శ్రీ ఎం. నరసయ్య, కారుమంచి
5. శ్రీ ఎస్. శ్రీనివాసులు, సాదువారిపాలెం
6. శ్రీ డి. హనుమంతరావు, అంకూరపాలెం
7. శ్రీ పి. సుబ్రమణ్యం, టాటూరిపాలెం
8. శ్రీ పి. రామరావు, అంకూరపాలెం

ఇందులో అరుగురిని గుంటూరు ఆసుపత్రిలో చేర్పించారు. ఎం. నారాయణ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మిగిలిన వారు కోలుకొంటున్నట్లు ఇంతవరకు తెలిసిన సమాచారము. లాఠీ దెబ్బలు తగిలినవారు :—

1. శ్రీ సోంపల్లి నరసయ్య, చింతలపాలెం
2. శ్రీ ఆర్. కోటేశ్వరరావు, ఉప్పలపాడు
3. శ్రీ ఎం. కోటయ్య, పెరెదేవి
4. శ్రీ కొనుగొండ యానాది, పారేటిపాలెం
5. శ్రీ పి. వి. శేషయ్య, టాటూరివారిపాలెం

దెబ్బలు తగిలిన పోలీసు వారి పేర్లు :—

1. శ్రీ ఉమేష్‌కుమార్, ఎస్.పి.

2. శ్రీ బాల కొండయ్య, అడిషనల్ ఎస్.పి.
3. శ్రీ ఉద్దం సింగు, డి.ఎస్.పి.
4. శ్రీ వై.నారాయణ స్వామి, సి.ఐ. ఒంగోలు
5. శ్రీ ఎ. రంగారావు, అడిషనల్ ఆర్.ఐ.
6. శ్రీ శాయి ప్రసాదు, సంతనూతలపాడు ఎస్.ఐ.
7. శ్రీ పి. రామకోటేశ్వరరావు, ఆర్.ఎస్.ఐ.
8. శ్రీ సుబ్బారావు, పి.సి.
9. శ్రీ ఎం. మార్క్స్, పి.సి.
10. శ్రీ ఎస్. కోటేశ్వరరావు, పి.సి.
11. శ్రీ షేక్‌వలి, పి.సి.
12. శ్రీ బి. గోవిందరావు, పి.సి.
13. ఎం. ఎం బేగ్, పి.సి.
14. ఎ. రాజా, పి.సి.
15. శ్రీ జి. జీవరత్నం, పి.సి.

ఇకపోతే, 15 వేల రూపాయలు మృతి చెందిన వారి కుటుంబాలకు, దెబ్బలు తగిలిన వారికి వెయ్యి రూపాయలు ప్రభుత్వ పరంగా ప్రకటన చేయడం జరిగింది. మొన్న సాయంత్రం ఈ సంఘటన జరిగిన వెంటనే మంత్రి జానారెడ్డి గారు వెళ్లారని వారు ఇంకనూ రాలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారు ఎన్నో చోట్ల మీటింగులు పెట్టడం, మృతుల ఇండ్లకు వెళ్లి వారి కుటుంబాలవారిని పరామర్శించి, సానుభూతి తెలిపినారని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదుపులోకి తీసుకొనిన వారిని వెంటనే వారు విడుదల చేయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. వ్యాపారస్తులు, వారినందరిని పిలిపించి, శాంతి యుతంగా వుండాలని టొబాకో కొనుగోలుచేసి, వెంటనే రైతుల సమస్యను పరిష్కరించాలని మంత్రి గారు అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. మంత్రి ఆసుపత్రులకు కూడా వెళ్లి, దెబ్బలు తగిలిన వారిని పరామర్శించినట్లు తెలిసింది. న్యాయవిచారణకు వెంటనే ఏర్పాటు చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. న్యాయ విచారణ జరిపినపుడు, న్యాయమూర్తి ఏ తీర్పు చెబుతారో చూచి, దోషులను సస్పెండ్ చేయడమేకాకుండా, కఠినమైన చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. ఇపుడే గౌరవ సభ్యులు తెలియజేశారు. జోక్యము కలుగజేసుకొని, డిపార్టుమెంటును శాసిస్తే, మొరాలిటీ ఆఫ్ డిపార్టుమెంట్‌కు భంగమని వారు శెలవిచ్చారు. కాని ఆ మాత్రం కూడా మేము ఉపేక్షించడం జరగదని, న్యాయ మూర్తి తీర్పును అనుసరించి వారెవరయినా సరే కఠినమైన చర్య తీసుకొంటామని గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి:— ముఖ్యమంత్రిగారు, నేను వేరే సందర్భములో లెజిస్లేటర్స్, నేరం చేసినా, వారిపైన పోలీసు చర్య తీసుకునే పరిస్థితిలో వుండాలని [illegible] చెప్పారు [illegible] నాపై తిరిగి ప్రయోగించారు. ఈ న్యాయ విచారణను [illegible] ప్రభుత్వము అంగీకరించినపుడు, మరి అవే అధికారులను అక్కడ వుంచడం న్యాయము కాదు.

This is to protect the morale of the Police Department at the cost of morality.

Sri Daggupati Chowdary (Parachur):—The Leader of the House made a comprehensive statement. How do you allow them?

(ఇంటరప్షన్స్)

గౌరవ సభ్యులు:— మొన్న జమ్మలమడుగులో పుసగ్గురు శాసన సభ్యులకు సంబంధించి............(బెల్) .. దానికి దీనికి క్లారిటీ ఏమిటని అడుగుతున్నాను.

(బెల్)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— చనిపోయిన పేద రైతాంగముతో పేకాటగాళ్లను, జూదగాళ్లను పోల్చుతారా? అలాగయినట్లయితే, రేపు మీరే ప్రజలకు సమాధానాలు యివ్వవలసి వుంటుందని.........

(ఇంటరప్షన్స్)

Let it go to recor 1 and press also.

అధ్యక్షా, యిపుడు రైతులమీద ఫైరింగ్ జరిగింది. ఫయిరింగు అన్ ప్రొవోక్డ్ అని చెప్పాను. He has seen a point in that Hon b.e Chief Minister had accen'ed for Judical enquiry. అన్ ప్రొవోక్డ్ ఫైరింగు జరిగింది అన్నపుడే తప్ప సాధారణంగా ప్రభుత్వం న్యాయవిచారణకు సమ్మతించదు. ఇపుడు ప్రభుత్వం న్యాయ విచారణకు సమ్మతించిందంటే ఏదో ఉందనే అనుమానం వారు వ్యక్తం చేసారు. ఇపుడు దోషులపైన కఠిన చర్య తీసుకుంటామని అన్నారు. ఈరోజున టెన్షన్ ఉన్నా వెంటనే కఠిన చర్యతీసుకోమని చెప్పడం లేదు. ఇక్కడ అసలు న్యాయ విచారణ సక్రమంగా జరగాలంటే రైతులకు ఉన్న యిబ్బందులు, కష్టనష్టాలు తెలియనివికావు. రేపు వచ్చే న్యాయవిచారణలో సాక్ష్యాలు చెప్పాలంటే ఎవరు అయితే భయానక పరిస్థితులు కల్పించినారో వారే అక్కడ ఉంటారు. నిన్నకూడా ఫయిరింగ్ అయిన తరువాత Press reports indicate that there was a lathi-charge yesterday night also and the Government has not contradicted that report till now. అటువంటి పరిస్థితులలో న్యాయం జరుగుతుందని ఎట్లాగు అనుకుంటారు. కాల్పులు జరిగితే దానిని అడగడానికి మాకు హక్కు ఉంది, కాదనే దానికి హక్కు ప్రభుత్వానికి ఉన్నది. కాని యిది ప్రత్యేకమైన పరిస్థితి. సంఘవ్యతిరేకమైన రాజకీయమైన శక్తి గలవారు కారు వీరు. కనీసం ఆర్గనైజ్డ్ గ్రూప్ కూడా కాదు. రైతులయొక్క కనీస కోరికలు తెలుపుకోవడానికి మొదటిసారిగా బయటకువచ్చి

నిరసన తెలియజేస్తే వాటుయిం కాల్పులు జరిపిన తరువాత అంతటితో ఆ విషయం క్లోజు చేస్తారా? వాళ్ళకు న్యాయం కావడంకోసం అక్కడ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయుండ అంటే ముఖ్యమంత్రిగారు యింత ప్రజాస్వామ్య హృదయులైన వారు ఎందుకు సుర్తించరు? తరువాత ఆ కాల్పులలో కేసులు పెట్టబడినవారి సంగతి ఏమిటి? వాటిని ప్రభుత్వం కొనసాగించాలని అనుకొంటున్నదా?

శ్రీ ఎన్. టి. రామారావు:— కేసులు అన్నీకూడా ఉపసంహరించుకోబడినవి. అరెస్టు చేసినవారినందరినీ కూడా విడుదల చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

ఇంటరప్షన్స్

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (సుజాతానగర్):— నిన్న సభకు వాగ్దానం చేసిన విధంగా ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపించారు. బాగానే ఉంది. వారు సమాధానం యిచ్చారు. అసలు విషయం పైన జుడిషియరీ ఎంక్వయిరీ జరిగినపుడు స్వేచ్ఛా యుతమైన వాతావరణం అక్కడ ఉండదు.

మిస్టర్ స్పీకర్:— అట్లా అని మీరు అనుకుంటున్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి:— నేను అనుకోవడం కాదు. ఎక్కడయినా యాజిటేషన్స్ జరిగినపుడు పోలీసు అధికారులను అక్కడనే ఉంచితే అది కాంట్రడిక్టరీ అవుతుంది. నేను పోలీసు ఆఫీసర్లను డిస్‌మిస్ చేయమని కాని, సస్పెండు చేయమని గాని అనడంలేదు. పోలీసు ఆఫీసర్లను అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చేయవలసిందిగా మాత్రమే కోరుతున్నాను. ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ చేస్తే మొరేల్ పోతుంది. ఆ విధంగా గట్టిపట్టు ప్రభుత్వం పడితే దోషులకు, అపరాధులకు ఆశ్రయము యిచ్చినట్లు అవుతుంది. నేను ఈ విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(పి. పి. ఐ. సభ్యుడు శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ సభనుండి వాకౌట్ చేసారు.)

డా: శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి:— ఇపుడు ఈ పోలీసు కాల్పులకు సంబంధించిన అధికారులు మాకు వ్యతిరేకం కాదు. ఇపుడు సిట్యుయేషన్ పెద్దది కాబట్టి కాల్పుల వరకూ వెళ్ళింది కాబట్టి అధికారులను అక్కడ ఉంచి జుడిషియల్ ఎంక్వయిరీ హైకోర్టు జడ్జి, లేదా సుప్రీమ్ కోర్టు జడ్జిచేత చేయించినా లాభంలేదు. ఎందు కంటే ఎంక్వయిరీలో జవాబు చెప్పాలంటే ప్రక్కనే అక్కడి అధికారులు ఉండగా సాక్షులు జడ్జి దగ్గర మాట్లాడడానికి భయపడతారు. అక్కడ విచారణ జరిగే టపుడు డి.ఎస్.పి., ఎస్. ఐ. అందరూ ఉంటారు కాబట్టి జరిగిన సంఘటన మీాద భయములేకుండా సాక్ష్యము చెప్పే పరిస్థితి ఉండదు కాబట్టి వారిని ట్రాన్స్‌ఫర్ చేయమని అడుగుతున్నాను. అందువల్ల యిది ప్రభుత్వం ప్రెస్టేజి యిష్యూగా తీసుకోకూడదు. అట్లా ట్రాన్స్‌ఫర్ చేయకుండా జుడిషియరీ ఎంక్వయిరీ జరిపిస్తే అది కళ్ళనీళ్ళు తుడిచేదిగా మాత్రం ఉంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— గవర్నమెంటు ఇప్పుడు ఈ విషయంలో ఫరమ్‌గా నో అని చెప్పుచు యిస్తున్నట్లేనా?

మిస్టర్ స్పీకర్:— ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో యిదివరకే సమాధానం యిచ్చారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: ఈ హవున్‌లో ఒకటి రెండుసార్లు ప్రభుత్వాన్ని అడిగే హక్కు మాకు ఉంది. ఇపుడు రజాబ్ ఆలీగారు చెప్పారు. ఇపుడు మేము సరదాకోసము పోలీసు ఆఫీసర్లను, యితర అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయమని అడగడంలేదు. వారు మాకు వ్యతిరేకులు కారు. అనుకూలురు కూడా కాదు. వారి మొహాలే మాకు తెలియవు. ఇపుడు స్పష్టంగా యిక్కడ ఏమి జరిగిందీ ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తొందరపాటుతో మైక్ తీసివేయడంవల్ల అది చిన్న ఇన్‌సిడెంటుగా స్టార్టు అయి తరువాత స్పార్క్ అయి యిరిటేషన్‌తో కాల్పులవరకూ పోయింది. ఇపుడు ఉన్న పరిస్థితులలో న్యాయ విచారణ జరిపినా ఏమీ లాభంలేదు. ముఖ్యంగా అక్కడ అధికారులను పోలీసు ఆఫీసర్సును బదిలీచేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు:— గౌరవసభ్యులు అడిగిన దానికి సమాధానం యిది వరకే చెప్పాను. దీనిలో ఒక డిపార్టుమెంటు వారిని ప్రభుత్వం వెనుక వేసుకొని వస్తుందని, ప్రజలకు ద్రోహం చేస్తుందని అనుకో కూడదు. న్యాయవిచారణకు నిర్ణయించిన తరువాత మనము తొందరపాటులో చేసారని ఆఫీసర్లను ట్రాన్స్‌ఫరు చేయడం మంచిదికాదని సభ్యులకు తెలియజేసాను. అదే విధంగా జైలులో పెట్టిన వారిని కూడా ముందు విడుదల చేయడంలో న్యాయవిచారణ జరిగినపుడు దోషులు ఎవరో నిర్ణయించిన మీదట చర్య తీసుకోనబడుతుంది. కాని ముందే వారు దోషులని జైలులో పెట్టవద్దు, వారిని వెంటనే విడుదల చేయవలసిందని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇందులో సభ్యులు ఏమాత్ర అనుమానించకూడదు. ప్రభుత్వం న్యాయవిచారణకు మనము ఏర్పాటు చేసుకున్నతరువాత న్యాయమూర్తులు కూడా ఎవరో చెప్పిన మాటలు విని చేస్తారని ఈనాడు న్యాయస్థానాన్ని శంకించకూడదని గౌరవనీయులైన సభ్యులకు మంచిదికాదని మనవిచేస్తున్నాను.

**Sri M. Venkaiah Naidu:—Not about that issue. On a matter of personal explanation** మాకు న్యాయవ్యవస్థ పైనా, న్యాయాధికారిపైనా నమ్మకం ఉంది. మేము అనని మాటలను మాపై ఆపాదిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఆవిధంగా ఎందుకు అభిప్రాయపడుతున్నారో తెలియడం లేదు. ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి చేసినదేమంటే, ఈ సంఘటనకుబాధ్యులైన పోలీసు అధికార్లను అక్కడే ఉంచి, న్యాయవిచారణ చేస్తే సరైన న్యాయంజరగదని అన్నాము. కానీ అక్కడ ఉన్న పోలీసు అధికారులు ఎవరో కూడా మాకు తెలియదు. మేము అడిగినట్లుగా సక్రమమైనన్యాయ విచారణ చేయకుండా, మేము అనని మాటలను మాపై ఆపాదించినందుకు నిరసనగా నేను సభ నుండి వాకౌట్‌చేస్తున్నాను.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్టణం—1) :- ప్రతిపక్ష సభ్యులందరూ వారికే సమస్యను పరిష్కరించే అభిప్రాయముందని, అధికార పక్షము వారికి ఆ అభిప్రాయం లేదని అనడం బాగాలేదు.

మిస్టర్ స్పీకర్:—ఆ మాట ఎవరు అన్నారు?
[ప్రతిపక్ష సభ్యులు కొంత మంది వారికి మాట్లాడడానికి స్పీకర్ అవకాశమివ్వడం లేదని అన్నారు.]

**Sri D. Choudary**:—Leader of the House has made a statement as quite comprehensive. I think the members were satisfied. The Chair has followed further discussion on that. That is why there is some disturbance. They are asking so many things. When a statement is made on the Floor of the House there should be no further discussion. You should proceed with the further business.

మిస్టర్ స్పీకర్:—అందరూ మాట్లాడడానికి అవకాశం ఉండదు. దీని విషయంలో నేను ఏం హెల్ప్ చేయలేను.

డా|| వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—ఇప్పుడు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడం బాగానే ఉంది

శ్రీ ఎస్. వెంకటరత్నం:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. నిన్న ఈవిషయంపై చర్చ అయింది, మీరు తరువాత ప్రశ్నకు వెళ్లారు. ముఖ్యమంత్రిగారు సభ నుండి వెళ్లిపోయినా కూడా మీరు సభ్యులకు అవకాశమిచ్చారు. ఈ రోజంతా ఇదే చర్చ జరిగితే మిగతా బిజినెస్ చూడవద్దా?

మిస్టర్ స్పీకర్:- -మాట్లాడుతున్నారు కదా?

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—మాకు జ్యుడిషియల్ ఎంక్వయిరి మీద, నమ్మకం ఉంది. కాని ఆ సంఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులు అక్కడే ఉంటే, వారిభయానికైనా, ఎవరైన సాక్ష్యం చెప్పడానికి అవకాశం లేదు కాబట్టి వారిని అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేయనందుకు నేను ప్రొటెస్టు చేస్తున్నాను.

## MATTER UNDER RULE 329.

re: Payment of fixed price to the Sugar Cane Growers by **the Management of Sugar Factories and Khandasari Factories.**

**శ్రీ ఎమ్. ఓంకార్**:—అధ్యక్షా, ఇక్కడ నేను ఇచ్చిన సమస్యను కలగాపులగం చేశారు. నా సమస్యను, మరోసమస్యతో కలగాపులగం చేశారు. నేను ఇచ్చిన నోటీసు, మెమో నెం. 584/1981, 26 నవంబరు తేదీన వచ్చిన జి. వో. అమలుపరచడం లేదని, దానితో పాటు షుగర్‌కేన్‌కు నిర్ణయించిన ధర ఇవ్వలేదనే సమస్యఉంది. ప్రధానమైన విషయమేమిటంటే మెమో నెం. 584/1981, 26 నవంబరున మన రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా చెరకు ఉత్పత్తిదారులకు సహాయపడే నిమిత్తం కొన్ని చర్యలు తీసుకుంది. ఒకటి— 140 రూపాయల క్వింటాలు చెరకు ధరను 185

రూపాయల ధరకు పెంచారు. రెండవది — — షుగర్ కేన్ టాక్స్ పెంచి టన్నుకు ఆరు రూపాయలు రైతుకు ఇన్ సెన్ టివ్ ఇచ్చారు. 1981 82 సీజనుకు సంబంధించిన సమస్య ఇది. దీనిని గవర్నమెంటు ఫ్యాక్టరీలు, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు, అమలు జరిపాయి. ప్రయివేటు వాళ్ళు, ఖండసారీ ఫ్యాక్టరీలు దీనిని అమలుపరచలేదు. ఎందుకు ఇవ్వలేదు అన్న విషయాన్ని గతసారిగా శాసన సభలో ప్రస్తావన వచ్చినప్పుడు, మిల్లు యజమానులు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన రూ. 185/- ఇవ్వలేదు కాబట్టి రైతులకు ఇన్ సెన్ టివ్ ఇచ్చే సమస్య లేదు. ప్రభుత్వం నిర్ణయించిన రేటును ఎవరు అయితే ఒప్పుకున్నారో ఆ ఫ్యాక్టరీలకు సంబంధించిన రైతులకు మాత్రమే ఇన్ సెన్ టివ్ ఇస్తామని ప్రభుత్వం తెలియచేసింది. కాని ప్రభుత్వం నిర్ణయించిన రేటును ఫ్యాక్టరీ యజమానులు రైతులకు చెల్లించే ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానికే ఉంటుంది. ఆ రకంగా ఫ్యాక్టరీ యజమానులు ఇవ్వకపోతే వారిపై కఠినంగా చర్య తీసుకుని ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిదే. రైతును అనేకరకాలుగా దోచుకునే ఫ్యాక్టరీ యజమానులపై చర్య తీసుకోవడం వదిలిపెట్టి మీరు ఇచ్చే ఇన్సెంటివ్ కూడా ఇవ్వకుండా రైతుకు శిక్ష విధిస్తున్నారు, అది మంచిదికాదని చెప్పాం. ఆ రోజు అనేక విధాలుగా చెప్పాను. ప్రవేటు యజమానులతో ఆ నాటి ప్రభుత్వం కుమ్మక్కై రైతులను మోసం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఫార్ములా, భార్గవ ఫార్ములా అని ఒకటి ఉంది. 8.5 శాతం రికవరి పైగా వచ్చేటటువంటి దిగుబడి ఆధారంగా ధర పెంచ వలసి ఉంటుంది. ఆ రకంగా పెంచేటప్పుడు రు. 185 లు ఇచ్చే చెరకు ధరకు 8.5 శాతం రికవరీ మీద ఎక్కువగా వచ్చే దిగుబడి ఆధారంగా నిర్ణయించే రేటు రు. 213-29 లు అవుతుంది. ఈ సంవత్సరం ఇది అమలులోనికి రావాలి. ఇది ఇట్లా ఉండగా ఇన్సెంటీవ్ కు రు. 10 లు పెంచారు. ఈ సంవత్సరం ఒకవైపు మీరు నిర్ణయించిన రేటును అమలు చేసే మిల్లు యజమానుల క్రింద ఉన్న రైతాంగానికి మాత్రమే ఇస్తామని పాతపాటే పాడుతున్నారు. ప్రవేటు యజమానులు భార్గవా ఫార్ములా ప్రకారం రావలసిన రేటు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. మేము చెప్పేది ఏమిటంటే——ఒకటి, 1982–83 లో సీజనులో ప్రభుత్వం ప్రకటించిన రు. 6 ల ఇన్సెంటీవ్ రైతాంగానికి ఇవ్వండి. రెండు, రైతాంగానికి సరైన ధర ఇవ్వనందుకు మిల్లు యజమానులపై చర్య తీసుకోండి. మూడు, 8.5 శాతం రికవరీ పైన వచ్చే దానిని రు. 213—29 లు వరకు అందచేసేట్లు చూడండి. మీరు ఇచ్చే రు.10ల ఇన్సెంటీవ్ కూడా వారికి అందేట్లు చూడండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:—పోయిన సంవత్సరం సహకార చక్కెర ఫ్యాక్టరీలలోను మిగిలిన ప్రభుత్వ ఫ్యాక్టరీలలోను కేంద్ర ప్రభుత్వం చెరుకుకు రు. 130ల రేటు ఫిక్స్ చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఫ్యాక్టరీలకు రు. 195 లు, ఖండ సారి ఫ్యాక్టరీలకు రు. 185 లు ఫిక్స్ చేసారు. పోయిన సంవత్సరం అనుకున్న దాని కంటె ఎక్కువ ఉత్పత్తి వచ్చింది. మే, జూను నెలల వరకు క్రషింగ్ జరిగింది. ఖండసారి ఫ్యాక్టరీలకు పెద్ద ఫ్యాక్టరీలకు ఇవ్వవలసిన రెయింబర్స్‌మెంట్ కూడా ప్రభుత్వం ఇచ్చారు. రైతులకు డిస్ట్రెస్ రాకూడదని ఉద్దేశం. చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ వారు రు. 130 ల కంటె ఇవ్వలేమని అశక్తతను వ్యక్తపరిచారని పోయి

సమావేశంలో అనుకుంటాను ముఖ్య మంత్రిగారు చెప్పారు. రు. 130 ల రేటు ఇస్తే అది మీ మధ్య చెరకు ఉత్పత్తిదారుల మధ్య ఉండాలే కాని మేము చూసి చూడ నట్లు ఊరుకుంటాము అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తారా, చేయరా అనేది ప్రశ్న. ఖండసారిఫ్యాక్టరీలకు పోయిన సంవత్సరం కంటె తక్కువ రేట్లు ఇవ్వడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఫిక్స్ చేసిన రేట్లు ఖచ్చితంగా అమలుచేయడానికి ఏ విధమైన చర్య తీసుకుంటారు? అమలుచేయని ఫ్యాక్టరీలను టేకోవర్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూరు):—చెరకు ఉత్పత్తి దారులకు ఇచ్చే రేటు గురించి గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు విజయభాస్కరరెడ్డిగారు చెక్కర మిల్లులు వారు రు. 195 లు, సహకార మిల్లుల వారు రు. 115 లు, ఖండసారి ఫ్యాక్టరీ వారు రు. 185 లు చెల్లించాలని నిర్ణయించారు, ఈ రోజున నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారు 8.5 శాతం రికవరీ పైన ఉంటే రు. 226 లు రావలసి ఉండగా రు. 200 లు మాత్రమే ఇస్తున్నారు. సహకార మిల్లులవారు రు. 236 లు రావలసి ఉండగా రు. 200 ఇస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కలుగ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఎన్నికలయందు వాగ్దానం చేసారు. వారు అధికారంలోనికి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి మరింత దైన్యంగా తయారైనది. ఖండసారి ఫ్యాక్టరీల వారు ఈ రోజున రు. 185 ల కు బదులు రు. 159 లు మాత్రమే ఇస్తున్నాము. ఈ విధమైన పరిస్థితి కొనసాగితే రాబోయేకాలంలో గ్రామాలలో పరిశ్రమలు కుంటు పడడమే కాకుండా రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి వచ్చే ఇన్‌డైరక్ట్ టేక్సులు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ల):—రంగారెడ్డి జిల్లాలో వికారాబాదులోను శంకరపల్లిలోను ఖండసారి ఫ్యాక్టరీయజమానులు రైతులకు రు. 115 లు మాత్రమే ఇస్తున్నారు. సగం సీజన్ అయినది. చెరకు ఉత్పత్తిదారులకు గట్టిచర్యలు తీసుకుని నిర్ణయించినరేటు ఇప్పిస్తారా?

శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి (వికారాబాద్):—ఆచరణలో ప్రభుత్వం రైతుకు నిర్ణయించిన గిట్టుబాటు ధర లభ్యం కావడం లేదు. రైతులు ఎంత మొరపెట్టు కుంటున్నప్పటికి ప్రభుత్వఉద్యోగులు మిల్లు యజమానులతో చేరి రైతులకు అన్యాయం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు మిల్స్ ఉన్నాయి. జహీరాబాదు అసిస్టెంటు డైరక్టరు వారితో కలిసి రైతులకు అన్యాయం చేసి రు.113 లే ఇప్పిస్తున్నాడు. రసీదులు రు.146 లకు తీసుకుంటున్నారు. ఈ విషయం పై ప్రభుత్వం చర్య తీసు కోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, ప్రభుత్వ మెమో 544—ఎం.1—81/4 —26-11-1981 లో సూచించిన చెరకు ధర 1981-82 కాలానికి షుగరు ఫ్యాక్టరీలు కొనుగోలు చేసిన చెరకు పంటపై చెల్లించవలసి ఉంది. ఖండసారి ఫ్యాక్టరీలకు ఇది వర్తించదు. రాష్ట్ర ప్రభుత్వం ఖండసారి ఫ్యాక్టరీలకు సూచించిన చెరకుధర నియంత్రణ చట్ట రీత్యా అమలుచేయడానికి కాదు. కనుక చర్య తీసుకో

దానికి వీలు లేదు. 1982–83 వ సంవత్సరం క్రషింగ్ మధ్య కాలంలో ఉన్నాం. ఈ సంవత్సర కాలంలో ప్రవేటు చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం వారు ఖండసారి ఫ్యాక్టరీ యాజమాన్యం వారు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ధర చెల్లించుట లేదు. రాష్ట్రంలోని ఖండసారి యూనిట్లు చెరకు ధర టం. 108 లు చెల్లించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం సలహా ఇచ్చింది. వారు టం. 110 ల నుంచి టం.125 ల వరకు చెల్లించారు. చెరకు ఉత్పత్తిదారుల రక్షణకై రాష్ట్రప్రభుత్వం ఈ రత ప్రభుత్వం వారి అనుమతితో, చెరకు ధర ఉత్తర్వుల ప్రకారం కనీస ధర రూ. 130 నుంచి రూ. 150–10 ల వరకు నిర్ణయించబడింది.

ఈ కనిష్ట ధర నిర్ణయముపై కొన్ని ఖండసారి యూనిట్స్ హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేశాను. హైకోర్టువారు స్టే మంజూరు చేయలేదు. కాని రిట్ దరఖాస్తుపై విచారణ పూర్తి కాబడి తీర్పుకొరకు వేచి వున్నది. కోర్టు వారు స్టే మంజూరు చేయనందున రాష్ట్రములోని అన్ని ఖండసారి యూనిట్స్ ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ట ధర చెల్లించుటకు బద్ధులు కాబడి వున్నవి. రాష్ట్రములో అన్ని ఖండసారి ఫ్యాక్టరీలు చట్టబద్ధమైన చెరకు ధరను చెల్లించ డాన్ని చూడ వలసినదిగా జిల్లా కలెక్టర్లను, చక్కెరశాఖ డైరెక్టరును ఆదేశించడ మైనది. ఖండసారి యూనిటు చెరకు ధర పర్యవేక్షణాధికారాలు అందరిని చెరకు నియంత్రణ ఉత్తర్వుల క్రింద [illegible] యివ్వడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ట ధరను [illegible] ఫ్యాక్టరీలు 28–1–1983 వ తేది నుంచి చెల్లించుచున్నట్లు [illegible] డైరెక్టరు నివేదించారు. కనిష్ట ధర నిర్ణయించిన 28-1-83 తేది గెజట్ పత్రికలో ప్రకటించబడి ఆ తేదీ నుంచి అమలులోకి వచ్చినది. ఈ ప్రకటన విడుదల కాక ముందు కొన్ని ఖండసారి యూనిట్లు కనిష్ట ధర కంటే తక్కువ ధర చెల్లించి నట్లయితే అట్టివారిపై ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకొనుటకు వీలు లేదు. 28–1–83 తేది తరువాత ఏ ఖండసారి యూనిటు అయినా ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ట ధర కంటె తక్కువ ధర చెల్లించుచున్నయెడల అట్టివారిపై అత్యావసర వస్తువుల చట్టము క్రింద తగిన శిక్ష తీసుకొబడును.

శ్రీ ఎం. ఓంకార్: - వారిచ్చిన 584 నంబరు గల మెమోలో

**I will read out the condition No. 3, which is as follows:—**

**"The State Government would pass on to the Cane Growers through the Factories, an amount of Rs. 6 per M.T. as incentive cane price."**

ప్రైవేటు యాజమాన్యంచేత వారు నిర్ణయించిన ధరను యిప్పించే అంశము ఒక భాగము. దానికి దీనికి పోటి పెట్టి నప్పుడు. 8.5 పర్సెంటు రికవరీ పైన వచ్చేదానికి వారు నిర్ణయించిన ధర ఇచ్చేవిధంగాచేయడం ఒకటి. వారిస్తున్న ఇన్‌సెంటివ్ యివ్వ డానికి ఇది ఎందుకు అడ్డము వస్తున్నది? వారు అమలుచేస్తేనే యివ్వాలి అని ఏమీ లేదు. సహకారఫ్యాక్టరీలకు గవర్నమెంటు ఫ్యాక్టరీలకు ఇచ్చారు. ప్రైవేటు ఫ్యాక్టరీల

యాజమాన్యము యివ్వరు.గవర్నమెంటు ఈ బోనస్ ఇవ్వదు. ఈ విధంగా ప్రైవేట్ ఫ్యాక్టరీలకు కూడ అమలుచేయాలి. 29.1.83 వ తేదీన జారీ చేసిన రాజపత్రము మాకు అందించాలని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మారెడ్డి:—వికారాబాదు, శంకరంపల్లిలలో రూ.114లు ఇస్తున్నారు. కేసు ఏమైనా నమోదు చేశారా? లేకపోతే ఇప్పుడైనా చర్య తీసుకొంటారా? 28.1.83 ఉత్తర్వు తరువాత అయినా ప్రభుత్వం నిర్ణయించిన రేటు యిచ్చేటట్లు చూస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు: -ప్రభుత్వం నిర్ణయించిన ధర కనుక ఫ్యాక్టరీలు చెల్లించినట్లయితే రూ. 6/ లు ప్రభుత్వ ఇన్‌సెంటివ్ ఫ్యాక్టరీలద్వారా యివ్వడం జరిగింది కాని ఆ విధమైన ధర వారు యివ్వనపుడు అటువంటిది అమలు జరపనపుడు ప్రభుత్వం రూ. 6/లు ఇన్‌సెంటివ్ యిచ్చే విషయం రాదు. చెరకు ఉత్పత్తిదారుల విషయంలో ఏమైనా కష్టాలు, అవకతవకలు వుంటే తొలగించటానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్: - పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ప్రభుత్వం నిర్ణయించిన రేటు యిచ్చినవారికే రూ. 6/ల బోనస్ యిస్తామని మెమోలో వుందా? ఆ మెమోలో ఆ పదము వున్నదా?

శ్రీ ఎస్. టి. రామారావు:—మెమో 3 వ పాయింట్ చదువుతున్నాను.

"3. The State Government woud pass on to the Cane Growers through the Factories, an amount of Rs. 6 per M.T. as incentive cane price.

The detailed instructions are issued separately."

శ్రీ ఎం. ఓంకార్:—ఇన్‌సెంటివ్ ఫ్యాక్టరీలద్వారా రైతులకు ఇస్తారు కదా ఈ వైరుధ్యము ఏమిటో అర్థం కావడం లేదు.

శ్రీ ఎం. ఎం.జె. థామస్‌చౌదరి (డిచ్‌పల్లి):—షుగర్ ఫ్యాక్టరీలవారు ఈ రేటు వెంటనే పే చేయకుండా 14 రోజుల తరువాత పే చేస్తామంటున్నారు. నెల లోపల వారిదగ్గర వున్న షుగర్‌ని అమ్ముకొంటున్నారు. తరువాత కోర్టు చుట్టు తిరగాలి తప్ప వేరే ఉపయోగము వుండదు. వారు తయారుచేసిన చక్కెర బాకీలకు సరిపోయేది కలెక్టరు సమక్షము లో వుంచే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎస్. టి. రామారావు:—ఈ విషయం ఆలోచించి చర్య తీసుకొంటాము.

re: Non-payment of Sugar Cane Price to the Growers of Madhunagar Unit of Nizam Sugar Factory.

శ్రీ ఎం. బాగారెడ్డి: -అధ్యక్షా, గత సంవత్సరం 8.5 శాతం రికవరీ వున్న వాటికి చెరుకు ధర రూ. 185 లు నిర్ణయించారు. ఎక్కువ రికవరీ వచ్చే ఫ్యాక్టరీలకు ఎక్కువ ధర దొరికే అవకాశం ఏర్పాటు చేశారు. మధునగర్ యూనిట్‌లో రికవరీ ఎక్కువగా వుంది కాబట్టి రూ. 219.96 లు టన్ను షుగర్‌కేన్ ధర నిర్ణయం అయింది.

క్రషింగ్ నవంబరులో ప్రారంభమైనది. నవంబరు నుంచి జనవరి 10 వరకు క్రష్ చేసిన షుగర్‌కేన్‌కి ఇన్‌సెంటివ్ రూ 10/లు తగ్గించి మిగతాది రూ. 209 చొప్పున రైతులందరకు పేమెంటు చేయడం జరిగింది. 10 జనవరి ప్రారంభ్యత నుంచి ఆ తేదినుంచి ఈ రోజువరకు కేవలం రూ.146 చొప్పున పేమెంటు చేయడం జరిగింది. గత ఒక నెల నుంచి అసలు పేమెంటు జరగనే లేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ 1938 లో స్టార్ట్ అయింది. ఈ 45 సంవత్సరాలచరిత్రలో రైతులకుపేమెంటు చేయనిసందర్భము ఎప్పుడూ జరగలేదు. అది చాలానమ్మకంగా, క్రెడిటబుల్‌గానుండేచే ఫ్యాక్టరి. ఈరోజు రైతులు తెచ్చుకున్నఅప్పులు తీర్చుకో లేకబాధపడుతున్నపరిస్థితి ఏర్పడింది. వారికివ్వవలసిన తేదీ నుండి ప్రభుత్వ నిర్ణయ ప్రకారం 209 రూపాయలు చొప్పున చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అధ్యక్షా, మరో విషయం, ఆంధ్ర రాష్ట్రంలో షుగర్ ఇండస్ట్రీకి ఉజ్వలమైన భవిష్యత్తు వుంది. కాని ఈ రోజు వున్న దురదృష్టకరమైన పరిస్థితి ఏమిటంటే మామూలుగా పొయ్యిలో కాల్చే కట్టె విలువ టన్ను 400 రూపాయలు వుంటే ఖండసారి ఫ్యాక్టరీవారు చెరకు టన్ను వంద రూపాయలకు కొంటున్నారు. చెరకు కంటే ఫయిర్ వుడ్ ధర విలువ ఎక్కువ వుంది. మధునగర్ యూనిట్‌లో 2.7 లక్షల టన్నులు, రోజూ రెండువేల టన్నులు క్రష్ చేసే కెపాసిటి వుంది. దీనిలో మొత్తం 3.5 లక్షల టన్నులు క్రష్ చేయవచ్చు. ఆ సీజన్లో 60, 70 వేల టన్నుల చెరకు మిగిలిపోతోంది. మే, జూన్ నెలల్లో రికవరి 6 శాతంయి కంటే తగ్గిపోతుంది కనుక ఇండస్ట్రీకి లాస్ వస్తుందని ఆపుతారేమోనన్న భయం రైతులలో వుంది బావులలో నీరు లేక చెరకు ఎండిపోతోంది. కొన్నివేల ఎకరాలలో చెరకును కాల్చి వేయవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రైతులకు రెమ్యునరేషన్ లేకుండా పోతుందని మనవిచేస్తున్నాను. మహా షుగర్ సహాంచిన నిజాం షుగర్ ఫ్యాక్టరి వారు ఒక ఉత్తరువు జారి చేశారు. ...

కాని ... తున్నారు, ప్రోత్సహిస్తున్నారు. మీరు ఒక ఎకరంలో ప్లానిటేషన్ క్రాప్ అయితే 25 టన్నులు రటూన్ అయితే 20 టన్నులు మాత్రమే పండించాలి. అంతకంటే ఎక్కువ పండిస్తే అది మీ ఖర్మ, మీ అదృష్టం, మేము మాత్రం తీసుకోము, బెల్లం చేసుకోండి, ఖండసారికి ఇచ్చుకోండి కాని మేము మాత్రం 20, 25 టన్నులు మాత్రమే తీసుకుంటాము అన్నారు. ఇదే షుగర్ ఫ్యాక్టరి గత సంవత్సరం, అంతకు పూర్వం సంవత్సరాలలో కూడా రైతులు బెల్లం చేసు కుంటే ప్రాసిక్యూట్ చేసి జైళ్లకు పంపించి, ఖండసారి ఫ్యాక్టరీలను క్రషింగ్ లారీలను ఎటాచ్ చేసి కోర్టుల చుట్టూ త్రిప్పి ఇబ్బంది పెట్టారు. కాని ఈ రోజు పరిస్థితులు మారి నందువల్ల మేము 20, 25 టన్నులు మాత్రమే తీసుకుంటాము అని అనడం లాభం లేదు, ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురావాలనుకుంటున్నాను. గత సంవత్సరం నవంబరులో నేను మహారాష్ట్రలో కొన్ని ఫ్యాక్టరీలు చూశాను. అక్కడ ఏవరేజ్ రికవరి 12. 5 వుంది. మన వద్ద వున్న సాయిల్ నిపుణులు ఇక్కడ భూమి

బాగా లేదని, వాతావరణం బాగాలేదని, నీరు లేదని రికవరి రావడం లేదని చెబుతున్నారు. ఇదిశుద్ధ అబద్ధం. నేను సెప్టెంబరులో మహారాష్ట్ర వెళ్లివచ్చిన తరువాత డిటైల్డ్ రిపోర్టు ప్రభుత్వానికి యిచ్చాను. మహారాష్ట్రలో Harvesting and transportation is being done by the managements of sugar factories. 67 కోపరేటివ్ ఫ్యాక్టరీలు 11 ప్రైవేటు ఫ్యాక్టరీలు కూడా హార్వెస్టేషన్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఫ్యాక్టరీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. ఇక్కడ పది నెలలు అయినా, పదకొండు నెలలు అయినా పర్మిషన్ ఇచ్చాక సరిహారి. పూనాలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్ టెక్నాలజి డైరెక్టరుగా మన తెలుగువారు రామయ్యగారు వున్నారు. వారితో నేను మాట్లాడాను. రైతులతో చర్చించాను. మన రాష్ట్రంలో చెరుకుకు ఉజ్వల భవిష్యత్తు వుంది. ఇక్కడ చెరుకు కొరత లేదు నీటి కొరత లేదు. కావలసిన సౌకర్యాలు వున్నాయి. ఈ రాష్ట్రంలో షుగర్ ఇండస్ట్రి బాగు పడాలంటే హార్వెస్టేషన్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రైవేటు ఫ్యాక్టరీలు కాని, కోపరేటివ్ ఫ్యాక్టరీలు కాని, నిజాం షుగర్ ఫ్యాక్టరి కాని వారిచేతిలో పెట్టినట్లైతే ఎన్నో విధాలుగా బాగు పడుతాయని మనవిచేస్తున్నాను. నేను మరో విషయం కూడా మనవిచేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరిని ఎక్స్‌పాండ్ చేసి క్రషింగ్ కెపాసిటి పెంచాలి. దానిని పెద్ద యూనిట్‌గా చేస్తే సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేట, నారాయణఖేడ్ ప్రాంతాలలో వుండే చెరకు ఆ ఫ్యాక్టరీకి సప్లయ చేసే అవకాశం వుండటమే గాక లిమిటెడ్ పిరియడ్స్‌లో పర్సంటేజ్ ఆఫ్ రికవరి ఎక్కువ యిచ్చి ఎక్కువ క్రష్ చేసే అవకాశం వుంటుంది. దాని కెపాసిటి వేయి టన్నులు పెంచాలంటే కోటి రూపాయలు ఖర్చు అవుతుంది. 30, 40 లక్షలు రైతులు ప్రొవైడ్ చేస్తారు. మిగిలింది రిజర్వ్ బ్యాంక్ నుండి తెస్తారో, మరెక్కడ నుండి అయినా తెస్తారో ఆ డబ్బు తెచ్చి దానిని ఎక్స్‌పాండ్ చేయండి. క్రెడిట్ వర్తి వున్న ఫ్యాక్టరీ అది. దివాలా తీసేది కాదు. వచ్చే సంవత్సరానికైనా దాని కెపాసిటి పెంచి 3 వేల టన్నుల క్రషింగ్ కెపాసిటి కలుగచేస్తే అటు రైతులకు, ఇటు ప్రభుత్వానికి, ఫ్యాక్టరివారికి లాభదాయకంగా వుంటుంది. కనుక ఈ విషయాలు ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరి మధునగర్ యూనిట్‌లో భారత ప్రభుత్వం నియంత్రణ ఉత్తరువు క్రింద నిర్ణయించిన చెరకు ధర టన్ను ఒక్కంటికి 146 రూపాయిల 80 పైసలు కాగా రాష్ట్రప్రభుత్వం సూచించిన ధర టన్ను ఒక్కంటికి 218 రూపాయల 90 పైసలు. ఈ రెండు ధరల మధ్య వ్యత్యాసం 72 రూపాయిల 11 పైసలు. రాష్ట్రప్రభుత్వం సూచించిన ధర చెల్లించటానికిగాను నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సహకార ఫ్యాక్టరీలకు 847 లక్షల 35 వేల రూపాయలు రుణంగా ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో 380 లక్షల 67 వేల రూపాయిలు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి మంజూరు చేయబడింది. మరో కొంతధనం సహాయం విడుదల చేయటానికి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన చెరకు ధరను చెల్లించటానికి చక్కెర ఫ్యాక్టరీలకు, కండసారి యూనిట్లకు రుణం మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వారిని 55 కోట్ల రూపాయలు రుణం మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కోర్కె కేంద్ర ప్రభుత్వంవారి పరిశీలనలో వుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరివారికి సిండికేట్ బ్యాంక్

వారితో 16 కోట్ల రూపాయల వరకూ పరపతి సౌకర్యం వుంది. అది ఇదివరకే 18 కోట్లకు పెంచబడింది. ఇంకా ఈ పరపతిని 26 కోట్లకు పెంచటానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. ఒకసారి ఈ పరపతి పెంచినచో నిజాం షుగర్ ఫ్యాక్టరి వారు లోగడ మాదిరిగా వారమునకు ఒకసారి చెరకు ధరను చెల్లించగలరు. 14-2-1983 వరకు క్రష్ చేసిన చెరకు ధర చెల్లింపబడింది. 21-2-83 క్రష్ చేసిన చెరకు ధర 16-3-83 న చెల్లించటానికి ఏర్పాటు చేయబడింది. చెరకు ధర చెల్లించటానికి 1961 ఆంధ్రప్రదేశ్ చెరకు సరఫరా కొనుగోలు క్రమబద్ధీకరణ చట్టప్రకారం 14 రోజుల గడువులో చెల్లించవచ్చు. మధునగర్ యూనిట్ వారు 17-1-83 నాడు క్రష్ చేసిన చెరకుకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ధరను చెల్లించారు. తరువాత క్రష్ చేసిన చెరకు మాత్రం కేంద్రప్రభుత్వం వారు నిర్ణయించిన ధర చెల్లించబడుతుంది. 17-1-83 వ తేది తరువాత క్రష్ చేసిన చెరకుకు ప్రభుత్వ సహాయం అందిన వెంటనే ఫ్యాక్టరి వారు రాష్ట్రప్రభుత్వం సూచించిన ధరను రైతులకు చెల్లించునట్లు చేయబడును. మధు నగర్ యూనిట్ వారు 3 లక్షల 75 వేల టన్నుల చెరకు క్రష్ చేయటానికి ఒప్పందం కుదుర్చుకొని 13-3-83 నాటికి 2 లక్షల 57 వేల టన్నుల చెరకు క్రష్ చేశారు. మిగతా ఒక లక్ష 18 వేల టన్నుల చెరకు మే నెల
11.00 a.m. మధ్యలోగాని క్రషింగ్ పూర్తికాదు. రెండున్నర లక్షల టన్నుల కంటే ఆ ఫ్యాక్టరి ఎక్కువ క్రషింగ్ చేయలేదు. కనుక పైబడ్డ మొత్తం ఆబ్లిగేషనుగా అడమంటే కెపాసిటీని మించి చేయడం జరిగింది. ఇంకా ఎక్కువ క్రష్ చేయాలంటే ఆ ఫ్యాక్టరీకి శక్తికి మించిన పని అవుతుంది. ఒకవేళ చేసినా జూన్‌దాకా వెళ్లవలసివస్తే రైతులకు అంతవరకు గిట్టుబాటు ధర కాదని తెలుసు. అయినప్పటికీ ఈ పరిస్థితులలో ప్రభుత్వం వారు ఆ ఫ్యాక్టరీని ఏ మాత్రం వత్తిడి చేసే వీలు లేదని కూడ తెలియజేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—గౌరవ ముఖ్యమంత్రిగారు రేటు ఎంతవరకు చెల్లిస్తున్నారు, ఎప్పుడు చెల్లిస్తున్నారనేది చెప్పాలి. రెండవది, ఎక్స్‌పాన్షన్ గురించి అడిగాను. వచ్చే సంవత్సరానికైనా చేస్తారా? ఈ సంవత్సరం నుండి ప్రయత్నం చేస్తే వచ్చే సంవత్సరం ఎక్స్‌పాన్షన్ జరుగుతుంది. రైతుల అందరి చెరకు తీసుకుంటారా, అగ్రిమెంటు చేసిన వారి చెరకు మేము తీసుకుంటామంటే క్రింది నుండి ఎలా వ్రాసి పంపారో ముఖ్యమంత్రి గారు అదే చదువుతున్నారు. ఒక రైతుతో ఒక ఎకరమునకు అగ్రిమెంటు చేస్తే 20, 25 టన్నులు తీసుకుంటామంటున్నారు. రైతు కృషి చేసి 50 టన్నులు పండిస్తే ఆ రైతు గతి ఏమి కావాలి? ఎక్స్‌పాన్షన్ గురించి, రేటు గురించి, అగ్రిమెంటును టెక్నికల్‌గా లీగల్‌గా అబ్జర్వ్ చేయకుండా, రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు:—అనుకున్న ధర రైతులకు యిచ్చేట్లు చూడడం ప్రభుత్వంద్వారా జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఫ్యాక్టరి కెపాసిటి పెంచే విషయము అది అక్కడి వారి నిర్ణయం, ప్రభుత్వ విషయం కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—ప్రభుత్వ నిర్ణయం ఎట్లా కాదు? ఎన్. ఎస్. ఎఫ్ 100 పర్సంటు ప్రభుత్వ ఫ్యాక్టరీ, పబ్లిక్ సెక్టరులోనున్న ఫ్యాక్టరి, ప్రవేటు ఫ్యాక్టరీ, కాదు ప్రభుత్వ బాధ్యత వుంటుందని మనవి చేస్తున్నాను.

## re: Scarcity of Drinking Water in Twin Cities.

శ్రీ ఇంద్రసేనారెడ్డి:— అధ్యక్షా, హైదరాబాదు నగరంలో మంచినీటి సమస్య చాలా తీవ్రముగా వుంది. ఇక్కడ చాలా పాత సిస్టంలో డిస్ట్రిబ్యూషను నడుస్తున్నది. వాటరు కొరకు మంజీరా పథకం తీసుకువచ్చారు. అది ఆచరణలో కూడావుంది. కాని డిస్ట్రిబ్యూషను సిస్టం సక్రమంగాలేదు 15, 20 సంవత్సరాల క్రితం మలక్ పేటలో కేవలం 40 వేల జనాభా వుంటే కాలనీస్ ఎక్స్‌టెండు అయినందువల్ల ఈ రోజు 2 లక్షలకు పైగా జనాభా వుంది. ఆంధ్రకాలనీకి సంబంధించి ట్యాంకును 1956 లో కడితే ఆ ట్యాంక్ నుండి ఈ రోజు ఉన్న ఏరియాలకు [illegible] చేయడం వల్ల సరైన డిస్ట్రిబ్యూషన్ జరగడం లేదు [illegible] ప్రభుత్వం [illegible]లో 3 సంవత్సరాల క్రితము పెద్ద ట్యాంకును కట్టారు, ఆ ట్యాంకు పూర్తి అయి మూడు సంవత్సరాలు అయినా ఈరోజు వరకుదానిని వాడడం లేదు ఓపెన్ చేయడంలేదు. దానివల్ల జనం పెరిగినందున, కాలనీస్ పెరిగినందు, రోజు రాత్రి 12 గంటలు [illegible] గంటలు ప్రజలు నీటికొరకు వేచుకొని వుండటం వల్ల [illegible] చుక్క ఎప్పుడు పడుతుందా పట్టుకుందా మనే దృష్టిలో నిద్ర లేకుండా వుంటున్నారు. సిటిలో వుండే వారు మధ్యాహ్నం వుద్యోగాలకు పోయి వచ్చి తిరిగి రాత్రిళ్లు నైట్ డ్యూటి చేస్తున్నారు. ఇంట్లో గిందెల మోత బయటకు వెళ్లి నీరు పట్టుకుందామంటె బయట దోమల మోత. రాత్రిపూట నీళ్లు పట్టుకుందామని మేలుకొని వుంటే దోమలు వదిలపెట్టడం లేదు, ఆ ట్యాంక్ కట్టిన తరువాత ఈరోజు వరకు డిస్ట్రిబ్యూషను సిస్టం ఎందుకు లేదని చీఫ్ యింజనీర్‌ను ఎస్.ఇ. మిగతా వారిని కలసి వారిని ఆ ఏరియాలకు తీసుకువెళ్లి చూపెట్టిన తరువాత అడిగితే కూడ వారు ఏమంటారంటే, అక్కడ ట్యాంక్ కట్టినప్పటికి వాటరు లేదుఅని. వాటరు తీసుకురావడానికి సరైన పైప్స్ లేవు అంటున్నారు. పైప్స్ ఎప్పుడు వస్తాయి? ఈ ట్యాంక్ ఎందుకు కట్టారు? ఈ ఆలోచన అప్పుడు లేకుండెనా? ఈ రకంగా ఎందుకు జరిగింది? నేను ఎన్నిసార్లు డెలిగేషను తీసుకొని వెళ్లాను. కాలాడెరా కాలనీలో అసలు నీరు రావడం లేదు. మూడంతస్థుల నుండి క్రిందికి దిగి వచ్చి నీరు తీసుకు పోవలసి వస్తున్నది. ఆవిషయము రిప్రజంటు చేస్తే వచ్చే బోర్డు మీటింగులో పెడు తాము, 8 నెలల్లో పూర్తి చేస్తామని అప్పటి చైర్మన్‌గారు చెప్పారు కాని ఈ రోజువరకు ఏరకమైనటువంటి చర్య తీసుకోలేదు. అంతేగాదు. యింజనీర్లను కలిసినప్పుడు వాటరు తక్కువ వుందని చెబుతున్నారు. వాటరు తక్కువ వున్నప్పుడు మిగతా పార్ట్సులో ఎందుకు షార్టేజ్ లేదు? దేపలం, మలక్‌పేట్ దిల్‌సుఖ్‌నగరు ప్రాంతాల్లోనే ఎందుకుషార్టేజ్ వుందిఅని అడుగుతున్నాను. నేను రాత్రిళ్లు యింజనీర్లను పిలిపించి ఎక్కడైతేనల్లాలు రావ డం లేదో తీసుకువెళ్లి చూపించాను. మూడు నాలుగు నెలలు అయినా ఒక డ్రాప్ రాన టువంటి నల్లాలను చూపించాను. బస్తీలను చూపించాను, అయినా యింతవరకు ఏ మాత్రం చర్య తీసుకోలేదు. నేను మంత్రిగారిని కోరేది, మీరు మా ఏరియాకు రండి ఒక రోజు వుండండి తెలుస్తుంది. గడ్డి అన్నారంలో వున్న నల్లాలను విప్పి ఒక్క చుక్క నీరు అయినా తాగుతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. అది ఒకటేకాదు,

ఎక్కడైతే నల్లాలు వదులుతారో, పైసలు వున్నవారు దొంగతనంగా మోటార్లు పెట్టుకొని ఆ వున్నటువంటి నీటిని పూర్తిగా లాగివేస్తున్నారు. దానివల్ల బస్తీలోని బీద ప్రజలకు మిగతా వారికి నీరు రావడం లేదు. వారిని పట్టుకొని కోర్టులో పెట్టి నామినల్‌గా పనిష్ చేయడం కాదు. ఒక నెలవరకు వారికి నీటి సరఫరాను కట్ చేయమని చెప్పడం జరిగింది. అది రూలు కాదని చెబుతున్నారు. దాని మీద మంత్రిగారు ఒక స్టేటుమెంటు యివ్వాలని కోరుతున్నాను. స్లమ్ ఏరియాలో నీటి వాటరు ట్యాంక్స్ ద్వారా యివ్వండి అంటేకూడ యివ్వడం లేదు. గవర్నమెంటు ఆస్పత్రులలో ఒక చుక్క రావడం లేదు, ట్యాంక్స్‌ను ఎక్కడికైతే పంపిస్తారో అక్కడ ఆ ట్యాంక్స్‌కు సంబంధించిన డ్రైవర్సు మిగతా ఆఫీసర్సు ప్రజలను పైసలు యివ్వమని అడుగుతారు. పైసలు యివ్వకపోతే వారితో పంచాయతి పెట్టుకొని ట్యాంక్స్‌ను వాపసు తీసుకొని పోవడం జరుగుతున్నది. ఇన్‌ఫ్లూయెన్సు చేసేవారికే వాటరు యివ్వడం జరుగుతున్నది.

شری سلطان صلاح الدین اویسی - مسٹر اسپیکر صاحب - پانی کے لئے بہت تکلیف ہورہی ہے - خاص طور پر پرانے شہر میں آپ اندازہ کرسکتے ہیں کہ ۲۴ گھنٹوں کے اندر صرف ۱۵ منٹ کیلئے پانی دیا جارہا ہے - ۲۴ گھنٹوں میں صرف ۱۵ منٹ کی دیتے ہیں اس طرح سے رات میں بعض محلوں میں ۲ بجے پانی آتا ہے - خاص طور پر اولڈ سٹی میں بلکل پانی کی قلت ہے پورے شہر کے لئے آپ کم سے کم ۲۴ گھنٹوں میں ۲ گھنٹے پورے سٹی کے لئے دیا جائے - لیکن اولڈ سٹی کے لئے بلکل تعصب کا برتاؤ کیا جارہا ہے - آپ بتایئے یہ کونسا انصاف ہے منسٹروں کے گھروں کے اندر پودے ہیں انکو پانی دیا جارہا ہے گورنر کے گھر کے اندر بڑی بڑی لان ہیں وہاں پانی دیا جارہا ہے - میں سمجھتا ہوں کہ انسان کے بجائے اگر ان کے جگہ پودے ہوتا تو اچھا ہوتا یہ نہ انسانیت ہے پودوں کے لئے پانی مل سکتا ہے - لیکن انسان کو پینے کے لئے پانی نہیں ہے - پودوں کے لئے پانی کٹ کردیا جائے - اور یہ پانی اولڈ سٹی کو دیا جائے آپ دیکھیں سروس اسٹیشن میں گاڑیاں صاف کرنے کے لئے پانی مل سکتا ہے لیکن انسان کو پینے کے لئے پانی نہیں ہے وہاں کم سے کم بورویل کھودنے کیلئے کہا گیا پہلے فارم صاحب تھے وہ کررہے تھے اب انکے بعد نہیں آئے ہیں - بورویل بھی نہیں ہے کم سے کم جو پرانے باولیاں ہیں کم سے کم اسکو صاف کرکے پانی دیا جائے پانی کا انتظام نہیں ہے پہلے وہ ٹینکس لاتے تھے وہ بھی بند کردیئے گئے ہیں - آخیر انسان کو ایک دن پانی نہیں مل رہا ہے یہ انتہا سے زیادہ درندگی اور ظلم ہے جس کو پینے کیلئے پانی نہیں ہے - یہ لوگ انتہائی پریشان ہو کر ہر طرف دوڑتے رہتے ہیں آپ دیکھتے ہونگے انسان کی نیوو ہوئی ہے - لیکن اولڈ سٹی کے اندر جا کر دیکھیں تو آپکو وہاں

گھڑوں کی کیوو نظر آئیگی - لوگ گھڑے لیئے ٹھرے رہتے ہیں - صرف ۱۰ منٹ پانی ملتا ہے - تو آپ اندازہ کیجئے کہ ایک گھڑا ۱۰ منٹ میں کیسے بھرسکتا ہے - یہاں پر بیٹھ کر جواب دے رہے ہیں آپکے منسٹر - میں نہیں سمجھتا کہ آپ چاہتے ہیں واقعی کچھ کرنا تو آپ میرے ساتھ اولڈ سٹی چلیں اس پنکھے کے نیچے بیٹھ کر یہ بتلانا کہ سب کچھ ٹھیک ہے - میں نہیں سمجھتا کہ یہ ڈیما کرسی اندار کا جواب ہوگا کہ سب خیریت سے ہے - ایسا معلوم ہوتا ہے کہ واجد علی شاہ چل رہا ہے - اولڈ سٹی میں ابتک کچھ بھی نہیں کیا گیا - پانی نہیں پلاسکتے تو یہاں کے لوگ پانی پلانا بھی جانتے ہیں - کسی چیز کی حد ہوتی ہے - کب تک برداشت کرینگے کوئی فنڈ بھی الاٹ نہیں کیا گیا پینے کے لئے پانی نہیں گھروں میں نل نہیں سڑکوں پر لائیٹ نہیں اور کچھ بھی نہیں یہ کب تک برداشت ہوگا -

కుమారి కె. ప్రసూన (సనత్ నగర్) అధ్యక్షా, ఈ సంవత్సరం చాలా దురదృష్టం. ఋతుపవనాలు అనుకూలంగా లేకపోవడంవల్ల నీటి ఎద్దడి ఏర్పడింది. జంటనగరాలకు నీటిపరిమాణం తక్కువ అయింది. నా నియోజకవర్గంలోని సికింద్రాబాద్‌లో 60 లక్షల గాలన్లు ఇదివరకు వచ్చేది. ఇప్పుడు 40 లక్షల గాలన్లు వస్తున్నది. అదేవిధంగా సనత్‌నగర్‌లో కూడా 30% తగ్గిపోయింది. ఈనాడు జంటనగరాలలో నీటివసతి పుష్కలంగా లేక నీటిఎద్దడితో ప్రజలు బాధపడుతున్నారు. అందుచేత అందరికి సక్రమంగా నీరు సరఫరా చేయడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొంటున్నది. నీటిపరిమాణం ఎక్కువ చేయాలని అనేక బోర్లు వేయించడం జరిగింది. అవి సరిగా పనిచేయడం లేదు. నా నియోజక వర్గంలో 65 బోర్లు ఉన్నాయి. అందులో 60 పని చేయడం లేదు, 5 మాత్రమే పని చేస్తున్నాయి. వాటిని ఇప్పుడు బాగు చేయిస్తున్నారు. ఒక వైపున నీరు లేకుండా బాధపడుతున్నారు. నీరు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పట్టుకోవాలో తెలియని పరిస్థితి ఉంది. ప్రజలు ఆ విధంగా బాధ పడుతూ ఉంటే మంత్రులు నివశించే ప్రాంతాలలో, ధనవంతులు నివశించే ప్రాంతాలలో 24 గంటలు నీరు పుష్కలంగా ఇస్తున్నారు. పేద ప్రజలు నివశించేచోట అరగంట కూడా సరిగా నీరు ఇవ్వడం లేదు. అందుచేత ఏఏ ప్రాంతాలలో ఏఏ సమయాలలో నీరు ఇస్తారో ముందు తెలియజేస్తే ఆయా సమయాలలో ఆ ప్రాంత ప్రజలు నీరు పట్టు కొనడానికి అవకాశము ఉంటుంది. ఎక్కడైతే ఎక్కువ నీరు వాడుతున్నారో అక్కడ నీరు వదలడం తగ్గించి పొదుపు చేసేట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీగారు చెప్పినట్లు మంత్రుల భవనాలలోని ఉద్యానవనాలకు అయితే నీరు ఉంటుంది పేదవారికి అయితే నీరు ఉండదు. ఆ విధంగా కాకుండా ప్రజలందరికి సక్రమంగా నీరు ఇచ్చే పథకం చేబట్టాలని మనవిచేస్తున్నాను. దానికి మంత్రి గారు కావలసిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఈ వాటర్ డిస్ట్రిబ్యూషను సిస్టమును రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది. ఎంప్లాయీస్ ఉండే ఏరియాలలో అఫిషియల్సు ఉండే ఏరియాలలో ఇచ్చే టైమింగ్సు, ఇండస్ట్రియల్ ఏరియాలలో ఇచ్చే టైమింగ్సు వేరువేరుగా ఉండేట్లు చూడండి. వారి ఉపయోగ టైమింగ్సు వేరు వేరుగా ఉంటాయి. కనుక ఆ విధంగా రెగ్యులేట్ చేసి సరఫరా చేయవలసిన అవసరము ఉంది. ఇప్పుడు ఆ నీటి ఎద్దడి తీవ్రత ఏమిటో మంత్రిగారికి తెలియడం లేదు. ఒక నెల పోతే ఆ ఇబ్బంది ఏమిటో తెలుస్తుంది. [illegible] ఎన్. ఎస్. ఏ క్వార్టర్సుకు వాటర్ బాగా [illegible] [illegible] [illegible] లేదు. ప్రభుత్వం తీసుకునే చర్యలతోపాటు వాటర్ [illegible] రెగ్యులేట్ చేయాలి. ఆయా వర్గాలకు ఏఏ సమయంలో [illegible] [illegible] [illegible]. ఎంప్లాయీస్ ఎక్కువగా ఉన్న ఏరియాలలో 10 [illegible] 12 [illegible] కాదు. అది చూసుకొని చేయాలి. ఆ విధంగా రెగ్యులేట్ చేయాలని [illegible] చెప్తున్నాను.

شری محمد [illegible] اللہ خان ـ مسٹر اسپیکر صاحب ـ پانی کے مسئلہ میں سمجھتا ہوں میونسپل اڈمنسٹریشن منسٹر کے بجائے چیف منسٹر صاحب جواب دیں دونوں شہروں میں خاص [illegible] اولڈ سٹی [illegible] پانی کے تعلق سے آج ایک دن [illegible] ایک مرتبہ اور کبھی [illegible] ایک [illegible] میں ایک مرتبہ [illegible] آرہا ہے ـ [illegible] گیا ہے [illegible] فنڈ نہیں [illegible] ڈیمانڈ ہے اسپشل [illegible] ایک [illegible] کہ ابھی اویسی [illegible] نئے شہر [illegible] امتیاز برتا جارہا ہے ـ [illegible] اولڈ سٹی [illegible] خاص طور پر پرانے سہر میں ایک ہفتہ [illegible] ایک خطرہ نہیں جارہا ہے اگر فرض کریں کہ پانی کی قلت ہے پانی نہیں ہے بارش نہیں ہوئی ہے میں کہونگا کہ اسمیں کچھ ( Alter ate ) [illegible] بند و بست کریں ـ چیف منسٹر یہ تیقن دیں ڈرافٹ فنڈ سے بورویل [illegible] کے لئے ایک ایک حلقہ میں جو [illegible] کے نمائندے ہیں ایم ـ ایل ـ ایز ـ انکے حلقوں میں ۵۰ ـ ۰ ۰ ۵ نئے بورویل [illegible] جائیں ـ چیف منسٹر صاحب [illegible] ۶۰ ـ ۶۰ لاکھ روپیہ [illegible] اعلان [illegible] سمجھتا ہوں کہ گنڈی پیٹ اور حمایت ساگر میں پانی نہیں ہے ـ میں جانتا ہوں آپ اس کے تعلق سے اچھا انتظام کریں ـ سارے شہر میں پانی مساوی ملے ـ اس کے ساتھ ساتھ آپ کم سے کم ۶۰ ـ ۶۰ لاکھ روپیہ ڈرافٹ فنڈس سے ......

Sri Y. Ramakrishnudu:—The normal water supply for the twin cities is 78 Million Gallons per day out of which 16 m.g.d. is earmarked for industries.

Osman Sagar—28 m.g.d.

Himayat Sagar—22 m.g.d.

Manjira Water Supply I—16 m.g.d.

Manjira Water Supply Phase II—12 m.g.d.

Total—78 m.g.d.

Deducting 16 m.g.d. for industrial supply, there is 62 m.g.d. for domestic consumption. However, due to failure of monsoon during 1982, the inflow into Osmansagar and Himayatsagar has not been satisfactory. By the end of the monsoon period both the reservoirs have not reached the full reservoir levels. On account of low inflow there is scarcity in some localities. The areas of Malakpet, Gaddi Annaram and Dilsukhnagar, etc., referred to by the hon. Members are under the Himayatsagar system and are at the tail end. To maintain adequate supply for these areas the water level should be 1,758 ft. but it has reached a level of only 1,534 ft. necessitating a reduction of drawals from the system. Consequently scarcity is being felt. Due to rapid fall in the water level of the reservoir it has also become difficult to draw the required quantity by gravity. Steps are being taken by the Hyderabad Metropolitan Water and Sewerage Board to arrange for pumping of water from the reservoir into conduit in order to draw at least 15 to 18 m.g.d. from this source for the ensuing months The Metropolitan Board has also imposed a cut of 15 per cent on supply to industries from January, 1983. Steps have been taken by the Board to drill bores wherever feasible and also to repair the existing ones. An amount of Rs. 35 lakhs has been released under drought funds recently to take up schemes for augmenting the water supply in twin cities. Every effort is made to maintain adequate supply. However there is bound to be some scarcity in view of the very fact that the monsoon has failed.

శ్రీ ఇంద్రసేనారెడ్డి:— మేము అడిగిన దానికి జవాబు చెప్పకుండా వారు వారి డిపార్టుమెంటులో ఉండే ఫైలు చదివితే కాదండి. నీళ్లు తక్కువ ఉన్నాయి అన్నారు. ఒక్క సారి అయినా సరే సప్లయి చేస్తారా? కనీసం రోజుకి ఒక్క సారి అయినా సప్లయి చేసి టైమింగ్సు ప్రకారం నీళ్లు ఇచ్చేటట్లు చేస్తారా? ఎక్కడైతే బూస్టర్సు పెట్టి మిగతా వాళ్ళ నీళ్ళను ఎక్కడైతే దొంగతనంగా కొట్టి వేస్తున్నారో అక్కడ వారిమీద చర్యను తీసుకుంటారా? నీళ్లు ఎక్కని చోట టాంకర్సు ద్వారా రెగ్యులర్‌గా నీరు సప్లయి చేస్తారా? మంత్రిగారు స్నానం చేసి వచ్చారో లేదో గాని నేను స్నానం చేసి రాలేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:—కాని ఇప్పుడు నీరు లేదు. అంతా చెప్పారు గాని ఇప్పుడు ఆల్టర్‌నేటు ఏమి ఉన్నది? ఫండ్సు లేవు అని మన ఇంజనీర్లు చెబుతున్నారు. చీఫ్ మినిష్టరుగారిని అడుగుతున్నాను. డ్రాటు ఫండు

నుంచి రు. 50, 60 లక్షలు ఇచ్చి జంట నగరాలకు త్రాగే నీరు ఇప్పించాలి. నీరు లేక బీద జనం బాధ పడుతున్నారు. బోరు వెల్సు వేయించి నీరు ఇప్పిస్తామని చీఫ్ మినిష్టరుగారు వాగ్దానం చేయాలి.

سری سلطان صلاح الدین اویسی - چیف منسٹر کوہی بیان دیں اس تعلق سے پانی ۲ - ۲ دن کی نلوں میں نہیں آرہا ہے آخر آپ کیا کر رہے ہیں کم سے کم ایک ایک سو ایک ایک حلقے میں بورویل لگائیں - آخر کچھ تو ہو - آپ نے نئے بچوں کو منسٹر بنا دیے اور مسئلہ کرکے بیٹھا دیئے ہیں ہم لوگ یہ برداشت نہیں کرتے آپ بیٹھے کے لئے ... نہیں ہے -

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు త్రాగే నీటి విషయంలో అడుగుతున్నారు. ఆ మంత్రిగారు సమాధానం చెబుతున్నప్పటికి ముఖ్యమంత్రిగా వారు నన్ను ఉద్దేశించారు కాబట్టి వారికి సమాధానం చెప్పడం ప్రభుత్వం తరుపున నాధర్మం అని చెప్పి తెలుస్తున్నాను. ఈనాడు ముఖ్యమైన సమస్య మంచి నీటి సమస్య. మీ యొక్క ఏరియాస్‌లో ఉన్నటువంటి కష్టసుఖాలు మీ రందరు చెప్పారు. దానిని నోటు చేసుకోవలసిందిగా నేను కోరడం జరిగింది. ఈ విషయంలో సంపూర్ణమైన ప్రయత్నం జరుగుతోంది. ప్రతి వారికి ప్రతి ప్రాంతానికి మంచి నీరు అందరికి ఇవ్వాలనిచెప్పి అవసరమైన చోట బోరు వెల్సు వేయించాలని రాష్ట్రవ్యాపితంగా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. హైదరాబాదు పాత బస్తీలో ఎంతో డెవలప్‌మెంటు జరగవలసి ఉంది. గౌరవనీయులైన సభ్యులకు ఇదివరకే నేను మనవి చేశాను. నేను వారికి హామీ ఇవ్వడం కూడా జరిగింది. ఏ మాత్రం విస్మరించ కుండా పరిపూర్ణమైనటువంటి కృషి జరుగుతుందని ఏ ఏరియా ఏ పైపులో నీరు వస్తుందో అధికారులతో చర్చలు జరిపిన తరువాత నెల్లడించడం జరుగుతుంది. ఏ విధంగా అయినా సరే త్రాగడానికి మంచి నీరు ఇవ్వడానికి ప్రభుత్వ పరంగా కృషి జరుపుతామని గౌరవనీయులైన సభ్యులందరికి హామీ ఇస్తున్నాను.

## STATEMENT BY THE CHIEF MINISTER.

re: Food grains policy in the State.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, ఈ నాటి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానం మిల్లర్లకే అనుకూలంగా ఉందని, ఫలితంగా ధాన్యం ధర తగ్గి రైతు నంగిపోతున్నాడని, బియ్యం ధర పెరిగిపోతున్నందువల్ల వినియోగదారుని వేధిస్తోందని, పరిస్థితి ఇలా ఉన్నా దొంగ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం లేదని కొన్ని వర్గాలు వారు పదే పదే ఆరోపిస్తున్నారు. అందుకే ఈ విషయాన్నంతా సమగ్రంగా పరిశీలించి వివరాలను సభవారిముందుంచుతున్నాను.

1982–83 వ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లకు 1 : 1 లెవీ సూత్రాన్ని సర్దుబాటు చేసింది. దీని ప్రకారం మిల్లర్లు భారత ఆహార సంస్థకి ఒక క్వింటాలు బియ్యం లెవీగా ఇస్తే మరొక క్వింటాలును యధేచ్ఛగా స్వేచ్ఛామార్కెట్‌లో అమ్ముకోవచ్చు. అయితే ఈ యధేచ్ఛగా అమ్మే మొత్తంలో సగాన్ని మన రాష్ట్రం లోనే విక్రయించవలసి ఉంటుంది. మిగతా సగాన్ని మాత్రమే ఇతర రాష్ట్రాలకు తరలించుకోవచ్చు. ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయాలి. భారత ఆహార సంస్థకు లెవీ ఇవ్వగా మిగిలిన ధాన్యంలో సగ భాగాన్ని రాష్ట్రంలోని స్వేచ్ఛా మార్కెట్‌లో విధిగా అమ్మాలన్న నిబంధన 1981–82 సంవత్సరంలో లేదు. అంతేకాదు. కొన్ని జిల్లాలలో రబీ పంట కాలంలో తమకు నిర్ణయించబడిన లెవీ కోటాను పూర్తి చేసిన మిల్లర్లకు అంతకు మూడు రెట్లు బియ్యం యధేచ్ఛగా ఎక్కడైనా అమ్ముకోడానికి కూడా అప్పటి ప్రభుత్వం అనుమతించింది.

అందువల్ల 1981–82 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అనుసరించిన ఆహార విధానం కంటే 1982–83 లో మా ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానం కట్టుదిట్టమైనదన్న విషయం దీనివల్ల సుస్పష్టం. మరో ముఖ్యమైన విషయం, లెవి ఇవ్వగా మిగిలిన బియ్యంలో సగాన్ని రాష్ట్రంలో విక్రయించాలన్న నిబంధనను పరిస్థితులకు అనుగుణంగా అమలు జరపడం ద్వారా స్వేచ్ఛా మార్కెట్‌లో బియ్యం ధరను అదుపు చేయడం మాత్రమే గాక ధాన్యం ధర తగ్గకుండా చూడడం సాధ్యం అవుతుందని కూడా మనవి చేస్తున్నాను.

1982–83 ఖరీఫ్ ఆహార విధానాన్ని గట్టిగా అమలు జరపడం ఎటువంటి సత్ఫలితాలనిచ్చిందో వివరిస్తాను. 1981–82 సంవత్సరంలో పంట పుష్కలంగా పండింది. అయినా ఆ ఏడాది బియ్యం సేకరణ 7 లక్షల 17వేల టన్నులు మాత్రమే జరిగింది. ఈ ఏడాది అనావృష్టి తీవ్రతతో పంట దిగుబడి బాగా తగ్గింది. అయినా ఇప్పటికే 8 లక్షల 87 వేల టన్నులు బియ్యాన్ని ప్రభుత్వం సేకరించింది.

మార్చి ఆఖరుకు మొత్తం 10 లక్షల టన్నులు సేకరించగలమని మా నమ్మకం. ఇంతటి సేకరణ మున్నెన్నడూ జరుగలేదు. మరి మా ఆహార విధానం 11-30 a.m.
మిల్లర్లకు అనుకూలమైనదన్న ఆరోపణ ఏ ఉద్దేశాలతో కూడుకున్నదో తెలియడం లేదు.

రబీ పంట సేకరణ ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఆరంభమవుతుంది. దీని క్రింద కనీసం 5 లక్షల టన్నుల బియ్యం సేకరించగలమని ప్రభుత్వం ఆశిస్తున్నది. 1981–82లో ఈ సేకరణ 3 లక్షల 62వేల టన్నులు మాత్రమే. అంటే 1981–82 కంటే ఇది ఒకటిన్నర రెట్లు ఎక్కువన్నమాట. దీనితో ఈ ఏడాది పంట కాలంలో మొత్తం బియ్యం సేకరణ 15 లక్షల టన్నులకు వీలుంటుంది. ఈ లక్ష్యాన్ని తప్పక సాధించి తీరుతామన్న పరిపూర్ణమైన విశ్వాసం ప్రభుత్వానికి వున్నది.

చౌకదుకాణాల ద్వారా వినియోగదారులకు అందించడానికి భారత ప్రభుత్వం నుంచి తగినంత ఎక్కువ బియ్యాన్ని రాబట్టాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం బియ్యం సేకరణ లక్ష్యాన్ని గరిష్ట స్థాయిలో నిర్ణయించింది. ఈ అధిక సేకరణ వల్ల ప్రభుత్వం రాష్ట్రంలో మిల్లర్ల వద్దవున్న లెవీయేతర బియ్యం రవాణాను కూడా క్రమబద్ధం చేయగలుగుతుంది. దీని వల్ల స్వేచ్ఛ మార్కెట్‌లో బియ్యం ధరను స్థిరపరచగలం.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి పేద వర్గాలకు ఎక్కువ మొత్తంలో బియ్యాన్ని అందించదలచినది రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక. అందుకే ఆదాయ ప్రాతిపదికగా కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి తెల్ల కార్డులు పంపిణీ చేయాలన్న కార్యక్రమం చేపట్టాం. మార్చి 27నాటికి ఇది పూర్తవుతుందని భావిస్తున్నాం. అప్పటికి సరైన వివరాలు కూడా అందుతాయి. ఈ పేద వర్గాలకు నెలకు 25 కిలోల బియ్యం చొప్పున సరఫరా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీని క్రింద ప్రభుత్వ పంపిణీ సంస్థ ద్వారా ఏటా 10 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయం. అందుకోసం కేంద్రానికి నచ్చజెప్పి మున్నెన్నడూ లేనంత బియ్యాన్ని మన రాష్ట్రానికి కేటాయింప చేయించగలిగాం. ఈ ఏడాది మన రాష్ట్రానికి పది లక్షల టన్నుల బియ్యం కేటాయిస్తామని కేంద్రం చెప్పింది. 1981-82వ సంవత్సరంలో కేంద్రం మనకు కేటాయించిన మొత్తం బియ్యం 4 లక్షల 11 వేల టన్నులు మాత్రమే. 1982లో జనవరి నుంచి ఏప్రిల్ వరకు కేంద్రం మన రాష్ట్రానికి విడుదల చేసిన బియ్యం ప్రతినెల 35 వేల టన్నుల చొప్పున వుండగా ఈ ఏడాది జనవరిలో 75 వేల టన్నులు, ఫిబ్రవరిలో 45 వేల టన్నులు విడుదల చేసింది. మార్చి, ఏప్రిల్‌లో 73 వేల టన్నుల చొప్పున విడుదల చేస్తున్నది. రానున్న కొద్ది నెలల్లో యిది 90 నుంచి 95 వేల వరకు పెరుగుతుందని భావిస్తున్నాం.

పేదవారికోసం ఒక వంక ఇంత చేస్తూనే మరో వంక ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు అధిక మొత్తం బియ్యం లభింపచేయడం వల్ల ధాన్యం ధర తగ్గకుండా ఆహార విధానం సమతులంగా వుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. దాదాపు అన్ని జిల్లాలలోను రైతుకు లభిస్తున్న ధాన్యం ధరలు భారత ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా ఎక్కువగా వుండటమే యిందుకు నిదర్శనం. భారత ప్రభుత్వం సాధారణ ధాన్యం ధర క్వింటాలుకు 122 రూపాయలు, మేలిరకం ధాన్యం ధర క్వింటాలుకు 126 రూపాయలుగాను, అత్యంత మేలిరకం ధాన్యం ధర క్వింటాలుకు 130 రూపాయలు గాను నిర్ణయించింది. అయితే దాదాపు అన్ని జిల్లాలలోను రైతుకు లభిస్తున్న ధాన్యం ధర క్వింటాలుకు 140 రూపాయలపైనే వున్నదని కలెక్టర్ల ద్వారా అందిన సమాచారం వల్ల తెలిసింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం ధరలు సంతృప్తికరంగా వున్నాయని కూడా విదితమవుతుంది 1982లో ధాన్యం ధరలు క్వింటాలుకు పశ్చిమ గోదావరిలో రు. 140, కృష్ణాలో 143, నిజామాబాదులో 138, కర్నూలులో 145, ప్రకాశంలో 138 రూపాయలు వుండగా

1983లో పశ్చిమ గోదావరిలో 141, కృష్ణాలో 145, నిజామాబాదులో 157, కర్నూలులో 155, ప్రకాశంలో 143 రూపాయలున్నాయి. ఈ ధరలను ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి వుంటున్నది. ఈ విషయంలో ప్రస్తుతం ఎట్టి ఆందోళనకు ఆస్కారం లేదని కూడా భావిస్తున్నది. ఒకవేళ ఏ కారణాలవల్లనైనా ధాన్యం ధరలు తగ్గుముఖం పడితే ఆ తగ్గుదలను అరికట్టి రైతును కాపాడటానికి సకల చర్యలు గైకొనగలమని ప్రభుత్వం యొక్క దృఢ విశ్వాసం.

పేదలకు బియ్యం సరఫరాను పెంచినప్పటికీ స్వేచ్ఛా మార్కెట్‌లో బియ్యం ధరను అదుపు చేయాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే లెవీఏతర బియ్యంలో సగభాగాన్నే రాష్ట్ర వెలుపలకు తీసుకొని పోవచ్చునని మిల్లర్లకు చెప్పింది. దీని వల్ల రాష్ట్రంలో ఎక్కడైనా బియ్యం ధరలు ఎక్కువగా వుంటే అక్కడకు తగినంత బియ్యాన్ని తరలించడానికి వీలుంటుంది. ఖరీఫ్ ధాన్యం నుంచి తీసిన బియ్యం ధర సగటున క్వింటాలుకు 230 నుంచి 240 రూపాయల వరకు వున్నదని ప్రభుత్వానికి సమాచారం అందింది. ఈ ధరను ప్రభుత్వం ఎప్పటికప్పుడు కని పెట్టి వుండి పెరుగకుండా చూస్తుంది.

వీటన్నింటితోపాటు దొంగ రవాణా, దొంగనిల్వలను అరికట్టి స్వార్థపరశక్తుల ఆటలు కట్టించే చర్యలను కూడా ప్రభుత్వం ఉధృతం చేసింది. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో 116 చెక్ పోస్టులున్నాయి. ఇవి గాక దొంగరవాణాను అరికట్టేందుకు రాష్ట్ర సరిహద్దులలో సంచార దళాలను కలెక్టర్లు నిర్వహిస్తున్నారు. నిఘా విభాగం చర్యలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించాం. గత ఏడాది, ఈ ఏడాది నిఘా విభాగం పట్టుకున్న నిత్యావసర వస్తువులు మున్నగు వాటి విలువ ఈ విధంగా ఉంది. 1982 జనవరి ఒకటవ తేదీ నుంచి మార్చి 15 వరకు పట్టుకున్న వాటి విలువ 97 లక్షల రూపాయలు. 1983 జనవరి ఒకటవ తేదీ నుండి మార్చి 13 వరకు పట్టుకున్న వాటి విలువ 187 లక్షల రూపాయలు. ప్రభుత్వం ఎంతటి శ్రద్ధ ఈ వ్యవహారంలో పని చేస్తున్నదో తెలియ జెప్పటానికి ఇంతకన్నా ఏం నిదర్శనం కావాలి?

కనుక దాళ్వా గిట్టుబాటు ధర లభించదేమోనని రైతు సోదరులు ఆందోళన చెందనవసరం యెంత మాత్రం లేదని మనవిచేస్తున్నాను. ధాన్యం పండించి దేశాని కింత కూడు పెట్టే రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం. పేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకు సరఫరా చేసిన కూడా ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర లభింప చేస్తుందని మరోసారి నేను హామీ ఇస్తున్నాను.

ప్రభుత్వం ఉద్దేశించిన ఈ ధరలు కొనుగోలుదారుల నుంచి రైతులకు లభించకపోతే రైతు సోదరులు నిరాశపడి అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తప్పకుండా గైకొంటుందని, తగిన కట్టుదిట్టాలు చేస్తుందని తెలియ జేస్తున్నాను.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం. ఇది రైతును రక్షించే రాజ్యం. అన్నదాత ఆనందంగా వుండాలన్న ధ్యేయంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను.

(At this stage some Members rose to seek clarifications.)

Mr. Speaker:—It is a statement made under rule 323. The Members might seek clarifications by giving notice. Not now.

Sri S. Jaipal Reddy:—Sir, when the Chief Minister is allowed to make such a lengthy statement, we should also be allowed to seek clarifications.

Mr. Speaker:—I am sorry. Not now, please.

Sri M. Venkaiah Naidu:—Sir, myself, Sri Jaipal Reddy, Sri P. Ramachandra Reddy and Sri Janga Reddy and some other Legislators sent our notice under rule 329 regarding fall in paddy price, movement of paddy to Madras, issue of permits to ryots.

మరి 329 క్రింద అదే సబ్జెక్ట్ మీద మేము కూడా యిచ్చి ఉంటే మా నోటీసును పరిగణనలోకి తీసుకోకుండా, ఆ నోటీసుకు సమాధానం చెప్పవలసిన అవసరం లేకుండా ముఖ్యమంత్రిగారిని 323 క్రింద స్టేట్మెంటు చేయనిచ్చినారు కాబట్టి క్లారిఫికేషన్ అడగడానికి వీలులేదని చెప్పడం, యిదేమిటో అర్థం కాకుండా ఉంది.

మిస్టర్ స్పీకర్: మీరెప్పుడు యిచ్చినారు.

Sri M. Venkaiah Naidu:—We have given it yesterday.

Mr. Speaker:—It did not reach me so far.

Sri M. Venkaiah Naidu:—Sir, we have given it directly to the Secretary here.

మిస్టర్ స్పీకర్:— సరే, రేపు వస్తుందిలెండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— దీనిమీద రేపు చర్చ జరిపిస్తారా?

మిస్టర్ స్పీకర్:— చూద్దాము. I will go through the notice. మీ నోటీసుకు దీనికి సంబంధం లేదు. He wanted to make a statement, and he made a statement.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— మేము యిచ్చిన నోటీసు గురించియే వారి సమాధానం.

మిస్టర్ స్పీకర్:— నాకు తెలియదు. మీ నోటీసు నేను చూడలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— అంటే యికమీదట నోటీసులన్నీ స్పీకరుకు పర్సనల్‌గా యిమ్మంటారా?

మిస్టర్ స్పీకర్:— అవసరంలేదు. అది నా దగ్గరకు రాలేదు. వస్తే చూస్తాను.

Sri M. Venkaiahnaidu:- Sir, it is the duty of the office. ముఖ్యమంత్రిగారికి స్టేట్‌మెంట్ చేయడానికి హక్కు ఉంది. నేను కాదనడంలేదు.

If similar matter has been pending before the Legislature, if somebody has given notice to that effect,

ఆ నోటీసును డిస్‌పోజు చేస్తూనే ఈ స్టేట్‌మెంటు......

Mr. Speaker:- No.

Sri M. Venkaiahnaidu:- That is the practice in the House. మేము నోటీసు యిచ్చి ఉంటే ప్రతి మంత్రి మా నోటీసుకు మరల పర్మిషన్ తీసుకొని స్టేట్‌మెంటు యివ్వదలచుకున్నాను...

మిస్టర్ స్పీకర్:— ఇది అట్లా జరగలేదు. వారేదో స్టేట్‌మెంట్ చేస్తామని చేసినారు. మీ నోటీను చూసి యేమి చేయాలో చూస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— వారి పాలసీ మీద నిర్ణయం చేసినారు. ఆ పాలసీ నిర్ణయం మీద మాకు వచ్చే అనుమానాలయినా తీర్చుకునే అవకాశం యివ్వాలి కదా.

మిస్టర్ స్పీకర్:— మీకు ఈ స్టేట్‌మెంటు మీద క్లారిఫికేషన్ కావలసి వస్తే నోటీసు యివ్వండి. Not soon.

రూలు చూడండి. స్టేట్‌మెంటు యిచ్చిన తర్వాత దానిపైన డిస్కషన్ కాని ప్రశ్నలు కాని ఉండకూడదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— తమరు రూలు చూడమన్నారు. రూలు ప్రకారం 329 క్రింద ముందు ప్రిసిడెంటు కూడా ఉంది. చూడండి.

మిస్టర్ స్పీకర్:— చూస్తాను. నిన్నటి వరకు నాకు రాలేదు. I will verify from the office.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక సుదీర్ఘమైన ప్రకటన చేశారు. ఆ సుదీర్ఘమైన ప్రకటనలో కూడా క్రొత్త విషయం యేమీ లేదు. అది విధాన నిర్ణయం. క్రొత్తగా తీసుకున్నది కాదు. ప్రకటించింది

కాదు. వారి విధాన నిర్ణయ ప్రకటనలకు యింతకు ముందు జరిగినవి మేమందరం చేసిన వ్యాఖ్యలకు బదులుగా చేసినారు. తర్వాత మా ప్రశ్నలకు సమాధానం ఆ ప్రకటనలో రాలేదు.

మిస్టర్ స్పీకర్:— అందులో ఏది స్పష్టంగా లేదో నోటీసు యివ్వండి. I will consider.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:— మా నోటీసు సబ్‌మిట్ చేయండి.

మిస్టర్ స్పీకర్:— ఉంటే చూస్తాను. లేకపోతే తర్వాత చూద్దాము.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:— రెవెన్యూ మినిస్టరుగారికి ఎడ్రస్ చేసినాము. But, let the Chief Minister reply. ఎందుచేతనంటే యిప్పుడు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు చేసినారు. కనుక Revenue Minister may not be so competent to answer all our questions.

మిస్టర్ స్పీకర్:— మీ నోటీసు చూసిన తర్వాత డిసైడ్ చేస్తాను.

## CALLING ATTENTION MATTER.

re: Rape of minor girl by miscreants on 4th March 1983 at Musapet, Kukatpally Gram Panchayat, Ranga Reddy District.

శ్రీ ఎన్.టి.రామారావు:—మైనరు బాలిక అయిన కృపమ్మ శ్రీ యేసోబు గారి కుమార్తె వయస్సు దాదాపు 12 సంవత్సరాలు. క్రైస్తవ మతస్థురాలు. ఆమె తాత్కాలికంగా తన సోదరి శ్రీమతి దానమ్మ వద్ద వుంటున్నది. శ్రీమతి దానమ్మ శ్రీ ఇసాక్ గారి భార్య. వారు మూసాపేటలో నివసిస్తున్నారు. 4–3–1983 తేదీన సాయంత్రం 6–30 గంటల ప్రాంతంలో కృపమ్మ కాలకృత్యాలు తీర్చుకునే నిమిత్తం బయటికి వెళ్లినపుడు, ముగ్గురు యువకులు ఆమెను పట్టుకుని పొలాల్లోకి లాక్కుపోయారు. వారిలో ఒకడు ఆమెను బలవంతంగా పట్టుకొనగా మిగిలిన యిద్దరు ఆమెను మానభంగం చేశారు. వీరు ముగ్గురు మూసాపేట గ్రామస్థులే. వారి పేర్లు (1) శ్రీ ఇ. మల్లయ్య కుమారుడు నరసింహా, వయస్సు 23 సంవత్సరాలు. (2) శ్రీ డి. బాలప్ప కుమారుడు దేవేందర్, వయస్సు 23 సంవత్సరాలు. (3) శ్రీ ఇ. రామయ్య కుమారుడు నరసింహా 25 సంవత్సరాలు. షాక్‌తిన్న పరిస్థితిలో బాధితురాలు బాధతో సహాయంకోసం ఆర్తనాదం చేసుకుంటు తన ఇంటివైపు పరుగెత్తడం ప్రారంభించింది. తన ఇంటికి చేరిన మీదట ఘోరానికి బలిఅయిన బాలిక ఆ సంఘటనను గురించి తన సోదరి శ్రీమతి దానమ్మకు ఫిర్యాదు చేసింది. శ్రీమతి దానమ్మకు ఆ వూరు కొత్త కావడంతో

ర్వమ్మ, అనసూయమ్మఅనే ఇద్దరు ఇతర స్త్రీల సహాయంతో కృపమ్మను శ్రీ పండరిఅనే స్థానిక ప్రైవేటు డాక్టరు వద్దకు తీసుకువెళ్ళింది. వారు, కృపమ్మకు జరిగిన అఘాయిత్యాన్ని గురించి కూడ ఆయనకు తెలియజెప్పారు. ఈ విషయాన్ని పోలీసులకు రిపోర్టు చేయవలసిందని ఆయన సలహా యిచ్చారు. శ్రీమతి దానమ్మ అదే రాత్రి భర్త ఇంటికి రాగానే ఈ సంఘటన గురించి చెప్పింది. శ్రీ ఇసాక్‌గారు 5–3–1983న రాత్రి 8–45 గంటలప్పుడు సనత్‌నగర్ పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదు ఇచ్చారు.

ఫిర్యాదును అందుకున్న మీదట, సనత్‌నగర్ సబు ఇనస్పెక్టర్‌గారు భారత శిక్షాస్మృతి 376వ విభాగం క్రింద 35/83వ నేరంగా ఒక కేసును రిజిష్టరు చేసుకుని, వెంటనే ఆయన దర్యాప్తు చేపట్టారు. 5–3–1983వ తేదీననే బాధితురాలిని వైద్య పరీక్ష,చికిత్సలకోసం గాంధి ఆసుపత్రికి పంపారు. ఆ బాలిక పొత్తి కడుపులో నొప్పిగా వుందని మరోసారి ఫిర్యాదుచేసినప్పుడు, నిపుణులు పరీక్షించి, చికిత్సచేసే నిమిత్తం ఆమెను 7–3–1983న గాంధీవైద్య కళాశాల ఫోరెన్సిక్ వైద్య ప్రొఫెసర్ గారి వద్దకు తిరిగి పంపారు. ఆమెను గాంధీ ఆసుపత్రికి రేడియోగ్రఫీ నిమిత్తం పంపారు. ఈరీతిగా దురంతానికి గురైన ఆ బాలికకు సాధ్యమైన అన్ని రకాల నిపుణుల వైద్య చికిత్సను అందజేశారు.

మూసాపేట గ్రామానికి చెందిన నిందితులు అందరూ పరారీలో ఉన్నారు. వారందరిని అదుపులోనికి తీసుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. వైద్యాభిప్రాయం అందిన వెంటనే ఈ కేసులో చార్జిషీటు దాఖలు చేసి, నిందితులపై నేరారోపణ చేస్తారు.

శ్రీ ఎన్. సంతోషరెడ్డి:—అధ్యక్షా, ఇంతటి దుస్సంఘటన జరిగినా, ఈ రోజు వరకు కూడా నిందితులు అరెస్టు కాకపోవడం విచారకరం. ఈ కేసును రిజిష్టరు చేశారని అంటున్నారు. దర్యాప్తులో వుందని అంటున్నారు. ఈ దుస్సంఘటనకు పాల్పడిన ఈముగ్గురు నిందితులు కూడా తెలుగు దేశం కార్యకర్తలని, అంతేకాకుండా వారు అరెస్టు కాకుండా, తెలుగు దేశం మంత్రి గారే అందుకు అడ్డు పడుతున్నారని నేను మనవి చేస్తున్నాను.

(బెల్)

ఎన్నికలు కాకముందు ముఖ్య మంత్రి గారు ఎక్కడకు పోయిన తెలుగు ఆడపడచులకు రక్షణ లేదని ,తెలుగు ఆడపడచుల మీద మానభంగాలు జరుగుచున్నాయని, దొంగతనాలు జరుగుచున్నాయని ఆవేదన వ్యక్తము చేశారు. కాని దురదృష్టకరమేమిటంటే వారు పదవి చేపట్టిన తరువాత కూడా 13–16 మానభంగాలు, ఇప్పటిది 17 వ మానభంగముకేసు, ఇన్ని మానభంగాలు జరిగాయి. ముక్కుపచ్చలారని 12–13 ఏండ్ల బాలికపై ముగ్గురు ఈ దుస్సంఘటనకు పాల్గొనడం విచారకరం. ఎందుకంటే అనుమానం వుందని మంత్రి గారు చెబుతున్నారు. కాబట్టి, చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి గారు, తప్పనిసరిగా, తొందరగా, వారిని అరెస్టు చేయటానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

(బెల్) (ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— అది ఆయన వూహా, వారట్లనుకుంటున్నారు. దానిని కాగ్నిజెన్స్‌లోకి ఎందుకు తీసుకొంటారు?

(బెల్) (ఇంటరప్షన్స్)

శ్రీ సి.హెచ్. జోగారావు (ఎల్లవరం):—ఎల్లవరం నియోజక వర్గములో 1981 వ సంవత్సరములో ఒక గిరిజన బాలిక మాజీ మంత్రి ప్రకాశరావు చేత రేప్ చేయబడినట్లు అసెంబ్లీలో కూడావచ్చింది. ఇప్పటి వరకు చర్య లేదు. దీనికి ఏమి సమాధానమిస్తారు? ఈ ప్రభుత్వము వెంటనే చర్య తీసుకొంది ఇప్పుడు జరిగిన దానిమీద. విన్న మొన్న జరిగిన ఈ సంఘటనకు.........

(బెల్) (ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:— కూర్చోండి.నో స్పీచ్.

(ఇంటరప్షన్స్)

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి:—ఈ ముగ్గురు నిందితులు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కాబట్టి వీరిని అరెస్ట్ చేయకుండా తెలుగు దేశం పార్టీ మంత్రిగారు అడ్డు పడుతున్నారని మేమొక ఆరోపణ చేశాము. దానిపైన క్లారిఫికేషన్ యివ్వండి.

(బెల్)

మిస్టర్ స్పీకర్:--అని వారంటున్నారు. అది వారి వూహ మాత్రమే. వార్చోండి.

(ఇంటరప్షన్స్)

ఇట్లా సభ్యులు ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పోతే ఏమీ లాభంలేదు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:- ఆరోపణలు చేసినంతమాత్రమున వారిని అంగీకరించమని చెప్పడంలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. టి. రామారావు:—గౌరవసభ్యులకు నేను తెలియజేసేది ఏమంటే ఎందుకు యింత బహిరంగంగా ఒకరిమీద ఆరోపణలు వేస్తారు ? నిందితులు ఎవరు అయితే ఉన్నారో వారు మా పార్టీ కార్యకర్తలని ఎత్తి చెప్పడంవల్ల తెలుగుదేశంపార్టీ సభ్యులకు ఆవేశం వచ్చి మాట్లాడుతున్నారు. అందువల్ల యిటువంటి ఆరోపణలు ఈ సభలో చేయడం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Sri S. Jaipal Reddy:—When a notice under Rule 74 has been tabled, the procedure is, the Minister or the Chief Minister concerned makes the statement and the member who tabled the notice raises

certain questions. To these questions, the Chief Minister was not directed by the Chair to give replies. One relevant question which he put was, why the accused were not arrested. The rape took place on 4th February and to-day is 16th March. The Chief Minister did not reply to this question. He merely confined himself to the statement. The member tabled the notice about which replies have not been given by the Chief Minister.

Mr. Speaker:—Naturally he won't reply.

Sri M. Venkaiah Naidu:—My point is about the issue under Rule 74. The Chief Minister rightly gave the reply. One of the members who has put that 74 notice has alleged some issues and he also expressed some apprehensions. సభ్యులు ప్రకారంగా చీఫ్ మినిష్టరుగారు సమాధానంగా యిది వాస్తవం కాదనో లేక ఉందనో, లేక యిలాంటి భయాందోళనలు పడవలసిన అవసరంలేదనో చెప్పవచ్చును. అధికార పార్టీలోఉంటూ వారుతప్పని సరిగా ఎలెగేషన్స్ ఏమైన్నా ఉంటే వాటిని కౌంటర్‌చేయవచ్చును. కాని 20, 30 మంది సభ్యులు లేచి యిట్లాగ మాట్లాడడం మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. టి. రామారావు:—నేను నా స్టేటుమెంటులో నిందితుల పేర్లుకూడా చదివాను. దానివల్లనే నేను పరిపూర్ణంగా ఈ విషయంలో విచారణ జరుగుతున్నట్లు హామీ యిచ్చిన తరువాత కూడా ప్రతిపక్ష సభ్యులు మా తెలుగుదేశం పార్టీవారు యిందులో ఉన్నారని ఆరోపించడం మంచిది కాదని చెబుతున్నాను. అందువల్లనే మా పార్టీ సభ్యులకు ఆవేశమువచ్చింది.

Mr. Speaker:—When they are provocative naturally they will rise. Don't use any provocative language.

## PAPERS LAID ON THE TABLE.

1. 61st Annual Report and Accounts for 1981-82 of M/s. Singareni Collieries Company Limited.

1. శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి):— అధ్యక్షా, 1981–82 సంవత్సరమునకు మెసర్స్ సింగరేణి బొగ్గుగనుల కంపెనీ లిమిటెడ్ యొక్క కార్మిక నివేదిక ప్రతిని, ఆడిట్ నివేదిక మరియు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు వ్యాఖ్యలతో సహా 195[illegible] సంవత్సరము భారత కంపెనీల చట్టంలోని 619–ఎ (3) సెక్షను [illegible] సభాసమక్షమునందుంచుచున్నాను.

Tength Annual Report and Accounts for the year ending 30th June 1981 of the Andhra Pradesh State Police Housing Corporation Limited.

2. శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి): -అధ్యక్షా, 30–6–1981 తో ముగిసిన సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ హైదరాబాదు యొక్క పని తీరుపై కార్మిక నివేదిక మరియు లెక్కల ప్రతిని 1956 సంవత్సరం కంపెనీల చట్టంలోని 619–ఎ సెక్షను ననుసరించి సలసినరీతిగా సభాసమక్షమందుంచుచున్నాను.

Sixth Annual Report of M/s. Nagarjuna Fertilisers and Chemicals Limited for 1981-82.

3. శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి) :–అధ్యక్షా, 1981 82 సం. ను మెసర్స్ నాగార్జున ఎరువుల మరియు రసాయనములు లిమిటెడ్ యొక్క 6 వ వార్షిక నివేదిక ప్రతిని, ఆడిట్ నివేదిక మరియు అందుపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వ్యాఖ్యలతో సహా 1956 సం. కంపెనీల చట్టంలోని 619–ఎ (3) సెక్షన్ కను గుణ్యముగా సభాసమక్షమందుంచుచున్నాను.

Report of the Andhra Pradesh Public Service Commission for the period 1st April 1978 to 31st March 1979 together with the Memorandum.

4. శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి) :–అధ్యక్షా, 1978 ఏప్రిల్ 1 వ తేది నుండి 1979 మార్చి 31 వ తేది వరకు గల కాలమునకు ఆంధ్రప్రదేశ పబ్లిక్ సర్వీస్ కమీషన్ యొక్క నివేదిక ప్రతిని, అందుపై మెమొరాండంలో సహా భారత సంవిధానములోని 323 వ పరిచ్ఛేదపు (2) ఖండము ననుసరించి సభాసమక్షమందుంచుచున్నాను.

మిస్టర్ స్పీకర్ :–పత్రములు సభా సమక్షమునందుంచబడినవి.

శ్రీ. ఎం. వెంకయ్యనాయుడు:–అధ్యక్షా, ఇలా పరిశ్రమల ప్రోత్సాహక కార్పొరేషన్ నివేదికలు సభా సమక్షంలో ఉంచారు. నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే 1978–79 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రిపోర్టును 1983 లో పెడుతున్నారు. అట్లాగే పోలీసు కార్పొరేషన్ 1979 సంబంధించినవి 1983 లో పెడితే విలువెప్పు ఏమి ఉంటుంది. ఇట్లా ఎందుకు జరుగుతూందంటే అధికారులను అడిగేవారు లేరనే భావం వస్తున్నందువల్ల యిట్లాగు జరుగుతోంది. ఇకముందైనా ప్రతి సంవత్సరం ఏ సంవత్సరానికి సంబంధించింది ఆ సంవత్సరంలోనే సభ ముందుంచుతే సభ్యులకు ఉపయోగపడుతుంది.

## PAPERS PLACED ON THE TABLE.

12–00 noon

## RELEASE OF Rs. 6 CRORES TO YELERU RESERVOIR PROJECT.

Sri Nallapareddi Sreenivasul Reddy:—I beg to place on the Table: a copy of the statement regarding releast of Rs 6 crores to Yeleru Reservoir Project by the Andhra Pradesh State Construction

Corporation Limited, in pursuance of an Assurance given by the former Chief Minister while answering L.A.Q. No. 8043 (D) on 2nd August 1982 (circulated separately).

Mr. Speaker:—Paper placed.

## *GOVERNMENT BILLS.*

## THE ANDHRA PRADESH MUNICIPALITIES (AMENDMENT) BILL, 1983.

Sri Y. Ramakrishnudu:—I beg to move:

That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1983.

Mr. Speaker:—Motion moved.

(Pause.)

Mr. Speaker:—The question is:

That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1983.

The motion was adopted and the Bill was introdcced.

## THE ANDHRA PRADESH APPROPRIATION (VOTE ON ACCOUNT) BILL, 1983.

Sri N. Bhaskara Rao:—I beg to move:

That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1983 be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి (మునుగోడ్):— గత సంవత్సరం అంటే మార్చి వరకూ కూడా ప్రభుత్వానికి ఎటువంటి ఖర్చు అదనంగా కాకుండా ఉండడానికి ఏ బిల్లునూ చెల్లించరాదని ప్రభుత్వం మొత్తం డబ్బును స్క్వీజ్ చేసిన విషయం అందరకూ తెలుసు. బడ్జెటు ఆమోదించిన దానికంటే ఎక్కువ డబ్బు ఎందుకు ఖర్చు అవుతుందో నాకు తెలియడం లేదు. దాని వల్ల ఈరోజు డిపార్టుమెంటల్ కార్యక్రమాలన్నీ ఆగిపోయాయి. అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఆపుచేసి, ఏబిల్లులనూ చెల్లించ రాదని ప్రభుత్వం ఆదేశించింది. ఎంతో మంది కంట్రాక్టర్లు. ఇతర కార్యక్రమాలు చేపట్టిన వారికి కూడా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. దీని వల్ల ఎంతో మందికి నష్టం కలుగుతోంది. ఇప్పుడు మన ప్రభుత్వం శ్రీశైలం ఎడమ గట్టు కాలువ రెగ్యులేటర్ నిర్మాణం చేస్తామని బడ్జెటులో చెప్పారు. తరువాత ముఖ్యమంత్రి గారు ప్రకటన కూడా చేశారు. కానీ 3 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి శ్రీశైలం లెఫ్టు బ్యాంక్ కెనాల్ నిర్మించే ఆలోచన ప్రభుత్వానికి లేదు. దానికి కావలసిన కార్యక్రమాలు కూడా ప్రభుత్వం చేపట్టలేదు. అటవీ శాఖ ద్వారా రోడ్లు, ఎలక్ట్రిసిటి నిర్మించటం

అవసరం. దానికి అటవీ శాఖ వారు అభ్యంతరపెడితే ఆ కార్యక్రమాన్ని పెట్టలేదు. ఆ పనికోసం ముఖ్యమంత్రి కానీ ఇరిగేషన్ మంత్రి కానీ ఢిల్లీ వెళ్ళి భారత ప్రభుత్వంతో మాట్లాడి, అడవిలో రోడ్లు, కరెంటు సరఫరా చేయించినట్లైతే ఎంతో ప్రయోజన ముంటుంది. అంత వరకూ ఈ కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం లేదు

శ్రీరామసాగర్ ప్రాజెక్టు కెనాల్ ఎక్స్‌టెన్షన్ కోసం పెట్టుకున్న ప్లాను, పనిని రద్దు చేశారు. ప్రభుత్వం ఖజానాలో డబ్బు లేదని కేంద్రం అనుమతి లేదని అంటున్నారు. దీనివల్ల నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలలో దాదాపు 5 లక్షల ఎకరాల భూమి సాగులోకి తేవడానికి అవకాశం లేకుండా పోయింది. కాబట్టి ప్రభుత్వం ఈ ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలను చేపట్టాలి. ఇదివరకు నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కు దాదాపు 100 కిలోమీటర్లు ఎక్స్‌టెండ్ చేసింది. దానికి కూడా భారత ప్రభుత్వం అనుమతి లేదు. అయినా కూడా భారత ప్రభుత్వం ఆక్షేపణ తెలుప లేదు. కాబట్టి శ్రీరామ సాగర్ మరియు పోచంపాడు కాలువల ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తే, భారత ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరాన్ని తెలుపదు. కాబట్టి ఆ పనిని వెంటనే చేయాలి. 200 టి.ఎమ్.సి.నీటిని తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ట్రిబ్యునల్ 150 టి.ఎం.సి. నీటికి అనుమతి ఇచ్చింది. మిగిలిన 50 టి.ఎం.సి. నీటికి కేంద్రం అనుమతి కావాలని అంటున్నారు. తెలంగాణా ప్రజలకు శాశ్వతంగా నష్టం కలగడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది మంచిది కాదు. గోదావరిలో ఫ్లడ్ వాటర్ చాలా ఉంటుంది. ఆ నీరు సముద్రంలో పడుతుంది. దాని వల్ల ఉపయోగం లేదు. ఫ్లడ్ డిస్కషన్స్‌లో గోదావరి వాటర్‌కు బాలెన్సింగ్ రిజర్వాయర్ కట్టాలని మనవి చేశాను. ఈ ప్లాన్ బడ్జెటు విషయంలో చాలా ఘనంగా చెబుతున్నారు. 1983–84 లో 200 కోట్లకు పైగా భారత ప్రభుత్వం ద్వారా సంపాదించబోతున్నారు. భారత ప్రభుత్వం ఇది ఆచరణ యోగ్యం కాదని తెలిపి కూడా ఆమోదించింది. దానిని ఎట్లా ఉపయోగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ప్రతి సంవత్సరం కూడా ప్లాన్ మొదలైన తరువాత మొదటి సంవత్సరం కంటె రెండవ సంవత్సరం ప్లాన్ ముందుకు పోతుంది. ఇది కొత్తది కాదు. ఈ ప్రభుత్వం ఆర్థిక వనరులు ఎట్లా సమకూర్చుకో గలుగుతుంది. ఆరవ పంచవర్ష ప్రణాళిక ఎట్లా ఉపయోగించుకుంటుంది ఆర్థిక మంత్రి గారుచెప్పాలి. పోయిన ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాలకు నీరు సప్లయి చేయడానికి కేటాయించింది. నాగార్జునసాగర్ నుంచి 200 గ్రామాలకు ఫ్లోరైడ్ బాధనుంచి రక్షించడానికి గాను నీరు సప్లయి చేయాలని ఆ స్కీము మంజూరు చేసింది. నెదర్లాండు వారు డబ్బు ఇస్తాం,స్కీము తయారు చేసి పంపాలని అడిగారు. స్కీము తయారై ఐదు నెలలైనది. ఇంతవరకు భారత ప్రభుత్వానికి ఆ స్కీము అందించ లేదు. ప్రకాశం జిల్లాలో గుంటూరు జిల్లాలో కృష్ణా జిల్లాలో కొన్ని చోట్ల ఫ్లోరైడ్ ప్రాంతాలున్నాయి. వాటికి సంబంధించి కూడా స్కీములు తయారైనాయి. నెదర్లాండు ప్రభుత్వం డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వారి సహకారంతో ఈ కార్యక్రమం అమలుచేయాలని కోరుతున్నాను. ఫ్లోరైడ్ 12 శాతం నుంచి 80 శాతం వరకు ఉంది. 30 సంవత్సరాల వయస్సు వచ్చిన వారు 50—60 సంవత్స

రాల వయస్సుఉన్నట్లు కనిపిస్తారు. ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించా లని కోరుతున్నాను. ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు రక్షిత మంచి నీటి సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ముఖ్య మంత్రిగారు ఎన్నికల సందర్భంలోనే కాక తరువాత కూడా అనేక పర్యాయాలు మంచి నీటి సరఫరా చేస్తామని అంటున్నారు. కాని ఏ జిల్లా కలెక్టరును అడిగినప్పటికి బోర్ వెల్సు వేయడానికి డబ్బు లేదు అంటున్నారు. కరువు పరిస్థితులు ఎట్లా ఉన్నాయో అందరికి తెలిసిందే. నేను మంచి నీటి మంత్రిగా ఉన్నప్పుడు 53 కోట్లు ఖర్చు చేయాలి,ఆరవ ప్రణాళికలో చివరి సంవత్సరం 37 కోట్లు ఖర్చు చేయాలి. ఆరవ ప్రణాళికలో మంచి నీటికి 115 కోట్లుఖర్చు చేయాలి అనుకున్నాం. ఈ సంవత్సరం 30 కోట్లు వచ్చే సంవత్సరం 40–50 కోట్లు ఖర్చు చేయాలని అనుకోడంవల్ల ఇది సాధ్యం కాదు. ఈ విధంగా పోతే ఆరవ ప్రణాళికలో ఇందుకు కేటాయించిన డబ్బు ఖర్చు చేయడం సాధ్యపడదని ఆర్థిక మంత్రిగారితో చెబుతూ మంచి నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. జై హింద్.

శ్రీ కె. అప్పలనాయుడు (నరవాడ):—అధ్యక్షా,నిన్న వోట్ ఆన్ఎకౌంటు చర్చలో మాట్లాడాలని అనుకున్నాను. కాని అవకాశం లేకపోయింది. ఈ బిల్లుపై మాట్లా డుప్పుడు బడ్జెటు గురించి రెండు మాటలు చెప్పకపోతే మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఆంధ్ర ప్రజల ఆశయాలకు అనుభవాలకు సరైన బడ్జెటుగా దీనిని అభినందిస్తున్నాను. బడ్జెటు ప్రవేశపెట్టిన మన ప్రియతమ ఆర్థిక మంత్రి గారు విశాలంగా సూలంకషంగా అన్ని విషయాలు అవగాహన చేసుకుని అన్ని రంగాలలో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా దీనిని రూపొందించారు. చాలా సంతోషం. ఒక విషయం చెప్పాలి అనుకుంటున్నాను. కరువు కాటకాలు వచ్చి నప్పుడు రాయలసీమ, తెలంగాణా జిల్లాల పేర్లు వింటాము కాని ఉత్తరాంధ్ర లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, జిల్లాలలోని కరువు ప్రాంతాల గురించి చెప్పడం ఉండదు. ప్రజా స్వామిక ప్రభుత్వాలు వచ్చినప్పటినుంచి అక్కడ కరువు కాటకాలు గురించి కాని ఏర్పడిన దుర్భర పరిస్థితులు గురించి కాని శ్రద్ధ వహించినది తక్కువ. గత ఐదు సంవత్సరాలలో రెండు సంవత్సరాలే ఆ ప్రాంతంలో అక్కడక్కడ పంట వస్తుంటుంది. అక్కడి ప్రజలకు మూడు పూటలా తిండి తినే అవకాశం లేదు. రెండు మూడు రోజులకు ఒక సారి భోజనం చేసే కుటుంబాలు కూడా ఉన్నాయి. వెనుక బడిన ప్రాంతాలు కలిగిన ఈ ఉత్తరాంధ్రను గుర్తించి త్వరలోనే అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తీసుకునే మంచి నీటి పధకాల విషయమై నేను ఎంతో అభినందిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో రజకులు ఉన్నారు. యావదాంధ్ర జాతికి వారు అనేక రకాలైన సేవ చేస్తున్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో వారికి అవసరమైన దోబీఖానాలు కాని బట్టలు ఉతుక్కునే అవకాశాలు కాని లేవు. కనుక ప్రతి గ్రామానికి దోబీఖానా నిర్మాణం చేయాలని మనవి చేస్తున్నాను. ఉత్త రాంధ్రలోవి మూడు జిల్లాలు మైనరు ఇరిగేషను విషయమై చాలా వెనుకబడి ఉన్నాయి. గోదావరి ప్రాజెక్టు రావాలి, వంశధార రావాలి, అప్పుడే ఆప్రాంతాలకు మోక్షం వస్తుందని అక్కడిప్రజలు ఆశపడుతున్నారు. ఈ విషయంలో ప్రయారిటీ ఇచ్చి వారికి సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను. రైతు నాగలి కట్టుకోవాలంటే పధి

సంవత్సరాల క్రిందట రెండెడ్ల బండికి ఎంత ఖర్చు అవుతున్నదో అంత ఖర్చు అవుతున్నది ఇప్పుడు. అటవి శాఖ వారు పట్టణాల్లో డిపోలు పెట్టి కర్రలు అమ్ముతున్నారు. ఫిర్కా కేంద్రాలలో తాలుకా కేంద్రాలలో ఈ పనిముట్లకు కావలసిన కర్రలను రైతులకు అమ్మే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఎరుకలు, యానాది వంటి వాళ్ల కుటీర పరిశ్రమలలో బ్రతుకుతున్నారు. వారు కొండకు వెళ్లి వెదురు కాని కర్ర కాని తెచ్చుకొనే అవకాశం కలుగ చేయాలని మనవిచేస్తున్నాను. సంవత్సరాది నుండి గ్రామీణ ప్రజలకు రెండురూపాయిలకు కిలో బియ్యం అమ్మించడం చాలా హర్షదాయకం. ప్రతి గ్రామానికి ఒక చవక డిపో ఉండాలి. నాలుగైదు గ్రామాలకు ఒక డీలరు ఉంటే గ్రామస్థులు మూడు నాలుగు మైళ్ళు పోయి రావలసి ఉంటుంది. ఒక రోజు వారికి పోతుంది. బియ్యం వెళ్లినప్పుడు అక్కడ రాకపోతే మరల వెళ్లవలసి ఉంటుంది. ప్రతి గ్రామానికి వెయ్యి జనాభాకు ఒక డిపో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. స్థానికమైన ఇరిగేషన్ స్కీములు కొన్ని ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని విశాఖపట్టణం జిల్లాలోని మెట్ట ప్రాంతాలను చేర్చి విజయనగరం జిల్లాగాచేసారు. విజయనగరంజిల్లాకు ఈ నాటికి స్వరూపం రాలేదని అర్థిక మంత్రి గారికి ముఖ్య మంత్రి గారికి తెలుసు. విజయనగరం జిల్లా పారిశ్రామికంగా వెనుకబడింది. అక్కడ కనీసం ఒక పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఉత్తరపల్లి నియోజకవర్గంలో విజయనగరం జిల్లాకు చెందిన మూడు ఫిర్కాలు విశాఖపట్టణానికి చెందిన రెండు ఫిర్కాలు మెట్ట ప్రాంతాలున్నాయి. అక్కడ పంటలు పోయాయి. కరువు పరిస్థితి ప్రకటించవలసి ఉందని మనవిచేస్తున్నాను. గుమ్మడికొండ రిజర్వాయిరు, చునాపల్లి ఆనకట్ట, మర్రిగడ్డ ఆనకట్ట స్కీము, దొడ్డిమెట్ల స్కీము, నల్లగొండ ఆనకట్ట స్కీము ఆర్లె వద్ద, —ఇటువంటి స్కీములను ప్రభుత్వం త్వరలో చేపట్టి రైతులకు పుష్కలంగా నీరు అందించే అవకాశం కలిగించాలని కోరుతున్నాను. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, అనుకోని, దురదృష్టకరమైన కొద్దిపాటి చెడు వాతావరణము ఇంతకుముందు పోచంపాడు ప్రాజెక్టు యొక్క నీటి సమస్య మీద జరిగిన చర్చ సందర్భములో రావడం విచారకరము. ఆంధ్ర తెలంగాణా ఫీలింగ్స్ ఏదో ఒక అవకాశాన్ని తీసుకొని ఎవరు ఏ ఉద్దేశ్యముతో చెప్పినప్పటికి మొత్తము తెలుగు జాతికి హానికరము. ఇప్పుడు కొత్తగా చరిత్రలో మొట్టమొదటి సారిగా 30 సంవత్సరాల తరువాత తెలుగు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించి ఒక కొత్తపార్టీని అధికారములోకి తెచ్చిన ఈ ప్రత్యేక శుభ సమయాన ఈర్ష్య లేక సహించలేక చెడగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నము చాల తీవ్రముగా వున్నది. వారు ఆ ప్రయత్నాలను తప్పుడు అంచనా వేసినట్లయితే ప్రమాదము ఏర్పడుతుంది. వాటిని ఏమాత్రము అవకాశము యిచ్చినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ దుష్ట పాలనను యిక్కడ స్థాపించటానికి తోడ్పడుతుంది తప్ప మరేమీ కాదు. ఇప్పుడున్న ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాని తెలుగు జాతి సర్వతోముఖాభివృద్ధిని అరికట్టుట ఈ ప్రాంతీయ విభేదాలను, మత తత్వాలను ఉపయోగించడముతో ఒక ప్రధానాంశముగా వుంటూ వచ్చింది. అది జరగనివ్వకూడదు. ఈ ప్రభుత్వం

తీసుకొనే చర్యలు ఎలాంటి అనుమానాలకు తావు లేని విధంగా వ్యవహరించవలసి వుంటుంది. ఏమి ఉపన్యాసాలు యిచ్చినప్పటికి తెలంగాణాలో పోచంపాడుప్రాజక్టు పని సాగకుండా, నీరు ఆ ప్రాంతములో రాకుండా వుంటే అక్కడ ప్రజలు తృప్తి పడతారనుకొంటే అది వట్టి భ్రమ. అట్లాగే శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణానికి ఏవిధమైన చర్యలు తీసుకొనకుండా, అదేవిధంగా నిజాము కాలములో జరిగిన ఒప్పందము ప్రకారం నల్గొండ జిల్లాలో పంపింగ్ స్కీము ద్వారా లక్ష ఎకరాలకు నీరు యివ్వటానికి చేసుకొన్న ఒప్పందము అమలుచేయకుండా వుంటే ఇక్కడి ప్రజలు తృప్తి పడతారనుకొంటే ప్రమాదమవుతుంది. శ్రీశైలం కుడిగట్టు కాలువ ఎడమ కాలువరెండూ పూర్తిచేసి రాయలసీమ ప్రజలకు నీరు అందించకుండా వుంటే రాయలసీమవారు తృప్తిపడతారనుకొనడము కూడ వట్టి భ్రమ అవుతుంది. కుడి కాలువకు అన్ని రకాలుగా కేంద్ర వాటర్ అండ్ పవర్ కమీషన్ ఆమోదము పొందినవి. పునాది రాయి వేశారు. బడ్జెటు కేటాయింపులు జరిగాయి. అయినప్పటికి పని ప్రారంభించి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోక పోవడం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. చేతులారా కొత్త చిక్కులను తెచ్చుకొన్నట్లవుతుంది. ఈ సందర్భములో కేంద్రము బాధ్యతను కూడ తమ దృష్టికి తీసుకురాదలిచాను. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన నదీ జలాల సమస్యను పరిష్కరించటానికి 30 సంవత్సరాలు తీసుకొన్నారు. కావాలని తోటి రాష్ట్రాల మధ్య చిక్కులు కల్పించినది. ఆంధ్రప్రదేశ్-తమిళనాడు ఆంధ్రప్రదేశ్-కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ — మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా ఇట్లా ఒక రాష్ట్రము మరొక రాష్ట్రం మధ్య చిక్కులు పెట్టి నానా యిబ్బందులు కలుగచేసి చివరకు తీర్మానం చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పుడు పనుల వలన మన రాష్ట్రాభివృద్ధి అనేకరకాలుగా కుంటుపడింది. సకాలములో నీరు ఉపయోగించుకొనలేకపోయాము. దీనిని తక్కువ నష్టముగా అంచనా వేయటానికి వీలులేదు. భాక్రా నంగల్, దామోదర వాలీ లాంటి పెద్ద ప్రాజక్టులను కేంద్రము తన డబ్బుతో కట్టినపుడు తెలుగు ప్రజలకు సంబంధించి శ్రీశైలం, నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజక్టులను, పోలవరం, ఇచ్ఛంపల్లి స్కీములను ఎందుకు చేపట్టకూడదు? కేంద్రము పైన రాజకీయ బాధ్యత, నైతిక బాధ్యత, సాంఘిక బాధ్యత వుంది. గత ప్రభుత్వములు తెలుగు జాతిని చైతన్యవంతము చేయలేకపోయినవి. ఒక రకముగా సవతి తల్లి ప్రేమతో చూస్తూంటే ప్రోత్సహించినవి. కనుక తెలుగు జాతిని చైతన్యవంతము చేయవలసిన అవసరం వుంది. డబ్బు ఒక్కటే కాదు. రాజకీయ బాధ్యత, నైతిక బాధ్యత కేంద్రము పైన వుంది. ఓట్ ఆన్ అకౌంట్ పైన జరిగిన చర్చ సందర్భములో చెప్పాను. రెండు వేల కోట్ల రూపాయల ఆదాయము వస్తుందని చెప్పాను. అనేకమంది శ్రేయోభిలాషులు వున్నారని చెప్పాను. ఆ వనరులను ఉపయోగించుకొనడానికి పట్టుదల, దీక్ష అవసరం. కేంద్రము యివ్వలేదు కనుక రాష్ట్రము చేయలేదు అంటే ఊరుకోము. కేంద్రానికి వ్యతిరేకముగా పోరాటము జరగాలి. అదే సమయములో వీటిని రాష్ట్రప్రభుత్వము శక్తి యుక్తులన్నింటిని వినియోగించి అమలుచేయడానికి

పూనుకోవాలి. బలహీనవర్గాల సంక్షేమం పేరుతో రెండింటిమధ్య వైరుధ్యాన్ని సృష్టించే నీచమైన పనికి పూనుకోవద్దు. ఈరోజున అప్రాప్రియేషన్ అకౌంట్స్ని మా ముందు వుంచారు. డబ్బు కేటాయిస్తున్నారు. మనము సాధించబోయే కార్యక్రమాలు చిన్నవి కాని, పెద్దవి కాని దానిలో 60 శాతం లంచము క్రింద పోతున్నది. మిగతా 40 శాతమే వినియోగపడుతున్నది. అవినీతి అధికారులమీద చర్య తీసుకొనటానికి పూనుకొన్నారు. సంతోషము. దానిని ఉధృతపరచాలి. కుల తత్వాలకు, అధికారులమధ్య ముఠా తత్వాలకు, రాజకీయ పక్షాలకు తావు యివ్వవద్దు. కొంతమంది అవినీతిపరులైన ఉన్నతాధికారులు అనేక రకాలైన కుట్రలు పన్నుతున్నారు. నష్టమును కలుగచేసే పరిస్థితిని సృష్టిస్తున్నారు. కొద్ది కాలములో అవి ఉధృత రూపాన్ని దాలుస్తాయి. ఊహించని ఎదురు దెబ్బలకు తట్టుకోవలసివస్తుంది. ఒకరిద్దరు అధికారులను సస్పెండ్ చేయడం వల్లనో, [illegible] వల్లనో అవినీతిని అరికట్టలేము. పట్టుదల, దీక్ష చాల అవసరం. అయ్యపురెడ్డిగారు పి.ఎ.సి. కమిటీ చైర్మన్గా వుండగా మిస్అప్రాప్రియేషన్ని అరికట్టడానికి ఒక సమగ్రమైన నివేదికను తయారు చేశారు. దానిలో ఇలా చెప్పారు.

The Committee, therefore, recommends a special enactment which will be self-contained with regard to detection, investigation, enquiry, trial and impositton of various liabilities and appropriate punishment. The Act shall contain special rules of evidence with regard to burden of proof, admissibility of documents, admissibility of statements or court used and admissibility of affidavits. నేను 1981 మార్చి 6 వ తేదీన మిస్అప్రాప్రియేషన్ అరికట్టడానికి ఒక అనధికార తీర్మానమును ప్రవేశపెట్టాను. అప్పటిలా మినిష్టరు అయ్యపురెడ్డిగారు హామి యిస్తూ దీనికి సమానమైన బిల్లును ప్రభుత్వము తీసుకురావటానికి అభ్యంతరం లేదు అని చెప్పారు. ఆ హామీ దృష్ట్యా ఈ అనధికార తీర్మానమును ఉపసంహరించుకొన్నాను. ఈరోజు వరకు దీనిపైన అతీ గతీ లేదు. ఈ తీర్మానమునకు విలువ లేకుండా పోయింది. దానిపైన సమగ్రమైన చర్య తీసుకొనకుండా ఏదో చేస్తామనుకొంటే అది వట్టి భ్రమ అవుతుంది. వారు తీసుకొనే చర్యలన్నీ ప్రజలు కూడ పాల్గొనే విధంగా చేయాలి. ప్రజలకు భాగస్వామ్యము లేకుండా చేయలేరు. రాష్ట్ర వ్యాపితంగా వెనుకబడిన, ఆర్థికంగా

12-30 P. m వెనుకబడిన విద్యార్థులు తమకు 1982 – 83 సంవత్సరానికి స్కాలర్షిప్స్ ఇవ్వనందుకు ఆందోళన చేస్తున్నారు. 81–82 సంవత్సరపు రెన్యువల్స్ కాకుండా 82–83 సంవత్సరంలోని విద్యార్థులకు స్కాలర్షిప్పులు ఇంతవరకు మంజూరు కాలేదు. ఇక వెనుకబడినవారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్షిప్ సౌకర్యాలు వుండవు అనే వార్త ఒకటి వచ్చింది. ఆవార్త నిజం కాదని కూడా మీరు ప్రకటించవలసివుంది.

ఇక, స్కూల్ బిల్డింగ్స్కు సంబంధించి పోయిన సంవత్సరం అయ్యపురెడ్డిగారు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్గా వున్నప్పుడు ఒక సమగ్రమైన నివేదికను తయారుచేశారు. వారి నివేదికలో చెప్పింది చూస్తే నిజంగా చాలా బాధగా వుంటుంది. వారు చెప్పిన దానిబట్టి సంవత్సరానికి ప్రాథమిక తరగతి నుండి

హైస్కూళ్ళలు వరకు షుమారు లక్షమంది కొత్త విద్యార్థులు వస్తున్నారు ఈ రోజు పరిస్థితి ఎలా వుందంటే 1980 లో వారు చెప్పిన ప్రకారం 18967 క్లాసు రూమ్స్ అవసరం అయితే ఇప్పటికి ఇంకా అంతకు మూడు రెట్లు అవసరం. కాని ఇప్పుడు వున్నవాటినే నిలబెట్టుకునే పరిస్థితి లేదు. ఇక కొత్త వాటిని కట్టే పరిస్థితి అసలే లేదు స్కూలు భవనాలకు మీరు ఇచ్చిన ప్రాముఖ్యము సరిపోదు వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తెలుగు దేశ సమైక్యతకు భంగం కలిగే ఎలాంటి చర్య ఏ పక్షంవారూ తీసుకోకూడదని, అలాంటి అవకాశం ఈ ప్రభుత్వం ఎవరికీ ఇవ్వకూడదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. లక్ష్మీనారాయణ రావు (కోదాడ):— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన ఎప్రోప్రియేషన్ బిల్లు చాలా ఎప్రోప్రియేట్‌గా వుందని భావిస్తున్నాను. గోవర్ధనరెడ్డిగారు మాట్లాడుతూ పోచంపాడు నీటికి సంబంధించి తెలంగాణావారికి అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. కొద్దికాలం క్రితం గంగారెడ్డిగారు కూడా ఇదేవిధంగా మాట్లాడారు రీజినల్ ఫీలింగ్స్ కలుగచేసే విధంగా ప్రసంగాలు చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. చరిత్రలో రెండు పర్యాయాలు ఉద్యమాల పేర ఎంతోమంది అనుయాయులు తమ ప్రాణాలను బలి ఇవ్వడం జరిగింది. కాని ఆ ఉద్యమాలు సాధించింది ఏమీ లేదు. అమాయక ప్రజలు ప్రాణాలు బలి ఇవ్వడం, కొందరు రాజకీయవేత్తలు స్వార్థం కొరకే ఉద్యమాలు లేవదీయడం జరిగింది. ఏ ప్రాంతానికైనా కొంత నష్టం జరగవచ్చు కొంత కష్టం కలుగవచ్చు. కాని తెలుగు జాతి అంతా ఒకటే. ఏ ప్రాంతానికి నష్టం కలిగినా, ఏ ప్రాంతానికి కష్టం కలిగినా అటువంటివి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సవరించుకోవాలి కాని ప్రాంతీయ దురభిమానంతో ప్రభుత్వం చూస్తున్నదనుకోవడం చాలా పొరబాటని మనవిచేస్తున్నాను. 825 కోట్ల బడ్జెటును ప్రతిపాదించటానికి కేంద్రం ఒక చాన్స్ ఇచ్చిందని ఒక గౌరవసభ్యుడు చెప్పారు. దాని అర్థం ఏమిటో నాకు తెలియడం లేదు. వేల కోట్ల రూపాయలతో బడ్జెటు ప్రవేశ పెడుతున్న కేంద్రం 825 కోట్ల బడ్జెటును తమాషాగా ఒప్పుకున్నదా లేక విమర్శించటానికి ఒప్పుకున్నదా అనే దృష్టితో వారు మాట్లాడారో నాకు అర్థం కావడంలేదు. మన ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రివర్గంతో, ప్రధానమంత్రితో మన రాష్ట్ర అవసరాలను తెలిపి, వారితో చర్చించి వారిని కన్విన్స్ చేసిన తరువాతనే 825 కోట్ల బడ్జెటును ఒప్పుకోవడం జరిగింది. గౌరవసభ్యులు మాట్లాడుతూ కేంద్రం చూదామనే అభిప్రాయంతో ఒప్పుకున్నదని చెప్పారు కనుక ఆ రహస్యం ఏమిటో వారికి తెలిసివుండాలని మనవి చేస్తున్నాను. ఆర్. టి. సి. ని డిసెంట్రలైజు చేయడం చాలా అవసరం. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జోన్స్‌గా విభజించాలని ఆలోచించారు. కాని దానిని కొంతమంది స్వార్థపరులు అడ్డుకోవడం జరిగింది. నేను ఇప్పుడు మనవిచేసేదేమంటే రవాణామంత్రిగారు తిరిగి దానిని ఆలోచించి డిసెంట్రలైజు చేసి నాలుగైదు జిల్లాలను ఒక జోన్‌గా చేయాలి అని. ఇక, పి. డబ్ల్యు. డి. కి

సంబంధించి కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను ఎత్తివేయడం జరుగుతుందని కొందరు చెప్పారు. అదే జరిగితే కార్పొరేషన్‌లో పనిచేస్తున్న వారిని ఆ డిపార్టుమెంటులో ఎబ్‌జార్బ్ చేసుకోవాలని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద టెయిలెండ్ రైతాంగం పది సంవత్సరాల నుండి చాలా బాధ పడుతున్నారు. అనేక పర్యాయాలు లోగడ ప్రభుత్వానికి మెమొరాండములు కూడా సమర్పించారు. టెయిలెండ్‌లో వున్నవారు లోకలైజేషన్ క్రింద ప్రతి సంవత్సరం శిస్తు కడుతున్నారు. కాని ఆ భూములనుండి ఫలితాలు మాత్రం పొందడం లేదు, దానికి సబ్ డివిజన్ ఏర్పాటు చేసి డైవర్షన్ స్కీము అమలు చేయాలి. అప్పుడు టెయిలెండ్‌లో వున్న 90 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. కొత్తగా ఏర్పడిన తాలూకాలకు ఫయిర్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలి. విజయవాడలో ఒక సబ్ రిజిస్ట్రారు ఇంటిపై దాడి చేసి 50 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకోవటం జరిగింది. ఇదే విధంగా ఒకసారి ఓంకారుగారు సలహా యిచ్చారు. ఏమంటే కొంత మంది స్వచ్ఛంద సేవకులను వుత్సాహవంతులైన యువకులను యూనివర్సిటీ స్టూడెంట్సును ప్రోత్సహిస్తే కొంత కంట్రోలు చేయడానికి అవకాశం వుంటుందని. ఇదే విధంగా కమర్షియల్ టాక్సెస్‌లాంటి వాటి విషయం చూడాలి. పెద్ద పెద్ద సిటీస్‌లో హవుస్ టాక్స్‌ను రీస్ట్రక్చరు చేయాలి. మార్కెటు వ్యాల్యు పెరుగుతున్నది. రీవ్యాల్యు చేస్తే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం మనకు పెరుగుతుంది. అదే విధంగా కలక్షను మెకానిజమును సరిచేయాలి. ఈ సందర్భంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మినిష్టరుగారికి ఒక మనవి. గత రెండు సంవత్సరాలుగా హైదరాబాదులో రోడ్స్‌ను వెడల్పు చేస్తున్నారు, కాని ఒక్క రోడ్ శుభ్రంగా లేదు, మోకాలు లోతు గుంటలు పడి అన్ని అస్తవ్యస్తంగా వున్నవి. ఏ విధంగా యింజనీర్లు సర్టిఫికెట్సు యిచ్చారో ఆలోచన చేయాలి. దానివల్ల బాలికి నష్టం జరుగుతున్నది. వెహికల్స్ ఓనర్సు అస్తవ్యస్థమైన ఈ రోడ్స్ వల్ల ఎన్నో రకాల రిపేర్సు వచ్చి నష్టానికి గురి అవుతున్నారు. వాటి గురించి గత రెండు సంవత్సరాలుగా కొన్ని కోట్లు ఖర్చు చేశారు. పాతే హైదరాబాదు సిటీలో ట్రాఫిక్ గడ్డు సమస్య అయి కూర్చుంది. ట్రాఫిక్ యింజనీరింగు విభాగం వుంది. అది రీసర్చ్ చేసి సైంటిఫిక్ బేసిస్ మీద రీమోడలు చేయవలసిన అవసరం వుంది. ఆర్థిక మంత్రిగారిని కోరేది ట్రాఫిక్ యింజనీరింగుకు కొంత డబ్బు కేటాయించి పూర్తిగా సైంటిఫిక్ బేసిస్ మీద రీమోడల్ చేసి మనకున్న పరిస్థితులలో అన్వయించుకుంటే చాలా ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నాను. ఈ ఎప్రోప్రియేషను బిల్లును, ఈ ఎలోకేషన్సును హృదయపూర్వకంగా సమర్పిస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మృత్యుంజయం (కరీంనగర్):—అధ్యక్షా, గత ప్రభుత్వంకన్నా ఎన్నో రెట్లు బడ్జెటులో ఎక్కువ కేటాయింపులు హరిజన, గిరిజన, బలహీనవర్గాలవారికొరకు చేయడంపట్ల సంతృప్తిని వెలిబుచ్చుతూ కొన్ని ముఖ్య విషయాలు తమద్వారా ప్రభుత్వ దృష్టికి ఆర్థికశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకరాదలచుకున్నాను. సేద్యపు

నీటి వ్యవహారశాఖలో యింతకుముందు చర్చ జరిగినప్పుడు కాకతీయ కెనాల్ గురించి చర్చించడం జరిగింది. కాకతీయ కెనాల్ నా నియోజకవర్గములో వున్న లోయరు మానేరు ప్రాజెక్టుద్వారా పోతున్న కెనాల్. పరంగల్ పట్టణానికి మంచినీటిని యివ్వడానికి దాని మొదటి దశలో చర్యతీస్తామని చెప్పారు. కాని గత పంట కాలములో కాకతీయ కెనాల్ ప్రక్కన వున్న చెరువులలో నీరు నింపడానికి ఎటువంటి ప్రతిపాదన లేదని అందుకని మేము నింపము అని అక్కడ వున్నటువంటి యింజనీరింగు అధికారులు చెప్పారు. దాని గురించి శ్రీనివాసులురెడ్డిగారికి రిప్రజంటు చేసిన తరువాత — ఎన్నో రిప్రజంటేషన్సు తరువాత — ఈ ఫసలీలో అంతంతమాత్రంగా అక్కడ వున్నటువంటి చెరువులో నీరు నింపడానికి వరి పైరును రక్షించడానికి కొంత ఏర్పాటు జరిగింది. కాని వచ్చే పంట కాలం నుంచు ఆ కాలవను పూర్తి చేయించవలసిన బాధ్యతను ఆర్థిక మంత్రిగారు ఈ ఏడాది బడ్జెటులో కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. లేకపోతే వేల ఎకరాలు నష్టపోయే ప్రమాదం వుంది. [illegible] [illegible]. సాంఘిక సంక్షేమం. గత సంవత్సరం లో 220 హాస్టల్సును మంజూరు యిస్తే ఇప్పుడు 300 హాస్టల్సుకు మంజూరు యివ్వడం జరిగిందని బడ్జెటులో చెప్పారు. చాలా సంతోషించదగ్గ విషయం. కాని ఎన్ని హాస్టల్సు మంజూరు చేయడమనేది కాదు. ఎన్ని సక్రమంగా పని చేస్తున్నవనేది పరిశీలించాలి. కరీంనగరం జిల్లాలోని వెనుకబడిన హాస్టల్సులో యింతవరకు అడ్మిషన్సు పూర్తి చేయని విషయమును ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ హాస్టల్సు విషయంలో పరిశీలన జరిపి సమగ్రమైన రిపోర్టు సమర్పించిన తరువాత ఒకటి రెండు నెలలు అయినా కూడ చర్య తీసుకోలేదనే విషయం సభ దృష్టికి తెస్తున్నాను. విద్యార్థులను బాగు చేయడానికి వుద్దేశించి యిన్ని కోట్ల రూపాయలు మంజూరు చేసినా ఈ డబ్బు ద్వారా హాస్టలు కాంట్రాక్టర్సు ఎక్కువ లాభపడుతున్నారు, కాని విద్యార్థులు లాభపడడం లేదని చెబుతున్నాను. దానికి తగిన విధంగా చెక్ పెట్టకపోతే ఎన్ని కోట్లు యిచ్చినా వార్డన్సు, కాంట్రాక్టర్సు లాభపడుతారని మనవి చేస్తున్నాను. విద్యార్థులకు లాభం జరుగదని మనవి చేస్తున్నాను. ఇక విద్య గురించి, ఎన్నో గ్రామాల్లో 50 మంది పిల్లలకు వుద్దేశించబడిన పాటశాలల్లో ఈ రోజు రెండు మూడు వందల విద్యార్థులను ఎకామొడేట్ చేయడం జరుగుతున్నది. అందుకని అటువంటి చోట్ల వెంటనే పాటశాల భవనాలను నిర్మించాలి. పాటశాల భవనాల కొరకు ఈ బడ్జెటులో విస్తృత చర్యలు తీసుకోవాలి. ఇదే విధంగా సరిపోయేంత మంది వుపాధ్యాయులకొరకు ఈ ఆర్థిక సంవత్సరములో మంజూరు యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇక గ్రామీణ నీటి సరఫరా, పట్టణ నీటి సరఫరా గురించి కృషి జరుపవలసిన అవసరముంది. కరీంనగరములో 20 వేల జనాభా వున్ననాటి నీటి సరఫరా పథకమే యిప్పటికి అమలులో వుంది. లక్ష పైన జనాభా పెరిగిన దృష్ట్యా కొత్తగా తయారుచేసి ఒక పథకాన్ని ప్రభుత్వానికి పంపిస్తే అది ప్రభుత్వ పరిశీలనలో యింకా పెండింగ్‌లో వుంది. రెండు సంవత్సరాలు అయినా ఎటువంటి పరిశీలన జరపడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరములో దయచేసి

చేయాలని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. [illegible] ప్రత్యేక శ్రద్ధ వహించి మంజూరి ఇప్పించి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. ఇక అనావృష్టి గురించి. అనావృష్టి క్రింద అప్పులు మాఫీ చేయడం, భూమి శిస్తు వాయిదా చేయడం, విద్యార్థులకు ఫీజు మాఫీ చేయడం [illegible] పర్యాలు [illegible] కుంటున్నామని చెప్పడం జరిగింది. మా కరీంనగరం జిల్లాలో [illegible] బి సి హాస్టల్సులో గాని ఇ. బి. సి. విద్యార్థులకు గాని డబ్బు చెల్లించవలెనని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి వుత్తరం వ్రాస్తే వెంటనే [illegible] తీసుకోవడం జరుగుతుందని చెప్పినట్లు పత్రికల్లో చూశాము. అక్కడ [illegible] కాలేజీ విద్యార్థులు వారం రోజులు తరగతులను బహిష్కరించినా ప్రభుత్వ దృష్టికి రాలేదా? ఈ సంవత్సరం కొరకు విద్యార్థుల కొరకు నిధులు కేటాయించవలసి [illegible] ఉంది. దానిని ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. లేకపోతే [illegible] నిరాశ, నిస్పృహ ఏర్పడుతుంది. కనీసం కొత్త ప్రభుత్వం [illegible] ఉంది. ఉద్యోగుల వెలిబుచ్చినా మంజూరు చేయడం జరుగలేదని వారు [illegible] ఉన్నారాటు. దానిని ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను. కరీంనగరం జిల్లాలో [illegible] శిస్తుల, అప్పుల వసూళ్లు వాయిదా కొరకు ఎటువంటి కార్యక్రమాలు [illegible] లేదు. [illegible] మెట్టుపల్లి తాలూకాలో మాత్రం, మాజీ [illegible] రావుగారి నియోజకవర్గములో అవి అమలు జరుగుతున్నవి. కాని [illegible] తాలూకాలో అమలు జరగడం లేదు. పక్షపాతం ఎందుకు? మెట్టుపల్లి తాలూకాలో పోచంపాడు ద్వారా నీరు తీసుకువచ్చి ఎన్ని ఎకరాల భూమి సాగులోకి తేబడింది, ఈ సవతి తల్లి ప్రేమ ఎందుకు? ఆర్థిక శాఖ మంత్రిగారు దీనిని [illegible] కోరుతున్నాను. ఇక నిరుద్యోగ సమస్య. పదవీ విరమణ [illegible] కుదించడం వల్ల 30 వేల వుద్యోగాలు [illegible] ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో పది ఏండ్లనాడు రిజిష్టరు చేసుకున్నవారు వున్నారు. 28 సంవత్సరాలు నుండి 34 సం. అని లిమిటు వుంది. ఆ జి. ఓ. 82 [illegible] ఐయిపోయింది. దానిని ప్రస్తుత పరిస్థితులలో పెంచవలసిన అవసరము వుంది. లేకపోతే 28 సంవత్సరాల వయస్సు దాటినవారు వారి జీవితాంతము నిరుద్యోగులుగానే బ్రతికే ప్రమాదం వుంది. 28 నుండి 34 కు మార్చవలసిన అవసరం వుంది. లేకపోతే ఎన్నాళ్ళు అయినావారు నిరుద్యోగులుగానే వుండిపోతారు. 28 సంవత్సరాల నుండి పరిమితిని పెంచవలసిన అవసరం వుంది. అట్లా వయఃపరిమితిని పెంచి ఉద్యోగాలను పూరించాలని కోరుతున్నాను. దానిని పెంచవలసిన బాధ్యతను ప్రభుత్వం తీసు కోవాలని మనవి చేస్తున్నాను.

ఇది పెంచకపోతే ఉద్యోగాలు పూరించినా వారు ఎప్పుడూ నిరుద్యోగులుగానే ఉండవలసి ఉంటుంది. ఈనాడున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చే విషయం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. సిరిసిల్ల మానేరు నదిపైన శ్రీ వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రిడ్జి కట్టుటకు పునాది రాయి వేయడం పని ప్రారంభించడం జరిగింది.

కాని దాని పని ఇంతవరకు పూర్తి కాలేదు. కనుక అది వెంటనే చేబట్టాలని మనవి చేస్తూ తమరు టైము లేదని అంటున్నారు కనుక చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నా విరమించుకొంటున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు శ్రీ ఓంకార్‌గారు సభలో లేరు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి సూచనలతో కూడిన హెచ్చరిక చేసారు. బైట ఏవో కుట్రలు జరుగుతున్నాయి. వీరు ఎంతో జాగ్రత్తగా, మెలకువగా ఉండాలని చెప్పారు, సంతోషం. దానితోబాటు 35 సంవత్సరాలు దుష్పరిపాలన చేసిన కాంగ్రెస్ వారికి మళ్లీ అవకాశం వచ్చేటట్లు వ్యవహరించకూడదని చెప్పారు. శ్రీ ఓంకార్‌గారు వకాల్తా పుచ్చుకొన్నారేమో నాకు తెలియదు. కాని పదే పదే దుష్పరిపాలన సాగించారని చెప్పడం మంచిది కాదు. గత 35 సంవత్సరాల నుంచి మేము దుష్పరిపాలన చేసి వుంటే ప్రతి 5 సంవత్సరాలకు మేము ప్రజలచేత ఎన్నుకోబడేవారం కాదు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఇంతవరకు ఏవైతే జరిగాయో అవి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద చేస్తూ వచ్చాము. ఈ రోజున మీరు బడ్జెటు రూపొందించడం జరిగింది. మేము చిత్తశుద్ధి లేనివారము కాదు. ఈనాడు ప్రతి పక్షంలో ఉండి విమర్శ కోసం విమర్శించే వారం కాదు. మంచి చేస్తే అభినందిస్తాము. ఏమైన జరగకపోతే విమర్శిస్తామని మనవిచేస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని 100% ఆచరించి ప్రజాస్వామ్యం కాపాడబడాలి అనే వాళ్ళలో మేము ఒకళ్ళం. ఈనాడు ప్రజలు ఇచ్చిన తీర్పును మేము శిరసావహిస్తాము. మీరు 5 సంవత్సరాలు అధికారంలో ఉండాలని కోరుతున్నాను. ఏవో కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయని మీ బాధ్యతలు ప్రక్కకు నెట్టి మమ్ములను నిందించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఫైనాన్సు మినిష్టరు గారు ప్రవేశపెట్టిన బడ్జెటులో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు రెట్టింపు చేసారు చాలా సంతోషం. దానికి నేను అభినందిస్తున్నాను. మంచిగా చేసిన కార్యక్రమాలను అభినందించకుండా ఉండలేము. ఎక్కడైనా చెడు జరిగినప్పుడు విమర్శిస్తాము. ఎన్నికల సమయములో తెలుగుదేశం పార్టీ అధినేత అయిన శ్రీ యన్. టి. రామారావుగారు ఎక్కడకు వెళ్లినా ఒక విషయం చెప్పడం జరిగింది. మేము అధికారంలోకి వస్తే మేము రైతుల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేబడతాము. రైతులకు గిట్టుబాటు ధర లేదు, అన్ని రకాలుగా అన్యాయం జరుగుతున్నది. రైతే దేశానికి వెన్నెముక. అటువంటి రైతుయొక్క వెన్నెముక విరిగిపోయిందని చెప్పడం జరిగింది. బడ్జెటు చూస్తే ప్రాధాన్యం కలిగిన రంగాలకు - భారీ ఇరిగేషను ప్రాజెక్టులకు, విద్యుత్ రంగాలకు కోత పెట్టడం జరిగింది. ఇది న్యాయం కాదని మనవి చేస్తున్నాను. మన తొలి భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ గారు ఒక మాట చెప్పారు. ప్రాజెక్టులు మన దేశానికి ఆధునిక దేవాలయాలని అన్నారు. అటువంటి వాటికి నేడు కోత పెట్టారు. అదే విధంగా ఎన్నికల ప్రచారములో శ్రీ యన్. టి. రామారావుగారు ఒక విషయం చెప్పేవారు. భారీ ప్రాజెక్టులు ఎప్పుడో 10 సంవత్సరాల క్రితం పని ప్రారంభిస్తే ఇంతవరకు ఆ పనులు పూర్తికాకుండా ఉన్నాయి. అంచనాలు తారుమారైనాయి. ఆ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అనేవారు. కాని ఇప్పుడు మీరు ఏమి చేసారని అడుగుతున్నాను? మీరు అటువంటి

వాటికి నిధులు తగ్గించడం శోచనీయం. ఈ భారీ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం ఎందుకు భరించకూడదని అంటున్నారు. అది మీరు కన్విన్సు చేయండి. ఇదివరకు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇప్పుడు పోచంపాడు ప్రాజెక్టు గురించి, నాగార్జున సాగర్ ప్రాజెక్టు గురించి కేంద్ర ప్రభుత్వం భరించాలని అనడం న్యాయం కాదు. రేపు ప్రారంభించబోయే ప్రాజెక్టుల గురించి చెప్పండి. అప్పుడు అందరం కలసికట్టుగా ప్రయత్నం చేద్దాము. కాని ఇప్పుడు ఈ విధంగా కోతపెడితే తరువాత తరాల వారికి న్యాయం జరుగదు. ఇంతకుముందు తెలుగు దేశం పార్టీ రైతులగురించి చేసినవాగ్దానాలకు భిన్నంగా, రైతులకు వ్యతిరేకంగా రూపొందించిన బడ్జెటు ఇది అని మనవి చేస్తున్నాను. పోచంపాడు జల విద్యుచ్ఛక్తికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించి సిద్ధంగా ఉంది. దానిని గురించి ఈ బడ్జెటులో ఒక్క మాట కూడా చెప్పలేదు. అది చేస్తే 36 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. ఇక్కడ ఈనాడు రైతు కుటుంబం నుంచి వచ్చిన శాసన సభ్యులు చాలా మంది ఉన్నారు. రైతులు అనుభవిస్తున్న బాధలు వారికి తెలుసు. అందువల్ల మరల ఆ సమస్యల గురించి ఇక్కడ చెప్పవలసిన అవసరం లేదు. ఈ రోజున విద్యుశ్చక్తి మనకు సెల్ఫ్ సఫిసియంట్‌గా ఉందని అనుకొంటున్న సందర్భములో పంపు సెట్సు సక్రమంగా పనిచేయడం లేదు. ఓల్టేజి తక్కువ కావడం వల్ల అవి పనిచేయక పంటలు నష్టం అయ్యే పరిస్థితి ఉంది. అందుచేత మన వనరులను పెంచుకొని ఇంకా విద్యుత్పాదన పెంచుకోవలసిన అవసరం ఉంది. పోచంపాడు ప్రాజెక్టులో 36 మెగావాట్ల విద్యుశ్చక్తి ఉత్పత్తి చేయడానికి అవకాశం వుంది. దానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. ఇక్కడ తెలంగాణాకు చెందిన ఏ శాసన సభ్యుడైన పోచంపాడు రెండవ దశ గురించి మాట్లాడితే దానిని చిలవలు పలవలు చేసి ప్రాంతీయ తత్వము రెచ్చగొట్టే విధానంగా ఉందని చెప్పడం న్యాయం కాదు. అదే విధంగా రాయలసీమకు చెందిన శాసన సభ్యులెవరైనా కృష్ణా జలాలను మళ్లించాలని చెబితే అది కూడా ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారని చెప్పడం న్యాయం కాదు. పోచంపాడు ప్రాజెక్టు రెండవ దశను త్వరగా చేయాలని చెప్పడం అసమంజసంగా ఉందాఅని అడుగుతున్నాను. అందువల్ల దీనిని అపార్థం చేసుకోవద్దని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఎవరికీ వేర్పాటువాదత్వం లేదని మనవి చేస్తున్నాను. మాకు అటువంటి ప్రాంతీయ తత్వం లేదని మనవి చేస్తున్నాను. దానికి తావు లేకుండా ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేబట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు పోచంపాడు రెండవ దశ గురించి చెబుతూ ఈ కాలువలు త్రవ్వడానికి ప్రపంచ బ్యాంకు లోను కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని చెప్పారు. ఇది సరైనది కాదు. కాలువలు త్రవ్వడానికి ప్రపంచ బ్యాంకు వారు అప్పులు ఇవ్వరు. కేవలం లైనింగు చేయడానికి, ఆయకట్టు డెవలప్ చేయడానికి అప్పులు ఇస్తారు కాని కాలువలు త్రవ్వడానికి ఇంతవరకు ఇవ్వలేదు. అందుచేత ముఖ్యమంత్రి గారు శాసనసభను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. మీ ముందు చేసే కార్యక్రమం ఏమైన ఉంటే, మీ దగ్గర ఏమైన సమాచారము ఉంటే

కరువు గురించి, మంచి నీటి గురించి — మంచి నీటి గురించి కేవలం 30 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జట్‌లో కేటాయించడం జరిగింది. ఈ రోజు సుమారు రాష్ట్రంలో మూడు వంతుల ప్రజలు కరువుతో బాధ పడుతున్నారు. ఇప్పుడు వాతావరణ పరిస్థితులు మనం చూస్తున్నాము. మార్చిలోనే ఎండలు ఇంత మండి పోతున్నాయి. రేపు మే లో ఈ ఎండలు భరించే పరిస్థితిలో ఉండవు. త్రాగడానికి మంచి నీరు లేని పరిస్థితి గ్రామ సీమలలో కలుగుతుంది అన్నమాట మీ అందరికి తెలుసు. కాబట్టి బోరువెల్సు వేసి ఈ కరువును నివారించే కార్యక్రమాన్ని అతి త్వరగా తీసుకోవడమేగాక ప్రభుత్వం ముందు ఉన్న ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్సుని కూడా తొందరగా తీసుకొని చేసి దీని శాశ్వత పరిష్కారము కొరకు పూనుకొంటే రాబోయే సంవత్సరాలలో రేపు ఎప్పుడైనా కరువు వచ్చినా మనం దానిని ఎదుర్కొ డానికి అంత కష్టము కాదని మనవి చేస్తున్నాను. ఈ బోరువెల్సు వేస్తే అవి తాత్కాలికంగా మాత్రమే పని చేస్తాయి అని ఇప్పుడే హైదరాబాదు మహానగరంలో ఒక నియోజక వర్గంలో 67 బోర్లు వేస్తే అందులో కేవలం ఐదు మాత్రమే పని చేస్తున్నాయని చెప్పారు. కాబట్టి ఇవి తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలుగుతుంది గాని శాశ్వత పరిష్కారం కాదు కాబట్టి ఎక్కడెక్కడ అయితే అవకాశాలు ఉన్నాయో అక్కడ ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్సు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ప్రతి తాలూకాలోను కూడా 1, 2, 3 స్కీములు మీ ముందు ఉన్నాయి. ఆ స్కీమ్సు కనీసం కరువు ప్రాంతంలో అయినాగాని ప్రజా పరాశం లెకుండా కంట్రిబ్యూషన్ లేకుండా మీరు ఈ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్సుకి దోహదం చేయాలని మనవి చేస్తున్నాను. ఇక శాంతి భద్రతల గురించి. శాంతి భద్రతల గురించి ఎన్నికల ముందుగాని తరువాతగాని, తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడికి వెళ్ళినా ముఖ్యమంత్రిగారు మాట్లాడినా శాసన సభ్యులు మాట్లాడినా, మంత్రులు మాట్లాడినా మేము స్వచ్ఛమైన, పరిశుభ్రమైన పరిపూర్ణమైనటువంటి పరిపాలన అందిస్తామని చెప్పడం జరిగింది. ఎలక్షన్సుకి ముందు తెలుగు ఆడపడుచులకు రక్షణ లేదు. ఎక్కడ చూసినా మానభంగాలు, దొంగ తనాలు, దోపిడీలు ఇది ఏదైనా దేశమా, రాజ్యమా ఇది ఏదైనా ప్రభుత్వమా అనేటువంటి మాట ఎంతో ఆవేదనతో చెప్పడం జరిగింది. కాని అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం అధికారం లోనికి రాగానే 16 మానభంగాలు జరిగాయి. 28 హత్యలు జరిగినాయి. 16 హరిజనుల మీద అత్యాచారాలు జరిగాయి. ఇంకా ఎన్నో కోకొల్లలు వెలుగులోకి రాకుండా మరుగున పడి ఉన్నటువంటి సంఘటనలు ఉన్నాయి. అయితే ఇవి ఎందుకు జరిగిందని ఈ ప్రభుత్వమే చేయించిందని నేను అనడం లేదు. ఏ ప్రభుత్వం ఉన్నా శాంతి భద్రతలు కాపాడాలని ఏ ప్రభుత్వంలో అయినా ప్రజలు కోరుకొనేది, భోగభాగ్యాలను అనుభవించే భాగ్యవంతులు అయినా కటిక దరిద్రంతో ఆకలిలో అలమటించే పేదవాడయినా కోరుకునేది ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని భయ భ్రాంతులు లేకుండా నిర్భయముగా జీవించాలని కోరుకుంటారు. ఆ ప్రయత్నమే గత ప్రభుత్వం కూడా చేసింది. కాని దురదృ

ష్టము మనం ఉండేటటువంటి సమాజంలోనూ ఒడిదుడుకులు అసమానతలు వీటి అన్నిటి కారణంగా ఈ హత్యలు, ఆత్మహత్యలు ఈ క్రైమ్సు పెరిగి పోవడం వల్ల ఇవి అన్ని జరిగిపోయాయి. కాని దీనిని ఆసరాగా చేసుకొని ఎక్కడికి వెళ్లినా అది మా యొక్క అపజయంగా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వారు చేయిస్తున్నట్లుగా మీరు వాడ వాడలలో, వీధి వీధులలో ఊరూరా చెబుతూ తిరిగినటువంటి సందర్భాల్లో మాకు ఓటమి జరిగింది. దానిని మేము స్పోర్టివ్‌గా స్వీకరిస్తున్నాము. కేవలము మా ఓటమికి కారణం మా దుష్టపరిపాలన అని వారు అనుకుంటే అది పొరపాటు. కేవలము దుష్ప్రచారము వల్లనే మేము ఓడిపోయామని మనవి చేస్తున్నాను. ఒక పార్టీ కాదు. మన సమాజంలో ఉన్న, రాజకీయాలలో ఉండేటటువంటి అన్నిపార్టీలుఏకముగా మామీద ధ్వజమెత్తాయి. ఊరూరావెళ్ళి దుష్ప్రచారంచేశారు. అన్నారు ప్రజలు, ఒకసారి మార్పుని కాంక్షించారు. ఇంత మంది ఇన్ని విధాలుగా చెబుతున్నారు కదా, పోని ఒకసారి ప్రతిపక్షం వారికి ఓటు వేస్తాము, ఏమైనా చేస్తారేమో అనే భావనతో ఓటు వేశారు. గెలిచారు. వారు ఈ రోజు అధికారంలో ఉన్నారు. చేయండి. బాగా చేయండి. వారు ఈ ఆరు కోట్ల ప్రజానీకం యొక్క హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా చేయండి. మా సంపూర్ణమైన సహాయం ఉంటుంది. కాని దుష్ప్రచారం చేయకండి. కాని మీరు అనేక విధాలుగా మా మీద అపనిందలు వేసి వారు ఇందులో కొనసాగాలని మార్గం అనుకోవద్దు అని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఇన్ని హత్యలు, ఆత్మహత్యలు జరిగాయి, దీనికి ఏమి జవాబు చెబుతారు? నాకు తెలుసు. ప్రజలకు మంచి ప్రభుత్వాన్ని ఇస్తాము అన్నారు కాబట్టి ఎవరి మీదనైనా కొంత మంది మీద చర్య తీసుకోవాలి కాబట్టి దానికి కొంత మంది అధికారులను గురి చేశారు. అంతేకాకుండా ఉద్యోగస్థుల రిటైర్మెంటు వయస్సు 58 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలకు తగ్గించారు. కాని శాంతి భద్రతలను ఏ విధంగా కాపాడాలి పరిపాలన ఏ విధంగా జరుగుచున్నది అనేది ఎప్పుడైనా ఆలోచించారా ? కేవలం అటువంటి కార్యక్రమాలలోనే వారియొక్క సమయాన్ని వృధా చేశారు. అందుకే దుస్సంఘటనలు జరగడానికి ఆస్కారం ఏర్పడింది. ఇప్పుడైనా మించి పోయింది ఏమీ లేదు. చేయండి. వారిని ప్రక్షాళనం చేయమనండి. ఈ పోలీసు శాఖలో గాని పరిపాలనలో ఎక్కడెక్కడ లోపాలు జరుగుతున్నాయో వాటన్నిటిని సమగ్రంగా ఆలోచించి ప్రక్షాళనం చేసి ప్రభుత్వానికి వారు కోరుకున్నట్లుగా సూచనలు చేయండి. పరిశుభ్రమైన పరిపాలన అందించండి. అధ్యక్షా, చివరకు నేను మీ ద్వారా ఒక విషయం మనవి చేసి శలవు తీసుకుంటాము. నేను ఏది మాట్లాడినా మా పార్టీ వారు ఏది మాట్లాడినా అది వేర్పాటుకు దారి తీసే విధంగా ఉందని మీరు అపార్థం చేసుకోవద్దు. ఎందుకంటే ఈ రోజు ప్రజలలో ఒక అనుమానం ఉంది కాబట్టి నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు చాల మంది రిటైరు అయినటువంటి అధికారులు ఎరస్టువైలు హైదరాబాదు ఎప్పాయింటుమెంటు వారు మాత్రమే ఉన్నారని, దీనివల్ల తెలంగాణాలో ఉండేటటువంటి ఉన్నత అధికారులంతా కూడా రిటైరు అయిపోతున్నారని దీనిలో ఏదో కుట్ర ఉందని అభిప్రాయ పడు

తున్నారు. కాబట్టి దయచేసి ఆర్థిక శాఖామంత్రిగాని, ముఖ్యమంత్రిగారుగాని ప్రభుత్వపరంగా ఎంత మంది రిటైరు అవుతున్నారు ఈ ప్రాంతం నుంచి ఎంతమంది ఆ ప్రాంతం నుంచి ఎంత మంది రిటైరు అవుతున్నారు వివరంగా ఒక స్టేటుమెంటు టేబులుమీద పెట్టాలని మనవి చేస్తున్నాను. ఈ రిటైర్మెంటు అయిన వారిలో అదే రేషియోలో ఏ ప్రాంతములో రిటైరయితే ఆ ప్రాంతం వారికి రేపు రాబోయే ఉద్యోగాలలో కల్పిస్తారా అనే విషయంపై సమగ్రంగా మాకు సమాచారాన్ని అందించాలని ఈ సందర్భముగా నేను కోరుకుంటూ నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మోహనరెడ్డి (నల్గొండ) :— అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు ప్రతిపాదించిన ఓట్ ఆన్ ఎక్కౌంటు బడ్జెట్టును బలపరుస్తున్నాను. వారు తీసుకొన్నటువంటి చొరవ, అభివృద్ధి కార్యక్రమాల గురించి చేసినటువంటి కేటాయింపులు చూస్తే విమర్శించవలసినది ఏమీ లేదు. కాని అపోజిషన్ సభ్యులుగాని అపోజిషన్‌అధినేతలుగాని ఎందుకు విమర్శచేస్తున్నారో తెలియదు. వారు అపోజిషన్ పద్ధతిలోనే విమర్శిస్తున్నారు తప్ప ఇందులో విమర్శించవలసింది లేదు. అవసరమైన సూచనలు ఎవరైనా ఇవ్వవచ్చు. కాని వెక్కిరింపు చేసేటటువంటి వారి ధోరణి ఆశ్చర్యంగా ఉంది.

కనుక ప్రభుత్వం అన్ని విధాల సహకరించాలని కోరుతూ కొన్ని సలహాలు యివ్వ దలచుకున్నాను. మిత్రులు చెప్పినట్లుగా రైతు దేశానికి వెన్నెముకవంటి వాడు అనేది అందరికి తెలిసినదే. రైతు పరిస్థితికి వస్తే, వారి అభివృద్ధి కార్యక్రమాలు గురించి యెవరూ సరియైన నిర్ణయం తీసుకోకపోవడం లేదనేది కాదు. రైతు గిట్టుబాటు ధరకు ధాన్యం కాని చెరకు కాని యింకా యేదైనా కాని మార్కెట్టుకు అమ్ముకొనే పరిస్థితి వస్తే ఈ మధ్య దళారీలకు కమీషన్ పోయే పరిస్థితి కాకుండా అక్కడ గిడ్డంగులను యేర్పాటు చేసే పరిస్థితి కాని, యింకా యే పరిస్థితిలో అయినా కాని వారికి సహాయపడవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా మీరు గ్రామాలకు వెళ్ళేది ఉంటే అక్కడ మొదట రోడ్డు ఫార్మేషన్ కార్యక్రమం తీసుకుంటున్నారు. అక్కడ రోడ్డుఫార్మేషన్ తప్పనిసరి అయినప్పటికి వర్షాకాలంలో నడిచేటటువంటి యేర్పాటు చేసి, వాహనాలు వెళ్ళే కార్యక్రమం లేకపోయినా బండ్ల ద్వారా వచ్చే పరిస్థితి అయినా ఉండేదానికి కల్వర్ట్స్' బ్రిడ్జెస్ యేర్పాటు చేసి, తర్వాత రోడ్డు ఫార్మేషన్ చేస్తే బాగుంటుంది. అప్పుడు రాకపోకలకు కనీసం సౌకర్యం అయినా కలుగుతుందని మనవిచేస్తున్నాను. నీరు వచ్చే సౌకర్యం లేని యెన్నో ప్రాంతాలలో ఈ భూగర్భజలం పడిపోయిందనే దృష్టికి వస్తే ఉదాహరణకు వేముల వాడా కాని, సిరిసిల్ల కాని, భీముడు దేవరపల్లి కాని, ఉస్మాబాద్, గంగదొర మొదలైన మెట్ట ప్రాంతాలలో కాని ఈ విధంగా ఉన్నదని వారికి తెలియనిదికాదు. దీనికి ఎత్తిపోతల పథకం యిదివరకు ప్రభుత్వం ఉన్నప్పుడు మంజూరయిందని, గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మారకపోతే అది శాంక్షన్ అయ్యేదని కూడా మేము వినడం జరిగింది. వ్యవసాయదారులకు ఈ సంవత్సరం అయినా ఆ ఎత్తి పోతల

పథకానికి ప్రత్యేక కేటాయింపులు యేర్పాటు చేయాలని అట్లాగే డిగ్రీ కాలేజీ మరియు బాలికల జూనియర్ కాలేజీ పిల్లలకు సరియైన సమయంలో పాఠ్య పుస్తకములు అంద చేయాలి. మధ్యాహ్నం భోజన పథకంవిషయంలో ప్రజాభిప్రాయం తీసుకొని అందులో యేది మంచి యేది చెడు అన్నది గ్రహించి మంచిని తీసుకొని అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజ్జబ్ అలీ: అధ్యక్షా, ఓట్ ఆన్ క్కౌంట్ బడ్జెట్టు మీద చర్చ జరిపినాము. ఈ నాడు అప్రొప్రియేషన్ బిల్లు మీదా మా అభిప్రాయం యేమి టంటే దీనిలో రూ. 1600 కోట్లు పై చిలుకు నిధులను ఖర్చుపెట్టేదానికి ప్రభుత్వానికి అధికారం యివ్వడం జరుగుతోంది. ఈ డబ్బును పకడ్‌బందీగా పద్దులకు ఖర్చు పెట్ట వలసిందిగాకోరుతున్నాను. ఎందుచేతనంటే అనేక పద్దుల మీద వివరంగా చర్చించి తిరిగి దానిపైన చర్వితచర్వణంగా చర్చలలోనికి వెళ్ళడానికివీలులేదు. కాని ఒక విషయంమాత్రం మనవిచేస్తున్నాను. నేను రెండు మాటలు అన్నందుకు భాస్కరరావుగారు ఒక చిన్నమాట అన్నారు. "ఈ ప్రాంతీయ బూర్జువా పార్టీ" అని, అది ఉపసంహరించు కుంటే బాగుంటుందని అన్నారు. ఒక డెమక్రసీ సంస్థకు ఉన్నతమైన శాసన సభలోనే ఈ దేశంలో గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు యిక్కడ న్యాయం జరగడం లేదు. బ్యూరోక్రసీ మీద ఆధారపడుతున్నారనేదానికి యిది ప్రబలసత్యం. ఏ బిల్లు వచ్చినా ఓట్ ఆన్ ఎకౌంట్ కాని, అప్రొప్రియేషన్ బిల్లు కాని ప్రతి బిల్లు పైన కలక్టివ్ ఒపీనియన్ తీసుకోవాలంటే మనందరం మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. బ్యూరోక్రసీ మీద ఆధారపడేది ఒక బూర్జువా పార్టీ రెండవది సోషల్ కార్యక్రమాలు అమలుజరపకుండా అనేక సంవత్సరముల నుంచి భూసంస్కరణలు అమలు జరగకుండా అమలు జరపడానికి కావలసిన నామ మాత్రపు చర్య తీసుకుంటా మనే మాటను దాటవేసి బడ్జెట్టులో తెచ్చినారు. ఆ భూసంస్కరణలు అమలుజరపడానికి వాస్తవంగా పూనుకున్న వాడే ఈ మాటకు ముచ్చట కైనా అర్థం ఉంటుంది. ఇక తెలంగాణా సమస్యల గురించి ఒకటి మనవిచేస్తున్నాను. మన భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 37 సంవత్సరములు ఈ రాష్ట్రాన్ని పీడించింది కాంగ్రెసు అనేది మనకు తెలియనిది కాదు. ఈ స్వాతంత్ర్యం కోసం మేము 5 సంవత్సరములు జైళ్లకు వెళ్లినాము. స్వాతంత్ర్యం కోసం త్యాగాలకు యిందులో యెవరూ తీసిపోలేదు. 37 సంవత్సరము లు కాంగ్రెసు వారు పరిపాలన చేసి ఈ రాష్ట్ర తలసరి ఆదాయాన్ని క్రిందికి పడవేశారు. వారి దివాళాకోరు రాజకీయ విధానాల వల్లనే ఈ గతి మన రాష్ట్రానికి పట్టింది. అది మరల పునరావృతం కాకూడదని, మన ప్రాంతీయతత్వాలకు పోతున్నారనే విషయాలను యెవరో కొంతమంది యిక్కడ బలపరచి వంతమాత్రాన కాదు, ఒక చిన్న విషయం మీద ఒక క్లేరిఫికేషన్ చేయడానికి లేచినాను.

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసము అహర్నిశలు కష్టపడి, అవస్థలుపడి త్యాగాలుచేసింది కమ్యూనిస్టు పార్టీయే. భాష కోసము, సంస్కృతి కోసం, ఈ దేశంలో వున్న ప్రజలందరిని ఒకచోటకు తీసుకురావడానికి త్యాగాలు చేసింది కమ్యూనిస్టు పార్టీయే 1968లో ఈ రాష్ట్రాన్ని విచ్ఛిన్నము చేయటానికి విచ్ఛిన్నకారులు ఇక్కడకు వచ్చినపుడు, 1971లో మారణ హోమం జరుగుచున్నపుడు, ఆవాళ ఇదే శాసనసభలో మహామహులున్నారు, త్యాగధనులున్నారు, వాళ్లు ఇంటిగ్రేషన్, ఇంటిగ్రేషన్ అని అంటున్నవారు వున్నారు, ఇంటిగ్రేషన్‌పై గొంతు చించుకొన్నది నేనన్నది ఒకసారి గత చరిత్ర చూస్తే అర్థమవుతుంది. ఆనాడు 79 వేల మంది ప్రజలతోటి రాష్ట్ర సమగ్రతను, సమైక్యతను కాపాడటం కోసం బ్రహ్మానందరెడ్డిగారు సి.ఎం.గా వున్న రోజుల్లో, పెద్ద ఊరేగింపుతో ఇక్కడకు రావడం రాజబారాలు చేయడం, సి. పి. ఐ. ఎర్రజెండా క్రింద రాష్ట్ర సమగ్రతను కాపాడడం కోసం రాష్ట్ర ఔన్నత్యాన్ని కాపాడడానికి, ఇక్కడ అనేక త్యాగ జనులు వొలికించిన రక్తాన్ని నిలబెట్టడం కోసం మేము ఇక్కడకు రావడం జరిగింది. తమరికి అది తెలియనిది కాదు. విశాఖ ఖర్మాగారం కోసం అనేక మంది చచ్చిపోయారు దానిలో సెంటల్ అసిస్టెన్స్‌లో లోపము జరిగిందని మేము ఎత్తి చూపిస్తున్నాము. దాన్ని రాబట్టడానికి మీ ప్రయత్నాలు ఏమిటనే విషయం అన్నపుడు యావత్తు ఆంధ్ర ప్రజనీకాన్ని ఒకటేషన్‌కు అలర్ట్ చేసి, ఒక త్రాటిమీద, సెంట్రల్‌కు వ్యతిరేకంగా మీరు తీసుకున్న చర్యలేమిటి? ఈ రకమైన విషయాలతోబాటు పోచంపాడు ప్రాజెక్టు 6 కోట్లకు అంచెపెట్టబడింది. ఇది మనము తలపెట్టింది కాదు. మనం సర్వే చేసింది కాదు. తెలంగాణాలో వున్న ఆర్థిక అసమానతలు తీసివేయటానికి లేకపోతె ఇక్కడున్న మెరక భూములను సాగు చేయడానికి ఏనాడో సర్వే చేశారు. సర్వేలో కొంతవరకు పాక్షికంగా కార్యక్రమాలు జరిగాయి. వారికి న్యాయం జరిగితే ఆయా ప్రాంతాలలో వున్న తెలంగాణా ప్రజలు, ఆర్థికంగా వెనుకబడినవారు, వారికి డెవలెప్‌మెంటల్ కార్యక్రమాలు జరిగితే వారికి కొంత ఆధారము జరుగుతుందనే విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. అంత మాత్రముచేత ప్రాంతీయతత్వాలను రెచ్చగొడుతున్నారని మాపై నెపం మోపడం దురుద్దేశము తో కూడుకున్నదని మనవి చేస్తున్నాను. ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టవలసిన అగత్యము కమ్యూనిస్టు పార్టీకి లేదని తెలియ జేస్తున్నాను. అట్లాంటివి వస్తే ముందు పంక్తిలో వుండి రక్తాన్ని ధారబోయడానికి సిద్ధంగా వున్నాము (బెల్)

నాగార్జున సాగర్ ఎడమ కాలువ వుంది. ఇది నేషనల్ ప్రాజెక్టు తెలంగాణా రీజిన్ నుండే ప్రవహిస్తునే వున్నది. నేననేది ఏమిటంటె ఎత్తిపోతల లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీము ఏదయితే వుందో అది ఈ రెండు మూడు జిల్లాలు అర్ధకోటి ప్రజల దారిద్ర్యాన్ని పోగొట్టడానికి దేవరకొండ దగ్గరనే పెట్టారు. 76 వేల ఎకరాలు సాగవుతుందని విన్ననో మొన్ననో శ్రీనివాసులు రెడ్డిగారు అన్నారు. దీన్ని ఎక్కువగా ప్రోత్సహిస్తే, ఈ రెండు జిల్లాలలోవున్న హరిజన, గిరిజన ఇత్యాది వెనుకబడిన వర్గాలకు మేలవుతుందని మనవి చేస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకాలను ప్రభుత్వము పకడ్బందీగా అమలు జరుపవలసి వుంది ఈ బిల్లును గట్టిగా అమలు జరిపించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, ఉదయం పూట ముఖ్యమంత్రి గారు ఆవేశముతో, ఉద్రేకముతో తెలంగాణా ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారనే భావముతో వారన్నారు. ఈ శాసన సభకు వచ్చిన సభ్యులలో 56 తరువాత జన్మించిన వారు కూడా వచ్చారు. తరువాత 1969 లో కాసు బ్రహ్మానందరెడ్డి గారిని దించడానికి, ఆర్థిక అసమానతలు పురికొల్పి, తెలంగాణా ప్రాంతములో అజిటేషన్ తెచ్చిన సంగతి భాస్కరరావు గారికి తెలియనిది కాదు. 1972లో కూడా పి.వి.నరసింహరావు గారిని దించడానికి మూవ్‌మెంట్ తెచ్చారు. ఈ మూవ్‌మెంట్ తెచ్చింది...ఈ బడ్జెటు పరిస్థితి చూస్తే ప్రజలు వారిని దించటానికి ఇదొకటి మాత్రం చాలని అప్పటికే ప్రజలు కన్నులు వేసివున్నారు. 5 సంవత్సరాల కాలము పాటు తప్పకుండా వారి అన్నగారి నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వుండాలని వాంఛించే వారిలో మా పార్టీ కూడా వుంది. వారిని దించటానికి ఏకారణము దొరక పోతే ఈ కారణము ఒకటి చాలు. ఏమిటిది అది? పోచెంపాడు ప్రాజక్టు కెనాల్‌కు యిచ్చే ఫండ్సు తక్కువ చేశారు. ఇది చాలు. తెలంగాణా ప్రజలను ఆర్థికంగా వెనుక వుంచడానికి ఈ పని చేశారు. వారి లోపము చూపడానికి ఇది పనికి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. గత సంవత్సరము కాకతీయ కెనాల్‌కు 82–'83లో రు.40 కోట్లు కేటాయింపు చేస్తే, ఈ ప్రభుత్వము రు 32 కోట్లు ఖర్చుకాగానే ఫ్రీజ్ అయింది. ఈ ఫ్రీజ్‌వల్ల తెలంగాణా ప్రాంతానికి కాకతీయ కెనాల్ అభివృద్ధికి కుంటు కాదాయని అడుగుతున్నాను? ఈ సంవత్సరముకేవలం 235 కి.మీ.దాకా వున్నటువంటి కాలువను 45 కి. మీ. హెచ్చిస్తే నష్టము లేదని ఈ ప్రభుత్వము భావించింది. కేంద్ర ప్రభుత్వము అనుమతి లేకుండా 235 కి.మీ.నుండి 277 కి.మీ.వరకు చేయటానికి గత ప్రభుత్వము అంచనా వేసి, ఎస్టిమేట్స్ వేసి, దాన్ని మొదటి దశలోనే తీసుకోవడానికి సన్నాహాలు చేస్తున్న సందర్భములో ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత టెండర్లను రద్దుపరచి, కావాలని ఆ ప్రభుత్వము చేసిందని అంటే ప్రజలు నమ్ముతారాయని అడుగుతున్నాను. మీరు చెప్పిన మాటలు నమ్మరు, వారు చెప్పిన మాటలు నమ్మరు. మీరిద్దరూ సమాన ధీరులే. ఇందిరా గాంధి పెద్ద యాక్టర్, ఎన్.టి.రామారావు పెద్ద యాక్టర్, ఈ ఇద్దరి యాక్టర్ల మధ్య, వీరు మోసము చేసి, వారు మోసము చేసి, ప్రజలను పరేశాన్ చేస్తారనే బాధతో మీకు చెబుతున్నాను. వాటర్ డిస్‌ప్యూట్ పై బచావత్ కమిటి ట్రిబునల్ తీర్పు యిచ్చిన తరువాత నిధులు లేవని స్పష్టంగా కనబడుతున్నది. ప్రపంచ బ్యాంక్ అప్పు ఇస్తేనే గాని చేయమని అంటున్నారు. వారు యిచ్చేది లేదు, మేము చూసేది లేదు. ప్రపంచ బ్యాంక్ అప్పు యిస్తేనే గాని కాకతీయ కెనాల్ రెండవ దశ పూర్తి చేయమని ఆర్థిక శాఖ మంత్రి గారు అన్నారు . ఈ వాళ్ల ముఖ్య మంత్రి గారు. అదేవిధంగా ఇర్రిగేషన్ మంత్రి గారు చెప్పారు. గత ప్రభుత్వము ఏమి చేసింది? వారు చేసింది ఏమంటే ఈ 44 కి.మీ .వరకు మొదటి దశలో తీసుకోడానికి 15 కి.మీ.మెయిన్ కెనాల్ త్రవ్వడానికి ఫస్ట్ స్టేజిలో అప్రూవల్ వచ్చింది. కాని మీ

మీదగ్గర డబ్బు దివాళా తీసినట్లు అంటున్నారు, వారు 5 సంవత్సరాల లోపల 48 కి.మీ.కాలువను త్రవ్వారు, చెన్నారెడ్డి గారి పుణ్యమాయని. సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ వారు కేవలము రుద్రాబాదు వరకే అంటే 203 కి.మీ.వరకు క్లియరెన్సు యిస్తే, ఆప్రభుత్వము 235కి.మీ.వరకు త్రవ్వింది. దాన్ని కూడా మొదటి దశలో 275 కి.మీ. తీసుకోడానికి ఏమాత్రం అభ్యంతరము లేదని ఆ ప్రభుత్వము నిర్ణయం చేసింది. పనులు చేపట్టడానికి టెండర్లు కాల్‌ఫార్ చేస్తే డబ్బు లేదని దివాళాకోరుతనం చూపెట్టలేక, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెటులో వారు రు. 10 కోట్లు కేటాయిస్తే మేము 20 కోట్లు కేటాయించామని భళిరేభళి అని అంటే బండికమ్మి మీద వేసుకొన్నట్లుగా వుంది.ఒకదానికి కోత కోసి, రెండవదానికి అదనంగా ఈ ఫండ్సు కావాయని అడుగుతున్నాను. ఈ సంవత్సరము రు. 32 కోట్లు కాకతీయ కెనాల్‌కు యిచ్చారు. రు. 32 కోట్లుతో ఏమి అవుతుంది ? డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ రేనా? మంచి నీరు త్రాగడానికి వారు 32 కి. మీ. కాలువను త్రవ్విస్తే రు. 32 కోట్లు సరిపోవు. ప్రాంతీయ తత్వం మేము చేయడం లేదు. మాలో అటువంటి వారు లేరు. ప్రాంతీయ తత్వం రేకొట్టే వారు ఇటు వున్నారు అటు వున్నారు. 1960 లోగాని 1972 లో గాని తెలంగాణా ఆంధ్ర ఏజిటేషన్స్‌లో ఎదురుతిరిగి పోరాడినది మేమే.దెబ్బతిన్నది కూడా మేమే. అందువల్ల యిపుడుమరల ప్రాంతీయ తత్వమునుతెచ్చి గొట్టకండి. రాజకీయంగా ఎటు గాలివీస్తే అటు పోయేది కాదు మా పార్టీ. అందువల్ల వచ్చే బడ్జెట్టులోపల అయినా ఈ కాకతీయ కెనాల్‌ను ఏదో విధంగా 44 కి. మీటర్లు వరదన్నపేట వరకు తీసుకుపోకపోతే తప్పకుండా ప్రభుత్వం పక్షపాతవైఖరి అవలంబిస్తున్నట్లు అవుతుంది. యిట్లా చేయడంవల్ల రాజకీయపార్టీవారు అనుకున్నది బలపరచినట్లు అవుతుంది. ప్రజలు కూడా ఆ విషయాన్నే నమ్ముతారు, యిపుడు ప్రభుత్వంమీద ధ్వజం ఎత్తుతారు. ఇపుడు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు లాస్‌లో నడుస్తున్నది. రామగుండంలో థర్మల్ ప్రాజెక్టు లో 13 లక్షల టన్నులు బొగ్గు కొన్నట్లు కేష్ బుక్కు లో ఉంది. దీని ఎక్స్‌పెండిచర్ 30 కోట్లు రూపాయిలు అవుతుంది. బుక్కులో అయితే ఉంది గాని నిజంగా కొత్తగూడెంలో ఆ బొగ్గు లేదు. తరువాత వోల్టేజ్ తగ్గినందువల్ల కొత్తగూడెంనుంచి రామగుండము వరకూ హైపవర్‌లైను వేస్తున్నారు. అది కేవలం ఎఫ్. టి. బి. సి. 1983 డిసెంబరు వరకూ కంప్లీట్ అవుతుంది. 1983 లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని అంచనా వేయడం జరిగింది. కాని అది 50 శాతం పూర్తి అయింది కాని యింకా దానిని రామగుండంవరకు కనక్షన్ యివ్వలేదు. ప్రభుత్వంలో అనవసరమైన ఖర్చును తగ్గించుకొని కాకతీయ కెనాల్‌కు ఫండ్స్ యివ్వాలి. ఏదో కేంద్రప్రభుత్వం డబ్బు యివ్వాలని జానారెడ్డిగారు అన్నారు. పొగాకు రైతులమీద ప్రేమ ఉంటే ప్రభుత్వం వారే సరకు కొనండి. ఎస్.టి.సి. ఉంది. కార్పొరేషన్స్ ఉన్నాయి. సరుకు నిల్వచేసేందుకు గొడౌన్‌లు ఉన్నాయి. ప్రభుత్వమే సరైన టైములో ఆ పంటలను అమ్ముకోనవచ్చును. అట్లాగే ఈ పొగాకు కొనే పెద్ద కంపెనీలను కంట్రోలుచేయండి. ఇపుడు తమ ఉత్పత్తిని రైతులు ఉంచుకునే పరిస్థితులలో లేరు. అట్లాగ ఒక రైతు సరుకును ఉంచుకొని

5 లక్షల రూపాయల విలువచేసే ఆ సరుకు ప్రభుత్వంలో కొట్లాడిన అమ్ముడుపోక ఆ పంటను తగులపెట్టడం జరిగింది. రేపు అలనే ఆత్మహత్య చేసుకోవచ్చును. ఉరిపోసుకోవచ్చును. టంగుటూరులో జరిగిన సంఘటన మాదిరిగా పోలీసు పైరింగులలో ఆగక ఆత్మహత్యలుదాకా పరిస్థితులు వెడతాయి. మన ప్రక్కనే ఉన్న మహారాష్ట్ర, మద్రాసు రైతాంగం ఆందోళనచేశారు.

మన రాష్ట్రంలో కూడా పోలీసులు కాల్పులు జరిపే దగ్గర పొగాకు ఫయిరింగు జరిగింది. ఈనాడు రైతుల దగ్గర నుంచి లెవీ క్రింద ఉత్పత్తిని తీసుకుంటున్నారు. ఓపెన్ మార్కెటులో దాని ధర ఎక్కువ ఉంటున్నపుడు ప్రభుత్వం ఎందుకు కిట్టుబాటుధర యివ్వదు. ఇపుడు మెరపకాయల ధర తగ్గిపోయింది. దానికి సంబంధించిన రైతులు కూడా ఉరిపోసుకునే స్థితిలో ఉన్నారు. బొంబాయి, నాగపూర్ మార్కెటులలో మిర్చి అమ్మకం ధర 800,900 క్వింటాల్‌కు ఉంటే మన రాష్ట్రంలో మాత్రం అది 300 రూపాయలకంటే ఎక్కువకు అమ్ముడుపోవడంలేదు. ప్రతిదానికి మనం కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడుతున్నాము. భాక్రానంగల్ అయితె నేషనల్ ప్రోజెక్టు. ఇక్కడ నందికొండ ప్రోజెక్టు కూడా ఫస్ట్ మరియు లాస్ట్ ప్రోజెక్టు పోచంపాడు ప్రోజెక్టును వచ్చే బడ్జటులోనైనా ఫండ్స్ ఎలాట్ చేసి పూర్తిచేయకపోతే తెలంగాణా ప్రజలు ఊరుకోరని మరొకసారి హెచ్చరిక చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. మోహన్‌రెడ్డి:—ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లులో తెలంగాణా, రాయలసీమ మొదలైన అనావృష్టి ప్రాంతాలకు నిధులు కేటాయించకపోవడం విచారకరమైన విషయం. ఏదో కరువు వచ్చినవుడు శిస్తుయమాఫీ చేయడం ఋణాలు వసూలు వాయిదా వేస్తున్నారు కాని శాశ్వత నివారణోపాయాలు ఏమీ ఆలోచించడంలేదు. అయితే శాశ్వత కార్యక్రమాలు బదులు తాత్కాలికంగా రెండుమూడు బోర్ వెల్స్ వేసినంత మాత్రమున ఏమీ ప్రయోజనం ఉండదు. ఈరోజున రైతులకున్న పరిస్థితి ఏమిటంటే టంగుటూరులో టొబాకో పండించిన రైతు ఏ విధంగా ఆందోళన చేయవలసి వచ్చిందో యిక్కడ అందరికీ తెలుసు. రైతుపండించే దానికి గిట్టుబాటుధర లెదు. తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా అనావృష్టి ఉండి బావిలో 80 నుంచి 100 అడుగులవరకూ పోయిన నీరు లభించడంలేదు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోవడంలేదు. గత ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోపోయిన కొత్తగా వచ్చిన ఈ ప్రభుత్వం అనావృష్టి పరిస్థితులను బాగు చేయడానికి చర్యలు తీసుకుంటుందనే ఆశ ఉండేది. కాని ఆ ఆశ నిరాశ అయినది. వచ్చే పూర్తి బడ్జటులో అయినా ఈ అనావృష్టి ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ఫండ్స్ ఎలాటు చేయాలని కోరుతున్నాను. ఇక నీటిపారుదల పథకాల విషయంలో కూడా ఎలొకేషన్ ఆఫ్‌ఫండ్స్ లోప భూయిష్టంగా ఉంది. శ్రీశైలం రెగ్యులేటర్ విషయంలో లెఫ్ట్ బ్యాంకు కెనాల్స్‌కు గత ప్రభుత్వం 3 1/2 కోట్లు ఎలాటు చేసింది. ఆ కాల్వలకు 4 సంవత్సరాల క్రిందట ఎస్టిమేటు లయినా కాలువలు మొదలు పెట్టకపోవడం వల్ల ప్రాంతీయ తత్వానికి యిది దారి తీస్తుందనే అనుమానం వస్తున్నది. ఒక దశలో పోచంపాడు పూర్తి కావలసి ఉండగా . దశ, రెండవ దశ అని పేరు పెట్టారు. దానిని కంటిన్యువస్‌గా

తీసుకొని పని ఎందుకు పూర్తిచేయకూడదు? అందువల్ల ఈ పోచంపాడు ప్రాజెక్టుకు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్స్‌కు వచ్చే బడ్జెటులో డబ్బు కేటాయించాలని ఆర్థిక, మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత మా నియోజకవర్గం నల్లగొండలో ఒక మైనర్, మీడియం ఇరిగేషన్ స్కీము తీసుకోలేదు. గత సంవత్సరం మా దగ్గర అహల నదిపై పగడిమర్రు వద్ద ప్రాజెక్టు కట్టడానికి సర్వే మరియు ఎస్టిమేట్సు చేసి రడిగా ఉంచారు. ఆ ప్రాజెక్టువల్ల సుమారు 10 గ్రామాలకు నీటి వసతి కలుగుతుంది. అదేవిధంగా విద్యుచ్ఛక్తి కొరకు నీటి పరివాహక ప్రాంతాలైన కృష్ణా, గోదావరి నదులనుండి నీరు రాని ప్రాంతాలకు వాటిని తరలించే ప్రయత్నం చేయాలి. గత ప్రభుత్వం వారు మా ప్రాంతానికి సంబంధించిన సుమారు 1500 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిస్తే వాటిని యిపుడు 1000 గ్రామాలకు తగ్గించారు. అదేవిధంగా గత సంవత్సరం 56,000 పంపుసెట్లకు ప్రభుత్వం శాంక్షన్ యిస్తే ఈ సంవత్సరం 45,000 లకు తగ్గించారు తరువాత నిరుద్యోగ సమస్య విషయంలో గవర్నరు ప్రసంగంలో ఈ విధంగా 58 సంవత్సరములనుంచి 55 సంవత్సరాలకు ఉద్యోగవిరమణ వయసు తగ్గించి యువకులకు ఉద్యోగాలు యిస్తామని ఆశ కలిపించారు. 30, 000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామంటున్నారు. కాని ఒక నిర్దుష్టమైన కార్యక్రమాలు ఈ సభముందు తీసుకొనివచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎట్లాగు కలిపిస్తారో తెలిపితే బాగుండేది. ప్రతీ ఏటా లక్షలకొలది ఉద్యోగులు వస్తున్నా కేవలం 30,000 మందికి మాత్రం ఉద్యోగాలు యివ్వాలనుకోవడం మంచిది కాదు. కొత్త స్కీములు తీసుకువచ్చి ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. తరువాత ఈ కౌన్సిల్ రద్దు విషయంలో నేను కూడా హర్షిస్తున్నాను. ఆ కౌన్సిల్ అనవసరంగా రాజకీయ నాయకులకు దొడ్డిదారిగా తయారు అయింది. అందువల్ల ఇండిపెండెంటు సభ్యుడు అయిన నేను కౌన్సిల్ రద్దు విషయంలో హర్షిస్తున్నాను. 1971 సెన్సస్ ప్రకారం 12,000 గ్రామాలకు నీటి కొరత ఉంటే కేవలం 4,000 గ్రామాలకు మాత్రమే నీటి వసతి దరిమిలా కల్పించగా యింకా 8,000 గ్రామాలకు నీటి కొరత అట్లాగే ఉంది. ఇది 6వ ప్రణాళిక పూర్తి అయ్యేసరికైనా ఈ 8,000 గ్రామాలకు నీటి వసతి కల్పించగలమా? మేము అన్నం పెట్టమని అడగడంలేదు, కనీసం త్రాగడానికైన నీరు అందివ్వమని అడుగుతున్నాను, కాబట్టి ఈ మంచినీటి పథకాలు కొరకు వచ్చే పూర్తి బడ్జెటులో అయిన నిధులు కేటాయించి ప్రజలకు నీరు అందజేయాలని కోరుతున్నాను. తరువాత మా ప్రాంతంలో ఫ్లోరోసిస్ అనే వ్యాధి ఉంది. రాఘవ రెడ్డి గారు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఫ్లోరాసిస్ వ్యాధి నివారణకు పోయిన సారి తీసుకున్న స్కీములో కేవలం రోడ్డు పైన ఉన్న గ్రామాలకు మాత్రమే చేపట్టటం జరిగింది. అయితే రోడ్డు లోపల కనీసం 2, 3 కిలో మీటర్ల దూరంలో ఎక్కడ చూసినా, నల్గొండ జిల్లాలో, తాలూకాలలో ఫ్లోరాసిస్ వ్యాధితో బాధపడుతున్న సమయంలో ఏ స్కీము తీసుకోకుండా ఇదే విధంగా ఉంచితే మంచిది కాదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నల్గొండకు 3 కోట్ల ప్రణాళికతో మంచి నీరు సరఫరా చేస్తామన్నారు. అయితే బడ్జెటులో రు 20 లక్షలు మాత్రమే కేటాయించారు, ఈ విధంగా జరిగితే 30 సంవత్సరాల కాలం

పడుతుంది. అట్లా కాకుండా తప్పకుండా రెండు సంవత్సరాలలో శాశ్వత నీటి సప్లయి కలుగచేస్తారని, ఫ్లోరోసిస్ వ్యాధి ద్వారా నష్టపడకుండా రక్షణ ఇస్తారని, ఆసిస్తూ నల్గొండ మంచినీటి సప్లయి కోసం కనీసం రు 1 1/2 కోట్లు కేటాయించమని కోరుతున్నాను. నల్గొండలో మహిళా కళాశాల, జూనియర్ కాలేజి సరైన వసతి లేక నడిరోడ్డులో ఉన్నాయి. వాటికోసం కలెక్టరు గారి పాత బంగ్లా అయినా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు):—అధ్యక్షా, సుమారు 10 మంది సభ్యులు ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడారు. దీని మీద తమరి ద్వారా క్లారిఫికేషన్ ఇవ్వదలచుకున్నాను. జంగా రెడ్డి గారు మాట్లాడుతూ ఆ నాటి ముఖ్యమంత్రిని, సెపరేట్ అజిటేషన్ తెచ్చి దించిన వారిలో నేను కూడా ఉన్నానని చెప్పారు. వారు పొరపాటున అన్నారేమో కాని వాస్తవానికి నేను 1955 వ సంవత్సరంలో హైదరాబాదుకు వచ్చాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు నా పబ్లిక్ అండ్ ప్రయివేటు లైఫులో సమైక్యతా నాదాన్ని బలపరుస్తున్నాను. విశ్వసిస్తున్నాను. ముందుకు నడుస్తున్నాను.

ముఖ్యంగా ఈ బడ్జెటు ప్రతిపాదించినపుడు రాష్ట్రాన్ని అన్ని కోణాల నుండి ఆలోచించి చేయడం జరిగింది. కాని ఏదో కాకతాళీయంగా జరగ లేదు. కాకతీయ కెనాల్ తెలంగాణాలో ఉందని కాని మరేదో కాలువ ఇంకో ప్రాంతంలో ఉందని కాని నాకేమాత్రం భావన లేదు. కాకతీయ కెనాల్ మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంది. లేదా పోచంపాడు మన ఆంధ్ర ప్రదేశ్ లో ఉంది. శ్రీశైలం ఎడమ కాలువ రెగ్యులేటర్ మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంది. కనుక ఈ విషయంలో వాదాలకు తావు లేకుండా అనవసర ప్రచారం చేయకుండా ఉండడానికి తప్పకుండ దోహదం చేస్తారని ఆశిస్తున్నాను. మన తెలుగు జాతి ఏకం కావాలని శ్రీ మాడపాటి హనుమంత రావు మొదలైన వారు ఎందరో మహానుభావులు ఎన్నో త్యాగాలు చేశారు. కనుక తెలుగు జాతిని ఇలాంటి మాటలు ఏ దశలోనూ అనవద్దని కోరుతున్నాను. ధనం తక్కువ అయితే తప్పకుండా తీసుకువద్దాము. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తాము. దీనికి అందరు తోడ్పడాలని కోరుతున్నాను ప్రథమంగా ఈ బిల్లును ఓపెన్ చేస్తూ గోవర్ధనరెడ్డి ఈ ఫ్రీజ్ వల్ల డెవలప్‌మెంట్ కార్యక్రమాలన్నీ ఆగిపోయాయని అన్నారు. నిజమే. కాని అది డ్రాట్ ఫండ్స్‌కు, సెంట్రల్ నుంచి వచ్చిన స్కీములకు వర్తించిందని చెప్పాము. మిగిలినవి మాత్రమే ఆపమని చెప్పాము.

ఈ నెలాఖరుకు 147 కోట్ల లోటు వస్తే, ప్రస్తుతమున్న లోటుకు దానిని కలిపితే ఇదివరకు ఆ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగానే 250 కోట్లకు పైగా మైనస్ లో ఉంటారని అనుకున్నట్లుగానే, అదే పద్ధతిలో ఉన్నాము అని మనవి చేస్తున్నాను. ఫైనాన్షియల్ డిసిప్లిన్ కోసం మాత్రమే చేయడం జరిగింది కాని మరేదీ కాదని తెలియ చేస్తున్నాను. శ్రీశైలం ఎడమ కాలువ రెగ్యులేటర్ నిర్మాణాన్ని ఈ సంవత్సరం తీసుకుంటాము. శ్రీరామసాగర్ ప్రాజెక్టు గురించి శ్రీనివాసులు రెడ్డి గారు

చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేనూ చెప్పాను. దానికోసం ప్రపంచ బ్యాంకు నుంచి లోన్ తీసుకురావడానికి ప్రయత్నం జరుగుతోంది. మనమిత్రులు శ్రీ సంతోష రెడ్డి గారు మాట్లాడుతూ ప్రాజెక్టులకు సంబంధించిన పనులకు కాదు, కెనాల్ లైనింగుకు ఇస్తారని అన్నారు. వాస్తవానికి ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనుల కోసం లోన్ అడగనున్నట్లుగా చెబుతున్నాను. కేవలం కాలువలే కాదు అన్ని పనులకూ తీసుకోవడం జరిగిందని చెబుతున్నాను. అలాగే నిధుల సేకరణ విషయాన్ని గురించి ప్రస్తావనకు వచ్చింది. లూప్ హోల్స్ వల్ల సామాన్య మానవుడికి దెబ్బ లేకుండా 600 కోట్లు పైచిలుకు మనం వనరులద్వారా ఏర్పాటుచేసుకుంటే, రు. 211 కోట్లు కేంద్రం నుంచి వస్తే, రు. 826 కోట్లు ప్రణాళికాబద్ధంగా చేసుకోవడం జరిగింది. పెద్దలు ఓంకార్ గారు చెబుతూ, ఈ రాష్ట్రం సమైక్యతను ఎవరో దెబ్బతీస్తున్నారని అన్నారు. అలాంటి దానికి ప్రభుత్వ పరంగా ఎటువంటి అవకాశంలేదని, అందుకు ఏ మాత్రం దోహదం చేయమని చెబుతున్నాను ఏ కార్యక్రమం చేసేటప్పుడైనా అన్ని ప్రాంతాలనూ దృష్టిలో పెట్టుకొని, ఆయా ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని రూపొందిస్తామని రెండవది కాదని మనవిచేస్తున్నాను. బి.సి.ల రెన్యువల్స్ గురించిన నా సెక్రటరిని అడిగితే ఇచ్చేది ఇవ్వడం జరిగింది. చేయవలసినవన్నీ కంప్లీట్ అయినా ''. మళ్లీ ఇవ్వాలంటే దానికి రు.3 1/2 కోట్లు కావాలని అన్నారు. అయినప్పటికి తిరిగి ఆలోచన చేయడం జరుగుతుంది. పరిపాలనా సామర్ధ్యాన్ని పెంచి, చక్కగా పదిమందితో శబాష్ అనిపించుకోవాలనీ మా ఉద్దేశం. పరిపాలనా సామర్థ్యం ఎలా అని అడగవచ్చు. అది అనేకరకాలుగా చేయవచ్చు. మరేదో మహామాత్ర తెచ్చారు. దానితో ఏమిఅవుతుందని, అగడవచ్చు. అన్నిరంగాలలో ప్రక్షాళన జరగాలనీ అన్నిరంగాలలో పరిపాలనా సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ ప్రభుత్వం కోరుకుంటోందని మనవి చేస్తున్నాను. ఎక్కడైన పొరపాటు జరిగితే వేలెత్తి చూపే బాధ్యత అందరికి ఉందని తెలియచేస్తున్నాను. ఆ విధంగానే ప్రభుత్వం ముందుకునడువగలదని భావిస్తున్నాను. లక్ష్మీనారాయణ గారు అందరికి ఉద్యోగావకాశాలు, నాగార్జున సాగర్ లెఫ్టు కెనాల్స్, హైలెండ్ ఏరియాలగురించి అడిగారు. హైలెండ్ ఏరియాలలో లెఫ్టు అండ్ రైట్ కెనాల్స్‌లో ఒక ఇబ్బంది ఉంది. ఏవిధంగా చేయాలనే ఆలోచన జరిగింది. ఇరిగేషన్ మంత్రిగారికి తమ భావాలను తెలియచేస్తాను. బడ్జటును అభినందిస్తూ మిత్రులు సంతోషరెడ్డి, సంక్షేమ కార్యక్రమాలు చక్కగా అమలుచేస్తే అభినందిస్తామని, ఏమైనా పొరపాట్లు చేస్తే వేలెత్తిచూపిస్తామనీ అన్నందుకు వారిని అభినందిస్తున్నాను. సమర్థ వంతమైన పరిపాలన మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ ముందుకు నడవడానికి అవకాశం కల్పిస్తుందని సభ్యులకు మనవి చేస్తున్నాను. వారి జిల్లా నిజామాబాదుకు నేను వెళ్లాను. కరెంటు తక్కువగా ఉంది కనుక మోటారు దెబ్బ తింటున్నాయి అన్నారు. గ్రిడ్‌కు లైన్ లాస్ట్‌లో ఉండడం వల్ల అక్కడ లో వోల్టేజి వస్తుంది. అందువల్ల మోటార్లు దెబ్బ తింటాయి. ఈ విషయం నేను తెలుసుకొని రెండు బూస్టర్లు పంపిస్తానని చెప్పడం జరిగింది. ఈ విధంగా ముందుకు పోగిపోయే ప్రయత్నం చేస్తున్నాం. శాంతి భద్రతల గురించి మాట్లాడారు..

శాంతి భద్రతల పరిస్థితి ఏవిధంగాను క్షీణించ లేదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఏరాష్ట్రంలోను లేని శాంతి భద్రతలు ఈ రాష్ట్రంలో ఉన్నాయని తెలియ చేస్తున్నాను. ఆరు లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించుకున్నాం. ఇలాంటిరైతులు, రైతు కూలీలు ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో ప్రజానీకానికి ఆహారం లోటు ఉండదని అనుకోవడంలో అర్థం లేదని మనవిచేస్తున్నాను. చిన్న విషయం చెప్పారు. రిక్రూటైన వారిలో తెలంగాణాకు చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారని చెప్పారు. రిక్రూట్మెంటు విషయంలో మేము నిర్ణయం తీసుకున్నప్పుడు కాని ఆ నిర్ణయం అమలు చేసినప్పుడు కాని ఏ ప్రాంతం వారు ఎంత మంది ఉన్నారు అనేది మేము తెలుసుకోలేదని మనవిచేస్తున్నాను. ఒకే దృష్టితో పవిత్ర మైన హృదయంతో కార్యక్రమాలు చేస్తున్నాము తప్ప ఈ ప్రాంతం, ఆ ప్రాంతం కుడి చెయ్యి ఎడమ చెయ్యి అనే భావం ఎప్పుడు రాలేదని మనవి చేస్తున్నాను. ఇటువంటివి లేవనెత్తవద్దని ఒక్కటిగా భావించి కార్యక్రమాలు చేసుకోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నడుస్తున్నదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు పాస్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—సోషల్ వెల్ఫేర్ స్కాలర్‌షిప్స్ రిన్యూయల్స్ గురించి వారు చెప్పారు తప్ప ఫ్రెష్ అప్లికేషన్లు గురించి వారు చెప్ప లేదు.

శ్రీ ఎస్. సంతోషరెడ్డి :—పోచంపాడు జల విద్యుత్ పని ప్రారంభించడానికి చర్యలుతీసుకుంటారా ?

శ్రీ కె. మృత్యుంజయం :—ఈ సంవత్సరం లోపల ఇబిసి, బిసి లకు స్కాలర్ షిప్స్ ఇవ్వలేదు. కరీంనగర్ లో కళాశాల విద్యార్థులు మూడు నాలుగు దినాలు సమ్మె కూడా చేసారు. ప్రభుత్వ దృష్టికి తెచ్చాం. వారికి ఇప్పించడం గురించి చెప్పలేదు.

శ్రీ సి. జంగారెడ్డి :—ప్రపంచ బాంకు అప్పు ఇస్తే తప్ప పని చేయలేము అంటున్నారు. యాజిటేషన్సు తీసుకువచ్చే వారు ప్రజలలో ఉండే బలహీనతలను బట్టి రెచ్చగొడతారు. ఏవిధంగా ప్రాంతీయ తత్వం రెచ్చగొట్టి తెలుగుదేశం కాంగ్రెసు ప్రభుత్వాన్ని పడగొట్టారో అదే విధంగా మరొకరు చేయవచ్చు. పోచెంపాడు గురించి ఎంతచెప్పినా, ఎంతమంది చెప్పినా, ఆర్థిక మంత్రి గారు కాని ముఖ్యమంత్రి గారు కాని దానికి అవసరంగా ఫండ్సు ఇవ్వాలని ఆలోచన లేదు. ప్రపంచ బాంకు వారు ఇవ్వాలి అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—అన్ని ప్రాంతాలకు చేస్తాం అన్నారు కదా.

శ్రీ. సి. జంగారెడ్డి :—ఉద్రేకాన్ని రెచ్చగొట్టే ఉపన్యాసాలు మేమూ చేయగలం. 1969 లోను మేము వ్యతిరేకించాము, 1972 లోను వ్యతిరేకించాము. ప్రపంచ బాంకు నుంచి వచ్చే అప్పుతో నిమిత్తం లేకుండా రాష్ట్ర వనరుల నుంచి తీసుకుంటారా ?

శ్రీ జి. మోహనరెడ్డి :—శ్రీశైలం ఎడమ కాలువ గురించి, నల్గొండకు మంచి నీటి సప్లయి గురించి చెప్పలేదు.

శ్రీ ఎన్. భాస్కర రావు :- శ్రీశైలం ఎడమ కాలువ రెగ్యులేటరును ఈ సంవత్సరమే తీసుకోవడానికి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాము. ఇంద్రసేనారెడ్డి గారు అడిగింది--ఫ్రెష్ అప్లికేషన్లకు ఏప్రిలు నుంచి ఇస్తారు. మృత్యుంజయం గారు రిన్యుయల్స్ గురించి అడిగారు. ఆవిషయం తెలుసుకుంటాను. ఇటువంటి చిన్న సమస్యలు నాదృష్టికి తెస్తే చేయూతనిస్తాం చేస్తాంఅని చెబుతున్నాను. కాకతీయ కెనాలు గురించి నిధులువచ్చిన తరువాత తప్పకుండా ఏర్పాటు చేస్తాం, అనవసరంగా ఉద్రేక పడవద్దని మనవిచేస్తున్నాను. ప్రపంచ బాంకు వారు అప్పు ఇవ్వకపోయినా మన కాలువలు అన్నీ కట్టాలనే నిర్ణయం చేసుకున్నప్పుడు మనమే ఖర్చుచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. సంతోషరెడ్డి గారు చెప్పిన పోచంపాడు జల విద్యుత్ విషయం తెలుసుకుంటాను.

Mr. Speaker:—The question is.

That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1983 be taken into consideration.

The motion was adopted and the Bill was considered

## CLAUSES 2, 3, 1, SCHEDULE, ENACTING FORMULA AND LONG TITLE.

Mr. Speaker:—The question is:

That Clauses 2, 3, 1, Schedule, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause.)

The motion was adopted and Clauses 2, 3, 1, Schedule, Enacting Formula and Long Title were added to the Bill.

Sri N. Bhaskara Rao:—I beg to move:

That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1983 be passed.

Mr. Speaker:—Motion moved.

(Pause.)

Mr. Speaker:—The question is:

That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1983 be passed.

The motion was adopted and the Bill was passed.

## THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1983.

Sri N. Bhaskara Rao:—I beg to move:

That the Andhra Pradesh Appropriation Bill, 1983 be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

(Pause.)

Mr. Speaker:—Thtre are no amendments. The question is:

That the Andhra Pradesh Appropriation Bill, 1983 be taken into consideration.

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2, 3, 1, SCHEDULE, ENACTING FORMULA AND LONG TITLE.

Mr. Speaker:—The question is:

That Clauses 2, 3, 1, Schedule, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clauses 2, 3, 1, Schedule, Enacting Formula and Long Title were added to the Bill.

Sri N. Bhaskara Rao:—I beg to move:

That the Andhra Pradesh Appropriation Bill, 1983 be passed.

Mr. Speaker:—Motion moved.

(Pause.)

Mr. Speaker:—The question is:

That the Andhra Pradesh Appropriation Bill, 1983 be passed.

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker:—Now the House stands adjourned to meet at 8-30 a.m. to-morrow, the 17th March, 1983.

Then the House adjourned.